RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8106910774

కరీంనగర్ సంపుటి : 16 సంచిక : 346 ఎడిటర్ : బి. వెంకటేశం ఆదివారం, మార్చి, 23, 2025 పేజీలు : 12 వెల : రూ. 5 /-

## దక్షిణాది రాష్ట్రాలను కేంద్రం

# చిన్నచూపు చూస్తోంది..

### ఉత్తరాది రాష్ట్రాలకు భారీగా నిధులు తిరిగిస్తోంది



- మనది ఒకే దేశం.. మనం దానిని గౌరవిస్తాం
- కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డ తెలంగాణ ముఖ్యమంత్రి
- ఇది దక్షిణాది రాష్ట్రాల రాజకీయ కుదింపు..
- మంచి ప్రగతి సాధిస్తున్న రాష్ట్రాలను ఈ ప్రక్రియ శిక్షిస్తోంది
- మనం బీజేపీని అడ్డుకోవాలి'అని సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,మార్చి22,తెలంగాణ పత్రిక:** కేంద్రంలోని ఎన్డీయే కూటమి సర్కారు దక్షిణాది రాష్ట్రాలను చిన్నచూపు చూస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి పెద్ద మొత్తంలో పన్నులు చెల్లిస్తోందని, తిరిగి పొందుతున్నది మాత్రం స్వల్పమేనని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం రూపాయి ఇస్తే, కేంద్రం కేవలం 42 పైసలు మాత్రమే తిరిగిస్తోందని విమర్శించారు. అదే బీహార్ కు మాత్రం రూపాయికి ఏకంగా 6 రూపాయలు తిరిగిస్తోందని చెప్పారు. ఈమేరకు శనివారం చెన్నైలో స్టాలిన్ సర్కారు ఏర్పాటు చేసిన అఖిలపక్ష భేటీలో రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. పన్నుల చెల్లింపు విషయంలో తెలంగాణతో పాటు తమిళనాడు (రూపాయికి 26 పైసలు), కర్ణాటకకు (రూపాయికి 16 పైసలు) మాత్రమే అందుతున్నాయని తెలిపారు. ఈ విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతోందని రేవంత్ రెడ్డి చెప్పారు. ఉత్తరాది రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్ కు (రూపాయికి రూ. 2.03), మధ్యప్రదేశ్ కు (రూపాయికి రూ. 1.73) అందుతున్నాయని తెలిపారు.

తెలంగాణలో వేగవంతమైన ఆర్థిక అభివృద్ధిని సాధించాం. జీఎస్డీపీ, తలసరి ఆదాయంలోనూ వృద్ధి సాధించాం. తెలంగాణలో సుపరిపాలనతోపాటు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. అభివృద్ధిలో రాణిస్తున్న తెలంగాణ వంటి రాష్ట్రాలకు రాజకీయ పరిమితులు చేటు చేస్తాయి' అని రేవంత్ రెడ్డి చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన డీలిమిటేషన్ కు తెలంగాణ వ్యతిరేకమని స్పష్టం చేశారు. ఈ విధానంలో పారదర్శకత లోపించిందని, దీనివల్ల రాష్ట్రాల మధ్య రాజకీయ అసమానత్వం ఏర్పడుతుందని రేవంత్ రెడ్డి చెప్పారు. దీనిని కట్టడి చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. డీలిమిటేషన్ పేరుతో లోక్ సభ సీట్లు పెంచవద్దని, సీట్ల పెంపుతో సంబంధంలేకుండా అంతర్గత డీలిమిటేషన్ చేపట్టాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. 1976 లో కూడా లోక్ సభ సీట్లు పెంచకుండానే డీలిమిటేషన్ జరిపారని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ఇప్పుడు కూడా ఇదే పద్ధతిని అనుసరించాలని ప్రధాని నరేంద్ర మోదీకి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.నియోజకవర్గాల పునర్విభజన విషయంలో దక్షిణాది రాష్ట్రాలు ఐక్యంగా పోరాడాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. నియోజకవర్గాల పునర్విభజననపై చెన్నైలో నిర్వహించిన సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. ప్రస్తుతం దేశం పెద్ద సవాల్‌ను ఎదుర్కొంటోంది.

## కాంగ్రెస్ ,బీఆర్ఎస్

# పార్టీలు ఒక్కటే..

### చెన్నైలో మాఫియా ముఠా సమావేశం



- కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటేననే విషయం తెలంగాణ ప్రజలు గుర్తించాలన్న కేంద్ర సహాయ మంత్రి
- ప్రజల దృష్టిని మరల్చేందుకే రేవంత్ రెడ్డి, స్టాలిన్ పునర్విభజన అంశాన్ని లేవనెత్తారని విమర్శ
- కేసుల నుండి తప్పించుకోవడానికి కాంగ్రెస్ చెప్పినట్లుగా బీఆర్ఎస్ చేస్తోందన్న బండి సంజయ్

**హైదరాబాద్,మార్చి22,తెలంగాణ పత్రిక:** చెన్నైలో జరిగిన మాఫియా ముఠా సమావేశానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అనుకొనే హాజరయ్యాయని ఆరోపించారు. ఆ రెండు పార్టీలు ఒక్కటేననే విషయాన్ని తెలంగాణ ప్రజలు గుర్తించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆ సమావేశంలో పాల్గొన్న పార్టీలన్నీ అవినీతికి పాల్పడ్డవేనని, పలు కుంభకోణాల్లో ఇరుక్కుపోయాయని అన్నారు.పలు కేసులకు సంబంధించి కేసీఆర్ కుటుంబానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక్క నోటీసు కూడా ఇవ్వలేదని, కనీసం వారిని ముట్టుకునే ప్రయత్నం కూడా చేయడం లేదని ఆయన అన్నారు. డీఎంకే నిర్వహించిన సమావేశానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ వెళ్లాయని తెలిపారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి బీజేపీకి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నాయని మండిపడ్డారు.లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించి ఇప్పటి వరకు ప్రక్రియ ప్రారంభం కాలేదని, నియమ నిబంధనలు రూపొందించలేదని ఆయన తెలిపారు. ఆరు గ్యారెంటీల హామీల నుండి తప్పించుకునే ప్రయత్నంలో భాగంగా ప్రజల దృష్టిని మరల్చేందుకు నియోజకవర్గాల పునర్విభజన అంశాన్ని తెరపైకి తెచ్చారని ఆరోపించారు. బీఆర్ఎస్ కేసుల నుండి తప్పించుకోవడానికికాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినట్టు చేస్తోందని అన్నారు.డీఎంకే రూ. 1,000 కోట్ల మద్యం కుంభకోణానికి పాల్పడిందని ఆరోపించారు. అవినీతిమయ డీఎంకేకు వ్యతిరేకంగా తీర్పు ఇచ్చేందుకు తమిళనాడు ప్రజలు సిద్ధంగా ఉన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై జగన్ స్పష్టత ఇవ్వాలి



- ఆదిమూలపు సురేష్ తో స్క్రిప్ట్ చదివించారని ఆరోపణ
- చంద్రబాబు వర్గీకరణకు అనుకూలంగా ఉన్నారని ప్రశంస
- వైసీపీలో మాదిగలకు ప్రాధాన్యత లేదని విమర్శ
- మ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

హైదరాబాద్,మార్చి22,తెలంగాణ పత్రిక: షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) వర్గీకరణ అంశంపై తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డిల మధ్య స్పష్టమైన వైరుధ్యం ఉందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు.

## పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో అలుగెల్లిన

# గోదావరి, కాళేశ్వరం ప్రాజెక్టులు

### – మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్



12వ పేజీలో..

- కాంగ్రెస్ పాలన తెచ్చిన కరువుతో చెరువులు కుండలు అడుగంటాయి
- ఎండిన గోదావరి తల్లి కన్నీటి గోసలు, ఎండిన పంటల రైతన్న గుండెలు
- ప్రస్తుతం తెలంగాణ సమస్యల వలయంలో చిక్కుకుంది
- సిరిసంపదల తెలంగాణని దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారు
- మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు
- మహా పాదయాత్ర ముగింపు సభను ఉద్దేశించి మాట్లాడిన కేసీఆర్



## ప్రశ్నించకుంటే చరిత్ర

# క్షమించదు

### చెన్నైలో డీఎంకే సమావేశానికి హాజరైన కేటీఆర్

- పునర్విభజనపై అన్ని రాష్ట్రాలు ఏకం కావాలని పిలుపు
- దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం వివక్షను చూపిస్తోందన్న కేటీఆర్
- జనాభా ఆధారంగా సీట్లు పెంచడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమన్న కేటీఆర్

హైదరాబాద్,మార్చి22,తెలంగాణ పత్రిక: లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం వాటిల్లుతుందని, డీలిమిటేషన్‌ను ప్రశ్నించని పక్షంలో చరిత్ర తమను క్షమించదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు.పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు జరగనున్న అన్యాయంపై చర్చించేందుకు డీఎంకే ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి కేటీఆర్ హాజరయ్యారు...

## చంద్రబాబే నాకు స్ఫూర్తి...

- చంద్రబాబు అనుభవం రాష్ట్రానికి అవసరమన్న పవన్
- ఆయన 15 ఏళ్లు సీఎంగా ఉండాలన్న డిప్యూటీ సీఎం
- రాయలసీమ రతనాలసీమ కావాలని ఆకాంక్ష
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



హైదరాబాద్,మార్చి22,తెలంగాణ పత్రిక:ఏపీ కష్టాల్లో ఉన్న సమయంలో కూటమిని రాష్ట్ర ప్రజలు గెలిపించారని... మొత్తం 175 సీట్లలో 164 సీట్లను కట్టబెట్టి ఘన విజయం అందించారని చెప్పారు. కూటమికి 21 ఎంపీ స్థానాలను కట్టబెట్టారని తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళుతున్నామని చెప్పారు.

## పీపీపీ విధానంలో రోడ్లను

# వేయడం లేదు

- హైబ్రిడ్ యాన్యుటీ విధానంలో రహదారులు వేస్తున్నట్లు వెల్లడి
- పీపీపీ, హైబ్రిడ్ యాన్యుటీ విధానం రెండు వేర్వేరు అన్న మంత్రి
- శాసన సభలో హరీశ్ రావు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

హైదరాబాద్,మార్చి22,తెలంగాణ పత్రిక: తెలంగాణ రాష్ట్రంలో తమ ప్రభుత్వం పీపీపీ విధానంలో రోడ్లు నిర్మించడం లేదని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. హైబ్రిడ్ యాన్యుటీ విధానంలో రహదారుల నిర్మాణం చేపడుతున్నామని ఆయన తెలిపారు.

## "వారిని ఊహాలోకంలో ఉంచండి.. మీరు ఫామ్‌హౌజ్‌లో ఉండండి'..

### – కేసీఆర్‌కు సీతక్క కౌంటర్



హైదరాబాద్,మార్చి 22:బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు మంత్రి సీతక్క కౌంటర్ ఇచ్చారు. 'బీఆర్ఎస్ కార్యకర్తలను ఊహాలోకంలో ఉంచండి.. మీరు ఫామ్‌హౌజ్‌లో ఉండండి' అని సీతక్క సెటైర్ వేశారు. రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి రావడం కల అని.. మీరు అవే కలలు కనుకుంటూ ఉండండి అని సూచించారు.

## తెలంగాణ కేంద్ర కార్మిక సంఘాలకు మద్దతు తెలిపినందుకు అక్రమ అరెస్టులా : ఏఐటీయూసీ



కొత్తగూడెం ఆర్ సి మార్చి 22 (తెలంగాణ పత్రిక ) కొత్తగూడెం:- కనీస వేతనాల చట్ట పరిధిలోని షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్ లో కనీస వేతనాల డ్రాఫ్ జీవోలను సవరించి వెంటనే వేతనాలు పెంచేందుకు గజత్ ముద్రించాలని నిరసన తెలిపేందుకు కార్మిక సం ఘాలు. నాయకులు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు, కంచర్ల జమ లయ్య, . మరియు మద్దతు తెలిపిన.ఏఐఎస్ఎఫ్, జిల్లా కార్యదర్శి ఎండి ఫయీమ్ దాదా.పట్టణ అధ్యక్షులు,మజ్జిగ రణధీర్ ఐ ఎఫ్ టి యు, సతీష్ నాయకులను అర్ధరాత్రి అక్రమ అరెస్టులను ఖండించండి,

## గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మార్చి 22. యాదాద్రి భువనగిరి జిల్లా మండల పరిధిలోని కంచనపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు రేసు బుచ్చిరెడ్డి సమక్షంలో ఆర్థిక సహాయం అందజేసినారు. ఇటీవల అనారోగ్యం కారణం వలన కొలిచేలిమి గంగమ్మ గారు స్వర్గస్తులయ్యారు, కొలిచేల్మి అంజయ్య యాదయ్య, కుమారులు వాళ్ళ కుటుంబానికి 10 వేల రూపాయలు ఆర్థిక సాయము చేశారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు దేగల అంజయ్య యాదవ్,పన్నాల మల్లారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ జక్క రాజేందర్ రెడ్డి ,దొడ్డి బిక్షపతి,వంగాల కుమార్,ఈరపాక నర్సింహా,ఈరపాక సుధాకర్,కొలిచేలిమి యాదయ్య,మన్నెం ప్రభాకర్రెడ్డి, వడ్డెబోయిన మీనయ్య,వడ్ల కొండ లాలయ్య,మన్నెం సిద్దిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హెచ్ఐవి పై అవగాహనా కార్యక్రమం



గజ్వేల్ టౌన్, మార్చి 22,(తెలంగాణ పత్రిక):ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల గజ్వేల్ లో శనివారం రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా పోస్టర్ ప్రదర్శన, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అనిత అబ్రహం అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కమలా క్రిస్టియాన, రెడ్ రిబ్బన్ క్లబ్ కన్వీనర్ శ్రీలత, ఐక్యుఏసి కోఆర్డినేటర్ మహాలక్ష్మి, టిఎస్కేసి కోఆర్డినేటర్ ఉమారాణి, డాక్టర్ సునీత, డాక్టర్ జ్యోతి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల నిర్మాణ పనులను పరీక్షించిన డిఈఓ వెంకటేశ్వర్లు



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (మార్చ్ 22)జహీరాబాద్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాల నిర్మాణ పనులను డీఈవో వెంకటేశ్వర్లు పరిశీలించారు మరియు జహీరాబాద్ పట్టణంలోని పలు పదవ తరగతి పరీక్ష కేంద్రాలను పరీక్షించారు ఇందులో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు డాక్టర్ ఆర్ ఎల్ ఆర్ స్కూల్ మరియు మొగుడంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు

## రూ.25లక్షలతో డ్రైనేజీ సిసి రోడ్ పనులు ప్రారంభం

చిన్నశంకరంపేట: మార్చి. 22 (తెలంగాణ పత్రిక)గ్రామాల అభివృద్ధికి మండలంలోని కొర్విపల్లి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ కింద రూ. 25 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయి. శనివారం గ్రామ కార్యదర్శి సమత, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్తిగల రామచంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముక్తిగల జనార్ధన్, ఉదయ్ కుమార్, మైపాల్, సింగమల రాములు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## మణుగూరు ఏరియా మనుగడ కాపాడాలి
## నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ ప్రకటించాలి

### ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సమక్షంలో సింగరేణి సీఎం డి ఎన్ బలరాం కి, జిఎం కోఆర్డినేషన్ ఎస్ డి ఎం సుభాని కి వినతి పత్రాలు అందజేత





పినపాక,, మార్చి 22(తెలంగాణ పత్రిక)మణుగూరు ఏరియా మనుగడ కై మణుగూరు ఓసి విస్తరణ అడ్డంకులు తొలగించాలని నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ ప్రకటించాలని, సింగరేణి పరిరక్షణకు కొత్త గనులు ప్రారంభించాలని కోరుతూ ఐఎఫ్టియు ఆధ్వర్యంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సమక్షంలో వారి సహకారంతో హైదరాబాద్ సింగరేణి భవన్ లో సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం (ఐఆర్ఎస్) గకి , జిఎం కోఆర్డినేషన్ సయ్యద్ మెహబూబ్ సుభాని కి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ యాభై సంవత్సరాల చరిత్ర కలిగిన మణుగూరు ఏరియా కొత్త బొగ్గు గనులు ప్రారంభించకపోవడం ఉన్న గనులకు విస్తరణ అనుమతులలో జాప్యం వెరసి మణుగూరు ఏరియా మనుగడనే ప్రశ్నార్థకంలో పడిందన్నారు. నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ ప్రకటించి మణుగూరు ఓ సి విస్తరణకు అడ్డంకులు తొలగించాలని మరికొన్ని కొత్త గనులు ప్రారంభించాలని తద్వారా మణుగూరు పూర్వ వైభవం సంతరించుకోవడంతో పాటు మణుగూరు ఏరియా డిపెండెంట్ లకు కూడా ఇక్కడే పోస్టింగ్ ఇవ్వవచ్చని ఆయన అన్నారు. కోల్ ట్రాన్స్ పోర్ట్ రంగంలో కూడా పరిస్థితి మెరుగుపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే తెలంగాణ రాష్ట్రానికి వెన్నెముక దక్షిణాది పరిశ్రమలకు ఆయువుపట్టు సింగరేణి పరిరక్షణకు మరికొన్ని కొత్తగా ప్రారంభించాలని ఉన్న గనులకు విస్తరణ అనుమతులు సాధించాలని ఆయన ఎండి ని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఎండి సానుకూలంగా స్పందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా సింగరేణి కాంటాక్ట్ కార్మికుల వేతన పెంపుకు చర్యలు చేపట్టాలని కోరుతూ హైదరాబాద్ సింగరేణి భవన్ లో కలిసిన రాష్ట్ర ప్రభుత్వ కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐ ఎన్ టి యు సి) రాష్ట్ర నాయకులు బి జనప్రసాద్ కి వినతిపత్రం అందజేశారు, ఈ సందర్భంగా శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు మణుగూరు ఏరియా లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు ఎం సురేందర్ రెడ్డి,పి జయపాల్ రెడ్డి, అడపా స్వామి (తాతబ్బాయి) తూపూడి గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## నేటి రాజకీయ నాయకుల చేతిలోదేశ భవిత ఏమగునో?:సయ్యద్ అబ్దుల్ నజీర్



సుజాతనగర్ మండలం మార్చి 22 (తెలంగాణ పత్రిక):రాజకీయ నాయకుల రాజకీయ చదరంగం లో పావులు అవుతున్నారు ప్రజలు, చెక్కకు చెదలు పట్టినట్టు పీల్చి పిప్పి చేస్తున్నారు రాజకీయ నాయకులు ప్రజలను!చెక్కను మాత్రమే చెదలు నాశనం చేయును,ప్రజలతో చెమ్మ చెక్క ఆడుతూ, సర్వ నాశనం చేయు చున్నారు వ్యవస్థలను రాజకీయ నాయకులు!సూర్యుని తొలి కిరణాలు ఉన్నత పర్వతాలపై ముందుగా పడును,ప్రభుత్వాలు రాయితీలు ఉన్నత బడా పారిశ్రామికవేత్తలకు ఇస్తున్నారు!వేల కోట్ల రూపాయలను మాఫీ చేస్తున్నారు, అన్నదాత రైతుకు లేదు రాయితీ, మాఫీ! సామాన్యులపై ఉప్పు,పప్పు,పాలు,పెరుగు పై వేస్తున్నారు టాక్స్ లు!బియ్యం లభించును ఉచితముగా ప్రభుత్వం చలవ వలన, మరి ఇతర నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశమున విహరించుచున్నవి వాటి మాటేమిటి?ఏమి కొనేటట్టు లేదు,తినేటట్టులేదు సామాన్యుడు,తిట్టు కొనడమే తరువాయి ప్రభుత్వాన్ని! రూపాయి విలువ రోజురోజుకు నేల చూపులు చూస్తూ చతికిల పడుచున్నది! డాలర్ తో పోటీ పడలేక బక్క చిక్కిపోవుచున్నది! మేధావి యువత మెరుగైన ఉపాధి కోసం, దేశమును విడిచి పారిపోవుచున్నారు అమెరికా మరియు ఇతర విదేశాలకు! దీని వలన బ్రెయిన్ డ్రెయిన్ అవుతున్నది మన దేశములో, బ్రెయిన్ గేయిన్ కావాలి అసలు! వలస సక్రమం అయినచో పరవాలేదు, అక్రమ వలస అయినచో, చేతులకు బేడీలు,కాళ్లకు, నడుముకు సంకెళ్ళ తో సైనిక విమానాలలో ఉగ్ర వాదుల లాగా మన దేశమునకు పుంపుతున్నది అమెరికా!ఏ విదేశీ సైనిక విమానము అయిన ఇతర దేశ భూభాగమున స్వేచ్ఛగా దిగిన అది ఆ దేశ ప్రతిష్టకు మచ్చ! కొలంబియా వంటి చిన్న దేశాల ధైర్యమే మనకు లేదా? దేశ ప్రతిష్ట, దేశ గౌరవము సంకెళ్లలో బంధీ అయినది! ఉచిత పథకాల తో, అమలు కాని హామీలతో అధికారమును దండు కోనేదరు!కుల మత వైషమ్యాలను పెంచి ప్రజల దృష్టిని పాలన పై నుంచి మరల్చేదరు! సామాన్యులకు,మధ్యతరగతి వారికి ఉచిత విద్య, ఉచిత వైద్యం ఇచ్చిన చాలు, ఉచిత పథకాలు వేరే అవసరమే లేదు!పెంచాలి ప్రజల జీవన ప్రమాణాలను, దోచుకొని, దాచుకోనే,నేటి రాజకీయ నాయకుల చేతిలో, దేశ భవిత ఏమగునో?

## యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దు
## డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలి

### తెలంగాణ జన సమితి పార్టీ మండల అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర రెడ్డి



పినపాక,, మార్చి 22(తెలంగాణ పత్రిక): భారతదేశ భవిష్యత్తు యువత పైన ఉందని యువత మాదకద్రవ్యాలు గంజాయి లాంటి మతపదార్థాలకు బానిసలు కావొద్దు అని మాదక ద్రవ్యాల దుర్వినియోగం లేని సమాజ స్థాపనకు కృషి చేయాలని పినపాక మండలం తెలంగాణ జన సమితి పార్టీ మండల అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర రెడ్డి ప్రతి ఒక్కరిని కోరడం జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో డ్రగ్స్ దుర్వినియోగం ఒక పెరుగుతున్న సమస్యగా మారిందని ఇది వ్యక్తులకే కాకుండా కుటుంబాలు సమాజాన్ని కూడా ప్రభావితం చేస్తున్న దాన్ని యువత ముఖ్యంగా డ్రగ్స్ వాడటం వలన తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటూ మానసిక స్థిరత్వం కోల్పోవడమే కాకుండా నేరాల పెరుగుదలకు కూడా నేరాల పెరుగుదలకు కూడా కారణమవుతున్నారని చెప్పారు వీటికి దూరంగా ఉన్నప్పుడే మంచి పౌరులుగా ఎదుగుతారని ఆయన పిలుపునిచ్చారు, ఎక్కువగా గంజాయి మత్తులో పడి జీవితాలను పాడు చేసుకుంటున్నారని, క్షణికా ఆనందం కోసం నిండు జీవితాన్ని బలి చేసుకోవద్దని ఒకసారి అలవాటు అయితే అది వ్యసనంగా మారుతుంది అని మత్తుకు బానిసలు కావద్దని యువతకు ప్రతి ఒక్కరికి ఆయన సూచించారు,

## విద్యార్థుల జీవితాలలో చెలగాటం తగదు బి ఆర్ స్ ఇంచార్జ్ రాకేష్



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (మార్చ్ 22) అప్రకటిత ఎమర్జెన్సీ తలపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అర్ధరాత్రి విద్యార్థుల నిర్భందఖాండ జహీరాబాద్ లో బి.ఆర్.ఎస్వీ నాయకుల అక్రమ నిర్బంధం విద్యార్థుల సమస్యలపై ప్రశ్నించేందుకు అసెంబ్లీకి బయల్దేరిన బి.ఆర్.ఎస్వీ నాయకులను ఎక్కడికక్కడ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించిన జహీరాబాద్ పోలీసులు విద్యార్థుల జీవితాలతో చెలగాటం తగదు బీ ఆర్ ఎస్వీ జహీరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి రాకేష్ ఈ సంధర్బంగా జహీరాబాద్ కార్యలయం లో ఎర్పాటు చేసిన సమావేశం లో బీ.ఆర్.ఎస్వీ జహీరాబాద్ నియోజకవర్గ రాకేష్ మాట్లాడుతూ సీ.ఎం రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫె స్టో లో ఇచ్చిన మాట ప్రకారం నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి డుమ్మా కొట్టడమే కాకుండా జాబ్ క్యాలెండర్ ఎగవేసి విద్యార్థులను మోసం చేశాడు అని ధ్వజమెత్తారు అదే విధంగా రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగ యువతకు మొండి చెయ్యి ఇవ్వడం జరిగింది అని అన్నారు మహిళా విద్యార్థినిలకు స్కూటీల పేరు చెప్పి ఓట్లు దండుకుని నేడు వారికి బడ్జెట్ లో కనీసం వారీ ప్రస్తావన సైతం తీయలేదని ఎద్దవ చేశారు మరి ముఖ్యంగా అనగారిన విద్యార్థులు చదువుకునే ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్స్ గురించి బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడమే కాకుండా బడ్జెట్లో ప్రస్తావన లేకపోవడం సిగ్గుచేటు అన్నారు విద్యార్థుల హక్కుల కోసం బి.ఆర్.ఎస్వీ ప్రశ్నిస్తే విద్యార్థి నాయకులను అరెస్టు చేసి అర్ధరాత్రి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు మొదలయ్యి పట్టున పది రోజులు గడువక ముందే ఇప్పటి అనేక మార్లు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి నాయకులను రాత్రికి రాత్రే అరెస్టులు చేసి నిర్బంధకాండ సృష్టిస్తున్నారని అన్నారు ఈలాంటి కాంగ్రెస్ ప్రజాపాలన చూస్తే ఎమర్జెన్సీ పాలనను తలపించే విధంగా సాగుతుందని ఎద్దేవా చేశారు జహీరాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా విద్యార్థి నాయకులను భయభ్రాంతులకు గురి చేసి అక్రమ అరెస్టులు తక్షణమే మానుకోలవని హెచ్చరించారు విధ్యార్థులు జోలికి వొస్తే ఊరుకోబోమని బీ ఆర్ ఎస్వీ తరపున పోరాటం ఉధృతం చేస్తాం అని ముందస్తు అరెస్టులు ఆపాలని కాంగ్రెస్ ప్రభుత్వన్ని కోరారు ప్రజా సమస్యలను గాలికి వొదిలేసి విద్యార్థులను అరెస్టు చేయడాలను ఆపాలని హెచ్చరించారుబీ ఆర్ ఎస్వీ పట్టణ అధ్యక్షులు ఓంకార్ బీ ఆర్ ఎస్వీ న్యాల్కాల్ మండల అధ్యక్షులు జెట్గొండ మారుతి యాదవ్ సీనియర్ బీ ఆర్ ఎస్వీ నాయకులు పరశురాం ఎం డీ ఫయాజ్ రఘు తేజ ఆవేజ్ అజీమ్ ఇక్బాల్ మహేష్ రజాక్ మరియు తదితరులు పాల్గొన్నారు

## ఇల్లు కూలిపోయిన బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



చిన్నశంకరంపేట: మార్చి. 22.( తెలంగాణ పత్రిక) అకాల వర్షానికి ఇండ్లు దెబ్బతిని కూలిపోయిన బాధిత కుటుంబాలను శనివారం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పరామర్శించారు మండలంలోని సూరారం గ్రామంలో శనివారం సాయంత్రం గాలివాన బీభత్సానికి పిట్ల నవనీత,సాదుల్ల శ్రీనివాస్ చెందిన ఇల్లు దెబ్బ తినడంతో వీధిన పడ్డారు.ఈ కుటుంబాన్ని పరామర్శించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పవన్ గౌడ్, బోయిన ప్రభాకర్, మేడి గణేష్, హలవత్ మోహన్ నాయక్, శంభుని రాజ్ కుమార్ గౌడ్, రామచంద్రం, ఎండి అక్బర్, వడ్ల శ్రీనివాస్, బందెల్ల సాయిలు, తదితరులు పాల్గొన్నారు

## నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నాంపల్లి మహేష్ ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసిన ఎమ్మెల్యే జీఎస్సార్..

### - మెరుగైన వైద్య చికిత్స అందించాలని డాక్టర్లకు సూచించిన ఎమ్మెల్యే



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మార్చి,22 (తెలంగాణ పత్రిక): భూపాలపల్లి నియోజకవర్గం టేకుమట్ల మండలం రామకృష్ణాపూర్(వీ) గ్రామానికి చెందిన నాంపల్లి మహేష్ కొద్దిరోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి, హైదరాబాద్ పంజాగుట్ట లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా, అసెంబ్లీ సమావేశాల్లో ఉన్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు విషయం తెలుసుకుని శనివారం ఆసుపత్రికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న మహేష్ కు మెరుగైన వైద్య చికిత్స అందించాలని అక్కడున్న డాక్టర్లకు సూచించారు. ఈ పరామర్శలో ఎమ్మెల్యే వెంట టేకుమట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్, చిట్యాల బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ నాంపల్లి వీరేశం, జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు బండ శ్రీకాంత్, జిల్లా నాయకులు దొంతుల శ్రీనివాస్, మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్ ఉన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు మజ్జిగ పంపిణీ





డోర్నకల్ మార్చి 22(తెలంగాణ పత్రిక) మరిపెడ మున్సిపాలిటీ సీతారాంపురం కాలనీకి చెందిన కాంగ్రెస్ నాయకులు బల్లెం రవి ఆధ్వర్యంలో సీతారాంపురం జడ్పీహెచ్ఎస్ పాఠశాల పదవ తరగతి పరీక్ష సెంటర్ నందు శనివారం రోజు విద్యార్థుల దాహార్తిని తీర్చడానికి మజ్జిగ వితరణ చేశారు ముఖ్య అతిథులుగా తహసిల్దార్ సైదులు , జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి విచ్చేసి విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా పిల్లల దాహార్తిని తీర్చడానికి బల్లెం రవి ముందుకు వచ్చి మజ్జిగ ప్యాకెట్లు అందజేయడం అభినందనీయమని అన్నారు,ఇలాంటి సేవా కార్యక్రమాలతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ముందుకు పోతూ ప్రజల్లో మంచి పేరు పొందాలని కోరారు సూచించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణ అధ్యక్షులు షేక్ తాజుద్దిన్ జిల్లా మైనార్టీ నాయకులు ఎండి అప్సర్,ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు, బాషిపంగు రవికాంత్,షేక్ అఫ్జల్, సర్వర్ పాషా, యాకుబ్ పాషా,బోర గంగయ్య,దేవరశెట్టి లక్ష్మీనారాయణ, అనంతగిరి రవి,బంక ప్రమోద్, కోమటి వీరన్న, కోమటి ఉపేందర్, కోమటి నర్సయ్య,తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి వైద్య చికిత్సకై ఆర్థిక సహాయం అందజేత

వరంగల్ జిల్లా మార్చి 22 (తెలంగాణ పత్రిక) గీసుకొండ మండల కేంద్రానికి చెందిన తాళ్లపెల్లి రమేష్ - నాగమణి ల కూతురు పుట్టిన కొన్ని రోజుల తర్వాత కడుపు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్నది. నిరుపేద కుటుంబం కావడంతో, ఆ చిన్నారి పాపకు వైద్య చికిత్స చేయించడానికి ఇబ్బందులు పడుతూ, సాయం అందించాలని ప్రాధేయపడుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న హన్మకొండలో ఉంటున్న గీసుకొండ గ్రామానికి చెందిన ఏనుగుల మంజుల సాంబరెడ్డి దంపతులు మానవత్వంతో స్పందించి రూ3000/- పంపగా అట్టి నగదును కర్ణకంటి రజిత రాంమూర్తి దంపతులు, ఆ చిన్నారి పాప తల్లికి అందజేశారు. ఈకార్యక్రమంలో స్థానికులు చాపర్తి రాజమ్మ పాల్గొన్నారు.

# సంపాదకీయం

## స్టాక్ మార్కెట్‌లో 'దిద్దుబాటు' జరుగుతోందా?

వాటాల అమ్మకాలు, కొనుగోళ్లలో ఎక్కువ లావాదేవీలు నడుస్తున్న 30 అతి పెద్ద కార్పొరేట్ కంపెనీల వాటాల విలువలు పెరగటం, తరగటాన్ని బట్టి బొంబాయి స్టాక్ ఎక్స్చేంజ్ (బిఎస్ఇ) ఇండెక్స్ ఎగుడు దిగుడులకు లోనవుతోంది. ఫైనాన్స్ పెట్టుబడు లకు ఆలవాలంగా నిలుస్తున్న బొంబాయి స్టాక్ ఎక్స్చేంజి 1986లో స్థాపించబడి 1991 తరువాత సరళీకరణ విధానాలు తీవ్రమయ్యే కొద్దీ స్టాక్ (షేర్లు) మార్కెట్ ప్రాబల్యం పెరిగింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత ఎగుమతులపై సుంకాలు పెంచుతానని ప్రకటించాడు. దీన్ని సాకుగా చూపించి ప్రభావిత కంపెనీల వాటాలను విదేశీ పెట్టుబడి సంస్థలు అమ్మకాలకు పాల్పడుతున్నాయి. విదేశీ సంస్థాగత పెట్టుబడులు ఎక్కువ అమ్మకాలకు పూనుకున్నపుడు, స్వదేశీ సంస్థాగత పెట్టుబడులు ఎక్కువ కొనుగోళ్లకు పూనుకుంటున్నాయి. మార్కెట్ ఇండెక్స్ అస్థిరత్వం బొంబాయి స్టాక్ మార్కెట్‌లో రిజిస్టరైన 5 వేలకు పైగా ఉన్న కంపెనీల వాటాల విలువపై కూడా పడుతోంది. 2024 సంవత్సరం మొత్తం మీద విదేశీ సంస్థాగత పెట్టుబడులు రూ.41 లక్షల కోట్లు కొనుగోళ్లు, రూ.44 లక్షల కోట్లు అమ్మకాలు చేశాయి. అదే సమయంలో స్వదేశీ సంస్థాగత పెట్టుబడులు రూ.34 లక్షల కోట్లు కొనుగోళ్లు, రూ.29 లక్షల కోట్లు అమ్మకాలు చేశాయి. నికరంగా విదేశీ సంస్థాగత పెట్టుబడులు రూ.3 లక్షల కోట్లు మేర ఎక్కువ అమ్మకాలు చేస్తే, స్వదేశీ సంస్థాగత పెట్టుబడులు రూ.5 లక్షల కోట్లు ఎక్కువ కొనుగోళ్లు చేశాయి. వెరసి షేర్ మార్కెట్‌ను స్వదేశీ పెట్టుబడులు నిలబెడుతున్నాయి. వీటిలో పెద్దదైన ఎల్.ఐ.సి. మ్యూచువల్ ఫండ్‌ను ఈ కర్తవ్య నిర్వహణకు పాలకులు ఉపయోగించుతున్నారు. 2025 జనవరి, ఫిబ్రవరి నెలల్లో విదేశీ సంస్థాగత పెట్టుబడులు రూ.లక్షన్నర కోట్లు తరలివెళ్లాయి. వీటి వలన డాలరుకు డిమాండ్ పెరిగి రూపాయి విలువ పడిపోతోంది. విదేశీ వాణిజ్య లోటు రూపాయి విలువ పడిపోవటంలో తన వంతు పాత్ర పోషిస్తోంది. రూపాయి–డాలరు స్పెక్యులేటివ్ ట్రేడింగ్ కూడా రూపాయి విలువపై ప్రభావం చూపిస్తోంది. సెప్టెంబరు 27న 85,571 పాయింట్లకు చేరిన తరువాత విదేశీ సంస్థాగత పెట్టుబడులు కొనుగోళ్లకు మించి అమ్మకాలు ఎక్కువ చేయటం మొదలుపెట్టి 2025 ఫిబ్రవరి ముగిసే నాటికి తారాస్థాయికి చేర్చాయి. విదేశీ సంస్థగత పెట్టుబడులు సరైన కారణాలు లేకుండానే అత్యధిక కొనుగోళ్లు చేసి వాటాల విలువను పెంచి తరువాత కాలంలో అమ్ముకున్నాయి. విదేశీ పెట్టుబడులు తమ లాభాలను బుక్ చేసుకుంటున్నాయి కాబట్టి ఎక్కువ అమ్మకాలు చేస్తున్నాయని ఆర్థికమంత్రి సీతారామన్ సాదాసీదాగా చెప్పారు. రూపాయి విలువ పడిపోవటంగానీ, వ్యక్తిగత మదుపుదార్లు నష్టపోవటంగానీ సాధారణ అంశంగా ఆమెకు కనిపించింది. 1992లో హర్షద్ మెహతా, 2001లో కేతన్ పరేఖ్ కుంభకోణాలు స్టాక్‌మార్కెట్లను కుదిపేశాయి. అక్రమ నిధులను స్టాక్‌మార్కెట్‌కు మళ్లించి వాటాలకు విలువలను పెంచి వాటిని అమ్ముకుని లాభాలు గడించారని వారిపై అభియోగం మోపబడింది. ఈ కుంభకోణాల వలన వాటాల విలువలు పెరిగి కార్పొరేట్ కంపెనీలు లాభపడ్డాయి. కుంభకోణాల నివారణకు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజి బోర్డు ఆఫ్ ఇండియా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుందని అపుడు చెప్పారు. కానీ ఇపుడు మార్కెట్‌ను కుదిపేస్తున్న స్పెక్యులేటివ్ ట్రేడింగ్ 'సెబీ' కి గానీ, ప్రభుత్వానికి గానీ తప్పిదంగా కనబడటం లేదు. అత్యధికంగా కొనుగోలు చేసి వాటాల విలువలను పెంచి వాటిని అధిక ధరలకు మరలా భారీగా విక్రయించి లాభాలు చేసుకోవటంతో పాటు మరలా తగ్గిన రేట్ల మీద షేర్లను కొనుగోలు చేయటం సాధారణంగా మారింది. తమ పెట్టుబడులతో మార్కెట్‌ను అతలాకుతలం చేసే గ్యాంబ్లింగ్ కొనసాగుతోంది. ఈ గ్యాంబ్లింగ్‌లో వ్యక్తిగత మదుపుదార్లు సమిధలవుతున్నారు. అధికంగా జరుగుతున్న లావాదేవీలపై పన్ను వేయటానికి కూడా నిరాకరించిన పాలకులు ఇపుడు చాలా అతి స్వల్పంగా పన్ను వసూలు చేస్తున్నారు. కొద్దిపాటి లావాదేవీల పన్ను స్పెక్యులేటివ్ ట్రేడింగ్‌ను నివారించలేకపోతోంది. విదేశీ సంస్థాగత పెట్టుబడులు మన ప్రభుత్వాలను బెదిరించిన సంఘటనలు ఉన్నాయి. అదివరలో ఒక కేంద్ర మంత్రి హుటాహుటిన ముంబాయి పోయి విదేశీ పెట్టుబడులను బతిమలాడినంత పని చేశారు. ఇటువంటి వాటి మీద ఆధారపడటం మన ఆర్థిక వ్యవస్థకు మంచి చేయలేదని అనుభవం చెబుతోంది. ఒకపుడు స్టాక్‌బ్రోకర్ల ద్వారా తమ వాటాల విలువలను అమితంగా పెంచుకునే ప్రయత్నం చేసిన కార్పొరేట్ కంపెనీలు ఇపుడు తమ పెట్టుబడులను షెల్ (డొల్ల) కంపెనీలకు బదలాయించి వాటి ద్వారా పెట్టుబడులు పెట్టిస్తున్నారు. తమ కంపెనీలు ఉత్పత్తి ద్వారా, సేవలు అందించటం ద్వారా లాభాలు గడించటంతో సరిపెట్టుకోకుండా, తమ వాటాల విలువలను తారుమారు చేసే పద్ధతులకు పూనుకుంటున్నారు. 2023లో అదానీ కుంభకోణం స్టాక్ మార్కెట్లను పెద్ద కుదుపు కుదిపింది. అదానీ తన షెల్ కంపెనీల ద్వారా పెట్టుబడులు పెట్టించి తన వాటాల విలువలను పెంచుకునే విధంగా తారుమారు చేశారని యు.ఎస్ పరిశోధనా సంస్థ హిండెన్‌బర్గ్ అభియోగం. తమ దగ్గర ఉన్న పెట్టుబడులతో వాటాల విలువలను తారుమారు చేసే పద్ధతి ఇప్పటికీ ఏదో ఒక రూపంలో కొనసాగుతోంది. స్పెక్యులేటివ్ ట్రేడింగ్ దీనికి ఆదరువుగా నిలుస్తోంది. అధికారికంగానే ఈ ప్రక్రియ కొనసాగుతోంది. 'సెబీ'కి స్పెక్యులేటివ్ ట్రేడింగ్ పట్ల ఎటువంటి అభ్యంతరం లేదు. 2024 సెప్టెంబరు 27న ఇండెక్స్ అత్యధిక స్థాయిలో ఉన్న రోజున బిఎస్ఇలో నమోదైన కంపెనీల మార్కెట్ విలువ రూ. 478 లక్షల కోట్లకు చేరింది. ఆ తరువాతి 5 నెలలో 2025 ఫిబ్రవరి ఆఖరు నాటికి దానిలో నుండి రూ.94 లక్షల కోట్లు సంపద ఆవిరైంది. ఆవిరైందని చెప్పుకునే ఈ సంపద తిరిగి వచ్చిన తరువాత మరలా యథాతథ స్థితికి చేరుతుంది. ఈ పెరుగుదల కాలం గడిచే కొద్దీ జరుగుతూనే ఉంటుంది. ప్రభుత్వాల ఫైనాన్స్ పెట్టుబడులకు అనుకూలమైన నయా సరళీకరణ విధానాలు సామాన్య మదుపుదార్లను బలి చేస్తున్నాయి. బ్యాంకులు, పోస్టాఫీసులలో ప్రజల కొనసాగుతోంది. ఉద్యోగులు, కార్మికులకు చెందిన రూ.లక్షల కోట్ల పి.ఎఫ్, జూదపూరిత షేర్ మార్కెట్‌కు పాలకులు తరలిస్తున్నారు. ప్రపంచంలో ఏ మూల ఆర్థిక సంక్షోభాలు వచ్చినా వాటి ప్రభావం తీవ్రంగా స్టాక్ మార్కెట్‌పై పడుతోంది. పెన్షన్ నిధులు ఆవిరైపోయి పెన్షనర్లు పెద్ద ఎత్తున నష్టపోతున్నారు. స్వదేశీ, విదేశీ ఫైనాన్స్ పెట్టుబడులకు, అంబానీ, అదానీ, బిర్లా, మహీంద్ర వంటి కార్పొరేట్ కంపెనీలకు లాభం చేసే విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు, ఉద్యోగులు, ప్రజలు ఐక్యం కావాలి. తమ పొదుపు నిధులు స్టాక్ మార్కెట్‌లో స్పెక్యులేటివ్ ట్రేడింగ్‌కు బలికాకుండా చూసుకోవాలి.

## జై బాపు జై భీమ్ జై సంవిధాన్

# అభియాన్ కార్యక్రమం ఏవంతం చేయండి

### ఏఐసీసీ మరియు టీపీసీసీ ఆదేశాల మేరకు భద్రాద్రికొత్తగూడెం జిల్లాముఖ్యకార్యకర్తల సమావేశం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పోదాం. వీరయ్య



కొత్తగూడెం ఆర్ సి మార్చి 22 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని.రైటర్స్ బస్తి, కే సి ఓ కబ్ లో జైబాపు, జైభీమ్, జై సంవిధాన్ అభియాన్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది, ఈ సమావేశంకు కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెంజిల్లా అన్నిమండలాల అధ్యక్షులు, పట్టణాలఅధ్యక్షులు, బ్లాక్అధ్యక్షులు, టిపిసిసి సభ్యులు, జిల్లాఫ్రంటల్ ఆర్గనైజేషన్ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు ( ప్రస్తుత మరియు మాజీ) ఎమ్మెల్యేలు, ఎంపీ లు, ఎమ్మెల్సీ లు, స్థానిక సంస్థల మరియు మునిసిపల్ ప్రతినిధులు జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ మరియుముఖ్య నాయకులు, అన్నినియోజకవర్గాల కార్యకర్తలుఅందరు తప్పక హాజరుకా గలరు, ఈ సమావేశానికిటీపీసీసీ నిర్దేశించిన నియోజకవర్గ ఇన్చార్జిలు కూడాహాజ రవుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమాన్ని గ్రామస్థాయికి తీసుకెళ్లే విధంగా వారు పార్టీ తరపున సూచనలు చేయనున్నారు, కావున ప్రతి నాయకుడు ప్రతి కార్యకర్త తప్పకుండా హాజరు కావాల్సిందిగాకోరుతున్నాను, పొదెంవీరయ్య, మాజీశాసనసభ్యులు మరియు కొత్తగూడెంజిల్లా అధ్యక్షులుకాంగ్రెస్ కమిటీ భద్రాద్రి కొత్తగూడెం.

## మంగలివృత్తిలోకి ఇతర కులస్తులు

# వస్తే చూస్తూ ఊరుకోము

### - మంగలి కులం కాని వారికి షెటర్స్, బిల్డింగ్ యజమానులు, సెలూన్స్ ఏర్పాటు కోసం అద్దెకి ఇవ్వరాదు- కులవృత్తులను కాపాడుకోవడం కోసం ఎలాంటి పోరాటాల కైనా సిద్ధమే- మంగలి కులవృత్తిలా వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, కురుమేల శంకర్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం పరిధిలో గల విద్యానగర్ కాలనీలో మంగలి కులమునకు చెందినవారు కాక ఇతర కులస్తులు సెలూన్( మంగలి) షాపు పెట్టడం చాలా బాధాకరమైన విషయం మానవజాతికి వైద్యం తో పాటు కేశఖండన చేసిన తొలి మానవుడు నాయి బ్రాహ్మణ మంగలి, క్షర వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలు ఎన్నో ఎన్నెన్నో ఈ విషయం యావత్ సమాజానికి తెలిసిన విషయమే కానీ ఈ వృత్తిని కూడా పెట్టుబడిదారి వర్గాలు మంగలి కులం వారిని కాదని ఇతర కులస్తులకు శిక్షణ ఇప్పించి మంగలి వృత్తిని కొల్లగొడుతూ ఉన్నారంటే ఎంత దుర్మార్గమో దురదృష్టకరమో ఆలోచన చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది విద్యానగర్ కాలనీలో సెలూన్ ఏర్పాటు చేస్తున్న వారిని శుక్రవారం పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం పిలిచి మాట్లాడడం జరిగింది. ఇలాంటి వారెవరు మరోసారి మన వృత్తి లోకి రాకుండా ఉండడం కోసం ఈరోజున భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి సాబీర్ పాషా ని కలిసి విన్నవించడం జరిగింది. ఇతర కులస్తులు ఎవరు మన వృత్తిలోకి రాకుండా ఉండడం కోసం వారు మనకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. వారికి లైసెన్స్ ఇవ్వకుండా ఉండడం కోసం చుంచుపల్లి మండలం పంచాయతీ ఈవో కి ఫోన్ చేసి మాట్లాడడం జరిగింది. అలాగే ఎవరైతే బిల్డింగ్ ఓనర్ ఉన్నారో వాళ్లకు కూడా ఫోన్ చేసి మాట్లాడడం జరిగింది. అలాగే చుంచుపల్లి గ్రామ పంచాయతీ ఈవో గారిని కలిసి ఇతర కులాల వారికి బ్యూటీ పార్లర్ లైసెన్సులు ఇవ్వకూడదని కంప్లైంట్ ఇవ్వడం జరిగింది నాయి బ్రాహ్మణ కుల వృత్తిలోకి ఇతర కులస్తులు రాకుండా మన ప్రయత్నాన్ని నిరంతరాయంగా కొనసాగించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం సంఘం తెలియజేస్తున్నది మంగలి వృత్తిలో ఇతర కులస్తులు రావద్దని పోరాటం చేస్తున్న పోరాట కమిటీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఈ యొక్క కార్యక్రమం లో పాల్గొన్న నాయకులు తూముల సదానందం. జిల్లా ప్రధాన కార్యదర్శి, కురుమిల్ల వెంకటయ్య పట్టణ అధ్యక్షులు, కురుమిళ్ల శంకర్. జిల్లా బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి, కురుమిళ్ల దుర్గయ్య, కడియాల శీను చుంచుపల్లి మండల అధ్యక్షుడు మండల కనకరాజు మండల కార్యదర్శి కడియాల లాలయ్య, కురిమిళ్ళ రవికుమార్, మాదాసు పరశురాములు వద్లూరి కిరణ్ కుమార్,కురుమిళ్ల రాజ్ కుమార్, కడియాల సిద్ధు, ఉప్పెర్ల నవీన్ కంది వెంకటేష్, అన్నం దాస్ రవి, గోపాలరావు మొదలగు వారు పాల్గొన్నారు

## మన కొత్తగూడెంలో

# జూడియో షాపింగ్ మాల్ గ్రాండ్ ఓపెనింగ్

### ముఖ్య అతిథిగా మంత్రి పొంగులేటి సీనన్న. ఎంపీ రఘురాం రెడ్డి కొత్తగూడెం శాసనసభ్యులు కోనంనేని, సాంబశివరావు




కొత్తగూడెం ఆర్ సి మార్చి 22 (తెలంగాణ పత్రిక):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచు పల్లి మండల కేంద్రంలోని, కాంగ్రెస్ నాయకులు, ఊకంటి గోపాల్ రావు బిల్డింగు లో జూడియో షాపింగ్ మాల్ గ్రాండ్ ఓపెనింగ్ కి, వస్తున్నా రాష్ట్ర మంత్రివర్యులు కి స్వాగతం సుస్వాగతం. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ వూకంటి గోపాలరావు హిమాజా ఎన్ క్లేవ్ విద్యానగర్ కాలని కొత్తగూడెం లో టాటా, వారి జూడియో షాపింగ్ మాల్ ఓపెనింగ్ కు మన ఉమ్మడి ఖమ్మం జిల్లా ముద్దు బిడ్డ,పేదల పాలిట పెన్నిధి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ సమాచార-పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి(శ్రీనన్న),ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి,కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంభశివరావు. చేతులమీద గ్రాండ్ ఓపెనింగ్ కలదు ఇట్టి కార్యక్రమానికి కొత్తగూడెం నియోజకవర్గ లోని అన్ని రాజకీయ పక్షాల నాయకులను,వ్యాపార సంస్థల,ప్రముఖులను,ప్రజలను మరియు పిఎస్ఆర్– వీజీఆర్, అభిమాన సంఘం నాయకులను సాదరంగా ఆహ్వానం.అందరికీ ఆత్మీయ కుటుంబ సభ్యులు మి వూకంటి గోపాలరావు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొత్తగూడెం.

# గంకత్వ పూడికను తీసి మరమ్మతులు చేపట్టాలి

### సిపిఎం ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ ముందు నిరసన వినతిపత్రం

సదాశివపేట, మార్చి 22,(తెలంగాణ పత్రిక ) సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్ సదాశివపేట మండలంలో ఉన్న గంగకత్వ పూడికను తీసి మరమ్మత్తులు చేయాలని, రైతులందరికీ ఉపయోగపడే విధంగా ఈ గంకత్వను వినియోగంలోకి తీసుకొని రావాలని సిపిఎం సదాశివపేట ఏరియా కమిటీ కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈరోజు సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన నిర్వహించి తాసిల్దార్ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సదాశివపేట మండలంలో గంకత్వ చెరువు మండల ప్రజలకు నిరుపయోగంగా తయారైంది అన్నారు. ఈ గంకత్వను రాష్ట్ర ప్రభుత్వం జిల్లా అధికార యంత్రాంగం మరమ్మత్తులు చేపించి రైతులందరికీ అందుబాటులో తీసుకురావాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ గంకత్వ ఆయకట్టు కింద 11 గ్రామాల ఉన్న చెరువులకు నీరు వెళుతుంది. ఈ చెరువుల నిండడం వలన ఆ చెరువు కింద ఉన్న ఆయకట్టు మొత్తం పుష్కలంగా పంటలు పండే అవకాశం ఉంది అన్నారు. ఒకప్పుడు ఈ గంకత్వ కాలువనే ఈ మండలంలో ఉన్నరైతులకు ప్రధాన సాగునీరుగా ఉండేది. పాలకులు పట్టించుకోకపోవడం వలన ఈ గంకత్వ నిరుపయోగంగా తయారైంది అన్నారు. రాష్ట్ర బడ్జెట్లో సదాశివపేట మండలంలో ఉన్న గంకత్వ పూడికకు చెరువుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మండలంలో సాగునీరుకు ఉపయోగపడే గంగత్వ రైతులు చూసి మురిసిపోతున్నారు తప్ప ఆ నీరు పంట పొలాలకు రావడం లేదని బాధపడుతున్నారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఈ గంకత్వ అభివృద్ధికి పూడికకు మరమ్మత్తులకు ప్రత్యేక నిధులు కేటాయించి రైతులందరికీ సాగునీరు అందుబాటులో వచ్చే విధంగా కృషి చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సదాశివపేట సిపిఎం నాయకులు భూషణం ఎండి ఖయ్యూం నర్సింలు రాజు శేఖర్ రాములు వెంకన్న తదితరులు పాల్గొన్నారు



## జిల్లా సరిహద్దు వంటిమామిడిలో ఎమ్మెల్సీ కవితకు ఘన స్వాగతం



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 22, (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా సరిహద్దు వంటిమామిడిలో శనివారం ఎమ్మెల్సీ కవితకు రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ ఆధ్వర్యంలో ముదిరాజులు, బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారిని గజమాలతో సత్కరించగా, వాహనాల కాన్వాయ్ తో కొమురవెల్లి మల్లన్న క్షేత్రానికి ఆమె తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ముదిరాజుల సమస్యలను శాసనమండలిలో లేవనెత్తడం పట్ల ముదిరాజులు ఎమ్మెల్సీ కవితకు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. అలాగే బీసీడీ నుండి ఏకు రిజర్వేషన్ మార్చే వరకు తమకు మద్దతుగా నిలవాలని, చెరువులు కుంటలపై పూర్తి హక్కులు కల్పించే వరకు అండగా నిలవాలని, చేపల పెంపకానికి ప్రభుత్వం నుండి నిధులు సాధించాలని ఆకాంక్షించారు. ముదిరాజులు ఎప్పుడూ ఎమ్మెల్సీ కవితకు రుణపడి ఉంటామని పేర్కొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ నీటి దినోత్సవం



గజ్వేల్ టౌన్, మార్చి 22,(తెలంగాణ పత్రిక):గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఐక్యూఏసి ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ వాటర్ డే సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అనిత అబ్రహం అధ్యక్షతన టెర్ర వెర్దే (గ్రీన్ ఎర్త్) కార్యక్రమానికి నాంది పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రఘువీర్, రిటైర్డ్ ఐఎఫ్ఏస్ పాల్గొని కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పర్యావరణ, నీటి సంరక్షణ జీవవైవిద్యానికి తోడ్పడుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అనిత అబ్రహం నీటి పరిరక్షణ పట్ల కళాశాల నిబద్ధతను వెల్లడించారు. టెర్ర వెర్దే కళాశాల పర్యావరణ, నీటి పరిరక్షణ నిబద్ధతకు నిదర్శనం అని కళాశాల ఐక్యూఏసి కోఆర్డినేటర్ ఎంఎం లక్ష్మీ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కమలా క్రిస్టియానా, శ్రీలత అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ పి జయరాజు, డాక్టర్ బాలచంద్రం ఇతర అధ్యాపక అధ్యాపకేతర బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పై విచారణ చేపట్టిన డిఎస్పి వెంకట్ రెడ్డి



వెల్దుర్తి మార్చ్ 22 తెలంగాణ పత్రిక:తనకు రావాల్సిన 300 రూపాయలనుఇవ్వమని అడిగినందుకు తాగిన మత్తులో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా కొట్టి సంఘటన ఈనెల 20వ తేదీ నాడు వెల్దుర్తి మండలం మెల్లూరు గ్రామంలో చోటుచేసుకుంది బాధితుడు దాసరి బాబు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 20వ తేదీ నాడు మధ్యాహ్న సమయంలో ఓ పూరి గుడిసెలో నలుగురు వ్యక్తులు కలిసి మద్యం తాగడం జరిగిందని అందులో పిట్ల దేవ రాజు వద్ద తనకు రావలసిన 300 రూపాయలను అడిగినందుకు తాగిన మత్తులో పిట్ల దేవరాజు పిట్ల పోచయ్య నాన్న బూతులు తిట్టుకుంటూ ప్రక్కనే ఉన్న కట్టెలతో విచక్షణ రహితంగా కొట్టారని దీంతో తాను తీవ్ర గాయాల పాలవడంతో మెరుగైన చికిత్స కోసం గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొంది 21 తేదీన పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసుకుని నేడు తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి విచారణ చేపట్టారు బాధితులకు న్యాయం చేసేందుకు కృషి చేస్తానని ఆయన వెల్లడించారు

## అన్నారం షరీఫ్ తైబజార్ వేలంపాట దక్కించుకున్న షేక్ సమ్రీన్ సాలెహా



వర్ధన్నపేట, మార్చి 22 (తెలంగాణ పత్రిక)పర్వతగిరి మండలంలోని అన్నారం షరీఫ్ తైబజార్ వేలం పాట ఖరారైనట్లు మండల పంచాయతీ అధికారి,అన్నారం షరీఫ్ గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి పాక శ్రీనివాస్, తెలిపారు, శనివారం అన్నారం షరీఫ్ గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించిన తైబజార్ బహిరంగ వేలం పాటలో 5గురు సభ్యులు పాల్గొని వేలం పాట పాడగా అన్నారం షరీఫ్ గ్రామానికి చెందిన షేక్ సమ్రీన్ సాలెహా అత్యధికంగా 37 లక్షల 65 వేలకు పాట పాడి టెండర్ దక్కించుకోవడం జరిగిందన్నారు,ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటస్వామి పంచాయతీ కార్యదర్శి మోహిన్, బిల్ కలెక్టర్ గుండా యాకయ్య, సిబ్బంది రాంచంద్రు, తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణకు భారీ వర్ష సూచన..!

**- ఈ జిల్లాల్లో ప్రజలు బయటకు రావొద్దు..! - ఉరుములతో పిడుగులు పడతాయి..!**





ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 22, (తెలంగాణ పత్రిక): వాతావరణ శాఖ తెలంగాణకు శనివారం, ఆదివారం వర్ష సూచన చేసింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వడగళ్ల వర్షం కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం రాత్రి భారీ వర్షం కురిసింది. పగలంతా ఎండ దంచికొట్టగా, సాయంత్రానికి వాతావరణం మారిపోయింది. అల్వాల్, కుత్బుల్లాపూర్, మియాపూర్, చందానగర్, కూకట్ పల్లి, బండ్లగూడ జాగిర్, మియాపూర్, కూకట్పల్లి ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన గట్టి వర్షం పడింది. శని, ఆదివారాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వానలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. మంచిర్యాల, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హనుమకొండ, జనగాం జిల్లాలో అక్కడక్కడ వడగళ్ల వర్షం కురిసే అవకాశం ఉంది. ఈ జిల్లాలో ఈదురు గాలులు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని తెలిపింది. ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబాబాద్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉంది. వాతావరణ శాఖ శనివారం 7 జిల్లాలకు ఆరెంజ్, 22 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. శనివారం పాటు వచ్చే రెండు రోజులు ఉష్ణోగ్రతలకు తగ్గు ముఖం పడతాయని, మళ్లీ మూడు రోజుల తర్వాత ఎండలు మండిపోతాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఉత్తర తెలంగాణలో శుక్రవారం పలుచోట్ల ఈదురుగాలులు, వడగండ్ల వాన అల్లకల్లోలం చేసిన సంగతి తెలిసిందే. పైన పేర్కొన్న ఆయా జిల్లాలలో ఉరుములతో కూడిన పిడుగులు, వర్షాలు పడే అవకాశం ఉందని ప్రజలు బయట తిరగొద్దని వాతావరణ శాఖ హెచ్చరించింది.

## మాజీ ఎమ్మెల్యే పాదయాత్రకు

# సంఘీభావం తెలిపిన ఎమ్మెల్సీ కవిత

గజ్వేల్ ప్రతినిధి, మార్చి 22,(తెలంగాణ పత్రిక):ఆనాడు కాంగ్రెస్ మీద పిడికిలెత్తి పోరాటం చేస్తే తెలంగాణ వచ్చిందని, ఈనాడు అదే కాంగ్రెస్ మీద పిడికిలేత్తి పోరాటం చేస్తే గోదావరి నీళ్లు తప్పకుండా మన పొలాలకు వస్తాయనీ, పడవల పోటీ పెట్టుకున్న గోదావరి నదిని ఈ రోజు ఏడారిలా చేసారని బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు, ఎమ్మెల్సీ కవిత అన్నారు. గోదావరి కన్నీటి గోస పేరిట గోదావరిఖని నుంచి బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మహా పాదయాత్ర నిర్వహించారు. ప్రజ్ఞాపూర్ కు చేరుకున్న మహా పాదయాత్రకు ఎమ్మెల్సీ కవిత సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ లక్షలాది ఎకరాలు ఎండుతున్న సిగ్గు లేకుండా చూస్తూ కూర్చుంటున్నారు తప్ప, కాంగ్రెస్ నాయకులకు రైతుల కష్టాలు పడ్తలేవనీ, సమ్మక్క సారక్క వద్ద కేసీఆర్ వచ్చాక డ్యాం నిర్మించిన అనంతరం స్టోరేజి వచ్చిందనీ, కేవలం 6 కోట్లు ఖర్చుపెడితే మోటార్లు రిపేర్ అయితాయనీ దానితో లక్ష ఎకరాలకు పంట వస్తదన్నారు. అక్కడికి మంత్రులు వెళ్లి బటన్ వత్తుతే మోటార్లు పనిచేస్తలేవట, అది కూడా తెలవకుండ ఇరిగేషన్ మంత్రి ఎక్కడికి పోయిండనీ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నియ్యత్ యెట్లా ఉందంటే ఏది ఏమైనా కానీ మా రాజకీయం



మాకు కావాలని ఉంటదని, మేడి గడ్డ వద్ద ఏదో జరిగిందని ఎన్నికల ముందు కాంగ్రెస్, బిజేపీలు కలిసి కుట్ర పన్నారని, గత 10 యేండ్ల బిఆర్ఎస్ పాలనలో గోదావరి నది యెట్లా పొంగిపోర్లిందో ఆ వైభవాన్ని తెచ్చుకోవడానికి నీళ్ల కోసం పోరాటం చేయడాన్ని పాదయాత్ర చేస్తున్న కోరుకంటి చందర్ కు నా వందనాలన్నారు.

## భారీ ఈదురు గాలులతో నష్టపోయిన

## చిరు వ్యాపారులను ఆదుకోవాలి ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



కొల్చారం/ తెలంగాణ పత్రిక/భారీ ఈదురు గాలులతో నష్టపోయిన చిరు వ్యాపారులను ఆదుకోవాలని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మెదక్ జిల్లా కొల్చారం మండలం పూతలశెట్టిపల్లి టీ జంక్షన్ వద్ద శుక్రవారం సాయంత్రం భారీ ఈదురుగాలులతో హర్షిత రెస్టారెంట్, ఆర్ఆర్ రెస్టారెంట్, శ్రీ దుర్గా భవాని ఫుడ్ కోర్ట్ తో పాటు పలు చిరు దుకాణాలకు నష్టం వాటిల్లింది. ఈ విషయాన్ని అసెంబ్లీలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ప్రస్తావించారు. శనివారం సాయంత్రం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కొల్చారం మండలంలోని టీ జంక్షన్ వద్ద జరిగిన నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బాధితులను ఓదార్చారు. జిల్లా కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడి ప్రభుత్వపరంగా నష్టపోయిన చిరు వ్యాపారులందరినీ ఆదుకోవాలని, విద్యుత్ పనులను చేపట్టి విద్యుత్ సరఫరా జరిగేలా చూడాలని కోరారు. ఎమ్మెల్యే వెంట తాసిల్దార్ మమ్మల్ గఫర్ మియా, ఎంపీవో కృష్ణవేణి, గిర్దవర్ ప్రభాకర్, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గౌరీ శంకర్ గుప్తా, మండల యువత అధ్యక్షుడు కోనాపూర్ సంతోష్ రావు, మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు ముత్యం గారి సంతోష్ కుమార్, నరేందర్ రెడ్డి,యాదగౌడ్, గౌరీ శంకర్, సిద్ధి రాములు, వేమారెడ్డి, కరెంటు రాజా గౌడ్, లింగోల చెన్నయ్య, పాంఢ్ర వెంకటేశం, సంజీవరావు, పిల్లెల రాజాగౌడ్ సోమ నరసింహులు , శ్రీకాంత్, చలం యాదగిరి, రంగారెడ్డి, తుక్కాపూర్ ఆంజనేయులు, పశుపతి, రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసంలో

# నిరుపేద రెడ్డిలకు అవకాశం కల్పించాలి

### రెడ్డి సామాజిక వర్గం నాయకుడు నరోత్తం రెడ్డి

నంగునూరు, మార్చి 22(తెలంగాణ పత్రిక):రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం పథకంలో నిరుపేద రెడ్డి యువకుల కు చోటు కల్పించాలని సిద్దిపేట జిల్లా నంగునూరు మండల రెడ్డి సామాజిక వర్గం నాయకుడు బూసిరెడ్డి నరోత్తం రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతోపాటు రెడ్డి సామాజిక వర్గంలోని నిరుపేద రెడ్డిలకు కూడా ఈ పథకానికి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నంగునూరు మండల కేంద్రంలో శనివారం మీడియాతో మాట్లాడుతూ రెడ్డి సామాజిక వర్గంలో కూడా ఆర్థికంగా వెనుకబడిన యువతి యువకులు ఎంతోమంది ఉన్నారని, వారు కష్టపడి



చదువుకున్నప్పటికీ ఉద్యోగాలు లేక స్వయం ఉపాధి దొరకక నానా అవస్థలు పడుతూ ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెడ్డిలలో కూడా ఉపాధి దొరకక రాష్ట్రంలో ఎంతోమంది వలసలు పోయి కూలీ నాలి చేసుకుంటూ పూట గడుపుతున్నార న్నారు. రెడ్డిలలో కూడా గుంట భూమి లేని వారు ఎంతోమంది ఉన్నారని గుర్తు చేశారు. నిరుపేద రెడ్డిల ఆర్థిక స్తోమతను గుర్తించి వారిని కూడా ఈ పథకంలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన విధంగానే రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు అమల్లోకి తీసుకువచ్చి నిరుద్యోగ యువకులకు భరోసాగా నిల్వాల్చిన బాధ్యత ప్రభుత్వంపై ఎంతైనా ఉందని గుర్తు చేశారు.

## ఆన్లైన్ బెట్టింగ్ ఆడితే కఠిన చర్యలు తప్పవు :ఎస్సై టివిఆర్ సూరి

మంగపేట,మార్చి 21 (తెలంగాణ పత్రిక)ప్రస్తుత కాలంలో బెట్టింగ్ యాప్స్ వల్లన ఆన్లైన్ బెట్టింగ్స్ అడీ ప్రాణాలు పోగొట్టుకున్న యువత మనం చూస్తూ ఉన్నాం ఇలాంటి సంఘటనలు మన మండలంలో జరగకుండా చూసుకునే బాధ్యత మనదే దీనికి తల్లిదండ్రులు చేయాల్సిన బాధ్యత తమ పిల్లలు ఫోన్లలో ఏం చేస్తున్నారనే విషయంపై గమనిచాలి. తల్లిదండ్రులు పిల్లలకు అవసరానికి మించి డబ్బులు ఇవ్వకూడదు.బెట్టింగ్ లకు, అసాంఘిక కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే డయల్ 100 లేదా పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలి. అలాంటి బెట్టింగ్కు పాల్పడే వారి పై కఠినంగా వ్యవహరిస్తాం,క్రికెట్ బెట్టింగ్తో ఆర్థికంగా దెబ్బతింటారు.యువత వీటికి దూరంగా ఉండే విధంగా చూసుకోవాలి వినోదం కోసం ఆడే ఆటను వినోదంగానే చూడాలి బెట్టింగ్ సరదాగా




మొదలై వ్యసనంగా మారుతుంది మొబైల్ ఫోన్ లలో బెట్టింగ్ యాప్ ఉన్నా కేసులు నమోదు చేస్తాం సమాచారం అందిచిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం అని ఎస్ ఐ టీ వీ ఆర్ సూరి పత్రిక సమావేశంలొ అన్నారు..

## ఆపదలో ఉన్న మహిళలకు

# సహాయార్థమై పనిచేసేదే సఖి సెంటర్

### సఖి సెంటర్ ఆధ్వర్యం లో మహిళలకు అవగాహన సదస్సు

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (మార్చి 22) హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని స్థానిక వివో కమ్యూనిటీ హాల్ లో మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సఖీ సెంటర్ సేవలు గురించి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. అలాగే మానవ అక్రమ రవాణా చట్టం మరియు సఖి యొక్క ముఖ్య ఉద్దేశాలు అందించే సేవలను గురించి తెలియజేయుటకు సఖి సెంటర్ అడ్మిన్ హైమావతి, కేస్ వర్కర్ అనూష, ఏపీఎం నారాయణ పాల్గొని సఖీ ఉద్దేశాలను మరియు సఖి అందించు ఐదు రకాల సేవలు వివరిస్తూ కౌన్సిలింగ్, వైద్యం,పోలీస్, న్యాయ సహాయం తాత్కాలిక వసతి సహాయం ఇలా అయిదు రకాల సేవలను గురించి మహిళాలకు తెలుపుతూ గృహహింస లైంగిక వేధింపులు పనిచేసేచోట వేధింపులు అత్యాచారాలు ఇలాంటివి రక్షణ పొందడానికి సఖి సెంటర్ 24 గంటలు పనిచేస్తుందని సమస్య ఉన్నప్పుడు 181 మహిళా హెల్ప్లైన్ కు కాల్ చేయడం ద్వారా



తక్షణ సహాయం లభిస్తుందని అదేవిధంగా 08702452112,7382983088 అను నెంబర్లకు కాల్ చేయడం ద్వారా బాధిత మహిళలకు తక్షణమే సహాయం అందించబడుతుందని సఖీ సెంటర్ అందిస్తున్న సేవలను బాధితుల మహిళలు సద్వినియోగపరుచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లో సీసీలు, వివోస్,ఎస్ హెచ్ జి గ్రూప్ మహిళాలు లీడర్లు , పాల్గొనడం జరిగింది.

## హలో బీసీ..చలో ఢిల్లీ

# కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**ఈ నేల 27 న ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర జరిగే బీసీల మహాధర్నాకు వేలాదిగా తరలిరండి**

**బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్**

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి,22 (తెలంగాణ పత్రిక): హలో బీసీ..చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల కోటాలో 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ, రాష్ట్ర ముఖ్యమంత్రి శాసనసభలో బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింప చేయడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ జోడో



యాత్ర సందర్భంగా తెలంగాణలో ఇచ్చిన మాట మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం, రాష్ట్రంలో బీసీల కులగణన చేపట్టి బిసి రిజర్వేషన్లను 42 శాతం పెంచుతూ అసెంబ్లీలో తీర్మానం చేయడం హర్షనీయమన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బీసీ బిల్లును కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రత్యేక చట్టం ద్వారా ఆమోదించాలని, దేశవ్యాప్తంగా కులగణన చేపట్టి బీసీల లెక్కలు తేల్చాలని డిమాండ్ లతో ఈనెల 27న ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద మహాధర్నా కార్యక్రమాన్ని చేపట్టి, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి బీసీ విద్యార్థులు, బీసీ యువత, బిసి మహిళలు, బీసీ ఉద్యోగస్తులు వేలాదిగా తరలి రావాలని మహేంద్ర గౌడ్ పిలుపునిచ్చారు.

## నేషనల్ సికిల్ సెల్ అనీమియా

# ఎలిమినేషన్ మిషన్ పై అవగాహన

### -డాక్టర్ జి రవి మరిపెడ వైద్యాధికారి

డోర్నకల్ మార్చి 22(తెలంగాణ పత్రిక) జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ తెలంగాణ ఆదేశానుసారం మండల్ లెవెల్ శిక్షణ జాతీయ సికిల్ సెల్ అనీమియా పై అవగాహన మరియు శిక్షణా కార్యక్రమం ఒకరోజు శిక్షణా వైద్య సిబ్బంది అందరికీ అవగాహన కార్యక్రమాన్ని మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఏర్పాటు చేయడం జరిగింది. డాక్టర్ జి రవి మాట్లాడుతూ, సికిల్ సెల్ వ్యాధి లేదా సికిల్ సెల్ అనీమియా అనేది ఒక వంశాను గత రక్త రుగ్మత, సాధారణంగా మనిషి రక్తంలోని ఎర్ర రక్త కణాలు గుండ్రని ఆకారంలో ఉంటాయని,, ఈ కణాలు రక్తనాళాల ద్వారా శరీరమంతా ప్రయాణిస్తూ వివిధ అవయవాలకు ప్రాణవాయువును (ఆక్సిజన్ )ను సరఫరా చేస్తుంటాయని, కొంతమందిలో జన్యు సంబంధ మార్పుల వల్ల ఎర్ర రక్త కణాలు కొడవలి (సికిల్ )ఆకారంలోకి మార్పు చెందుతాయని, ఈ సికిల్ సెల్ ఉన్న వారి రక్త కణంలోని ఒక జన్యువు సికిల్ సెల్ గాను ఒకటి మామూలుగాను ఉన్నట్లయితే అటువంటి వారిని సికిల్ సెల్ క్యారియర్లు అంటారు. వీళ్ళకి మామూలుగా ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉండవని అయితే వివాహం చేసుకున్న దంపతుల ఇద్దరికీ ఇటువంటి లక్షణాలు ఉన్నట్లయితే వారికి పుట్టే పిల్లలు రక్త కణంలోని రెండు జన్యులు వంపు తిరిగి ఉంటాయి, అటువంటి పిల్లలకు పుట్టుకతోనే సమస్యలు మొదలవుతాయని సాధారణ రక్తకణాల జీవితకాలం 120 రోజులు అయితే సికిల్ సెల్ రక్త కణాల జీవితకాలం 20 నుంచి 25 రోజులు మాత్రమే ఉంటాయని జీవిత కాలం 20 నుంచి 25 రోజులు మాత్రమే ఉంటాయని సికిల్ రక్త కణాలు



నశించి పోయేంత వేగంగా కొత్త ఎర్ర రక్త కణాలు ఉత్పత్తి కాకపోవడంతో ఈ వ్యాధి ఉన్నవారు రక్తహీనతకు గురి అవుతారని పేర్కొనడం జరిగింది. ఈ వ్యాధి ఉన్నవారు తగిన చికిత్స తీసుకోకపోతే తీవ్రమైన సమస్యలతో బాధపడు తారని పేర్కొంటూ, సికిల్ సెల్ వ్యాధి లక్షణాలు సాధారణంగా ఆరు నెలల వయసులో ప్రారంభమవుతాయని అవి ఒక వ్యక్తి నుండి మరొక వ్యక్తికి భిన్నంగా ఉంటాయని మరియు అవి కాలక్రమంగా మారవచ్చు అని పేర్కొంటూ, ముఖ్యంగా రక్తహీనత దీర్ఘకాల కామెర్లు (జాండీస్ )ఉండడం, కీళ్ల దగ్గర,ఛాతి దగ్గర మరియు నడుము వద్ద తీవ్రమైన నొప్పులు ఉండుట చేతులు మరియు కాళ్ళ వాపు, ఇన్ఫెక్షన్లు తరచుగా వస్తూ ఉంటాయని యుక్త వయస్సు లేదా పెరుగుదలలో జాప్యం ఉంటుందని,దృష్టి సమస్యలు కూడా రావచ్చని పేర్కొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వామి, సూపెర్వైసోర్స్ ఆచార్యులు, లక్ష్మికుమారి, పద్మ, పల్లె దవాఖాన సిబ్బంది సిరి, ఝాన్సీ, ఉపేంద్ర, సరిత, తరణి,వినోద్, ఎయన్ యం యస్ తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచ కవిత దినోత్సవం లో

# ప్రథమ బహుమతి పొందిన దూడపాక రమేష్



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి,22 (తెలంగాణ పత్రిక): వరంగల్ ఫిస్ ఫెస్టివల్ సొసైటీ యుఎన్ఓ తో గుర్తింపు పొందిన అంతర్జాతీయ శాంతి సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ కవిత దినోత్సవం సందర్భంగా మార్చి 21 న సందర్భంగా కవి సమ్మేళనం నిర్వహించారు. ప్రపంచానికి కవులు ఏమవుతారు అనే అంశంపై నా కలం ఇలా కదిలింది అనే శీర్షికతో జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళ పల్లి మండలం అకినపల్లీ గ్రామానికి చెందిన దుడపక రమేష్ కవిత్వం రాయడం జరిగింది.ఈ కవిత్వానికి ప్రథమ బహుమతి గెలుపొందారు .యొక్క కార్యక్ర మంలో తెలంగాణలోని అందరూ కవులు పాల్గొన్నారు ఆయన మాట్లా డుతూ ఈసంస్థ వారు స్వతంత్ర సమరయోధుడు ప్రజాకవి పద్మ విభీషణ్ డాక్టర్ కాళోజి , ప్రొఫెసర్ కే జయశంకర్ ఇలాంటి పెద్దలను గౌరవించిన వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ వారితో నేను సన్మానం పొందడం నా కవిత అందరి మన్ననలు అందుకోవడం నాకెంతో గర్వకారణంగా ఆనందంగా ఉంది అని అన్నారు.సంస్థను స్థాపించిన సిరాజుద్దీన్ సార్ , ప్రగాల్లపాటి రాజకుమార్ ముఖ్య అతిథి సైబర్ క్రైమ్ ఏసిపి విజయ్ కుమార్ వరంగల్ , సాగంటిస్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకులు శ్రీమతి శ్రీ మంజుల , లాయర్ భిక్షపతి వివిధ కవులు పాల్గొన్నారు. ఈ ప్రథమ బహుమతి రావడం వల్ల గ్రామ ప్రజలు అందరూ అభినందనలు తెలిపారు.

# వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల కు పెద్ది లేక

నర్సంపేట మార్చి 22 (తెలంగాణ పత్రిక) వ్యవసాయ రంగానికి ఈ సంవత్సరం 2025 - 26 బడ్జెట్ లో సరైన నిధులు కేటాయించక పోవడంతో. మార్కెటింగ్ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు కి లేఖ రాసిన బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి .మార్కెటింగ్ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి వ్రాయునది....ఈ సంవత్సరం (2025- 26) బడ్జెట్లో వ్యవసాయ రంగానికి మీ ప్రభుత్వం కేటాయించిన నిధులు పూర్తిగా నిరాశ జనకంగా ఉన్నవి. ఎన్నికలకు ముందు మీ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి రైతులకు ఇచ్చిన హామీలకు, ఈ బడ్జెట్లో మీ ప్రభుత్వం కేటాయించిన నిధులకు ఎలాంటి సమతుల్యత లేదు. వ్యవసాయ అనుబంధ రంగాలను రైతులను, వ్యవసాయ కూలీలను, కౌలు రైతులను, వ్యవసాయ యాంత్రికరణను పూర్తిగా నిర్లక్ష్యం చేసినట్టుగా స్పష్టంగా కనబడుతుంది.రైతు రుణమాఫీ ముగిసినట్లేనా...రెండు లక్షల వరకు రైతులకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కొద్దిమంది రైతులకు, కొంత మేరకు మాత్రమే రుణమాఫీ చేసింది .ఈ బడ్జెట్ లో రైతు రుణమాఫీకి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. వరంగల్ జిల్లాలో ఉన్న రైతులకు 40 శాతానికి మించి కాలేదు ఇంకా 60 శాతం మంది రైతులు రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్నారు కనీసం ఈ బడ్జెట్ లో నైనా నిధులు కేటాయించి 100% రుణమాఫీ చేస్తారని అనుకున్నాం కానీ ఈ బడ్జెట్ ను చూసినట్లయితే రుణమాఫీ కథ ముగిసినట్లుగానే కనబడుతుంది. రెండు లక్షల పైబడిన రైతులు బయట ఫైనాన్స్ లల్లో బంగారాన్ని కుదువబెట్టి,ప్రైవేట్ వ్యక్తుల వద్ద అప్పులు తెచ్చి బ్యాంకులో కట్టి రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్నారు వారికి ఈ బడ్జెట్ నిరాశపరిచింది.వ్యవసాయ కూలీలకు మొండి చేయి చూపిన ప్రభుత్వం...ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12000 ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చింది అనేక ఆంక్షలు విధించి వ్యవసాయ కూలీల ఎంపికలో మోసం చేసింది అంతేకాకుండా ఈ సంవత్సరం బడ్జెట్లో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద వ్యవసాయ కూలీలకు కేటాయింపులు శూన్యం . భవిష్యత్తులో ఈ పథకం కొనసాగుతుంది అన్న నమ్మకం కూడా వ్యవసాయ కూలీలకు లేదు. కౌలు రైతులకు రైతు భరోసా అందిస్తాము అని మోసం చేసిన విధంగానే వ్యవసాయ కూలీలను మోసం చేస్తున్నట్టుగా ఈ బడ్జెట్లో కనబడుతుంది. వ్యవసాయ యాంత్రికరణ పై చిత్తశుద్ధి లేని ప్రభుత్వం...వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని పూర్తిగా అటుకెక్కించినట్టుగా ఈథ బడ్జెట్లో కనబడుతుంది వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించడంలో యాంత్రికరణ పాత్ర చాలా కీలకమైంది. గత సంవత్సరం బడ్జెట్లో కేటాయించిన నిధులను ఖర్చు చేయకపోగా ఈ సంవత్సరం ఎలాంటి కేటాయింపులు చేయకపోవడం వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేయడమే, వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం లో గత ప్రభుత్వంలో 60 కోట్ల రూపాలను వ్యవసాయ యాంత్రికరణకు సబ్సిడీ రూపంలో కేటాయించగా నేడు ఆ పథకాన్ని నిలిపివేశారు. ఇప్పటికే సబ్సిడీ కింద ఈ పథకం ద్వారా వ్యవసాయ మోటర్లు పైపులు తీసుకున్న రైతులకు కంపెనీలకు బిల్లులు చెల్లించడానికి ఈ బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడంతో ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అర్థమవుతుంది.రైతులకు మద్దతు ధర మాయమాటలేనా...రైతులు పండించిన అన్ని పంటలకు మద్దతు ధర ఇస్తామని చెప్పి ఎన్నికల్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం వడ్లకు మాత్రమే బోనస్ కింద డబ్బులు చెల్లించారు అది కూడా పూర్తిస్థాయిలో రైతులకు అందలేదు. ఈ సంవత్సరం బడ్జెట్లో మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్ కింద ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం దురదృష్టకరం. మిర్చి , పత్తి పండించిన రైతులకు ఈ సంవత్సరం మద్దతు ధర లభించక అపారంగా నష్టపోవడం జరిగింది. మార్కెట్లో మొక్కజొన్న ధర కూడా రోజురోజుకు తగ్గుతున్నది కావున కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధరకు మక్కలు కొనుగోలు చేయాలి. ధరలు



స్థిరంగా లేకపోవడం ప్రైవేట్ వ్యాపారస్తులు మార్కెట్లో సిండికేట్ గా దోపిడీ చేయడంతో రైతులు పెట్టుబడి కూడా పొందలేకపోతున్నారు, హార్టికల్చర్ రీసెర్చ్ సెంటర్ ఆయిల్ ఫామ్ రైతులకు కరువైన ప్రోత్సాహకం...ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతులకు ప్రోత్సాహకాలు అందిస్తామని చెప్పినా కాంగ్రెస్ ప్రభుత్వం నేటి బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం బాధాకరం. వేలాది ఎకరాలలో ఈరోజు రైతులు ఆయిల్ ఫామ్ ను సాగు చేస్తున్నారు, భవిష్యత్తులో ఈ పంటలను కాపాడుకోవడానికి, సాగు విస్తీర్ణాన్ని పెంచడానికి ప్రభుత్వం వెంటనే నిధులను కేటాయించాలి. హార్టికల్చర్ యూనివర్సిటీ కేంద్రానికి కేవలం స్వల్పకాలికంగానే నిధులు కేటాయించడం జరిగింది. జీతాలు నిర్వహణకు మాత్రమే ఈ నిధులు సరిపోతాయి . గత ప్రభుత్వంలో కొత్తగా మంజూరైన హార్టికల్చర్ రీసెర్చ్ కేంద్రాలకు ఈ ప్రభుత్వము పట్టించుకోవడం లేదు వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం లోని నల్లబెల్లిలో కొత్తగా మంజూరైన హార్టికల్చర్ (్రీసెర్చ్ సెంటర్ కు ఈ బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం దురదృష్టకరం స్థానిక శాసనసభ్యులు మంత్రులు కూడా ఈ విషయమై ఎలాంటి చొరవ చూపకపోవడం ఈ ప్రాంతా అభివృద్ధిని నిర్లక్ష్యం చేయడమే

## కమ్యూనిస్టు నేత వెంకన్న కన్నుమూత..

### వద్దిరాజు కిషన్ తో పాటు పలువురు నివాళి



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి మార్చి 22: మండల కేంద్రం ఇనుగుర్తి పట్టణ సిపిఎం కార్యదర్శి,మున్నూరు కాపు సంఘం ప్రధాన కార్యదర్శి,కార్మికులు,కర్షకుల పక్షాన కమ్యూనిస్టు నాయకునిగా నిరంతరం పోరాడే ప్రజా నాయకులు ఆవుల వెంకన్న(53)శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో హఠాత్తుగా కన్నుమూశారు.తాపీ మేస్త్రి గా పని చేస్తున్న వెంకన్న భవన నిర్మాణ కార్మికుల పక్షాన పలు సమస్యలపై పోరాటానికి నాయకత్వం వహించారు.ఎంతోమందికి తాపీ వృత్తిని నేర్పి ప్రయోజకులను చేశాడు.వెంకన్న ఆకస్మిత కన్నుమూతతో ఇనుగుర్తిలో విషాద ఛాయలు అలముకున్నాయి .ఆయనకు భార్య కుమారుడు కూతురు ఉన్నారు.వెంకన్న పార్థివదేహానికి గాయత్రి గ్రూప్ ఆఫ్ సంస్థల అధినేత వద్దిరాజు కిషన్,మాజీ ఎమ్మెల్సీ గండు సావిత్రమ్మ,పిఎసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న గౌడ్,పింగిలి శ్రీనివాస్,సిపిఎం తో పాటు పార్టీల నాయకులు, వివిధ గ్రామాల మున్నూరు కాపు సంఘం నాయకులు సందర్శించి నివాళు లర్పించారు.కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

## పర్వతగిరి రిజర్వాయర్ గురించి అసెంబ్లీలో చర్చించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



వర్ధన్నపేట, మార్చి 22 (తెలంగాణ పత్రిక)గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలలో చేసిన పాపాలను మోస్తూ వస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.పర్వతగిరి మండల కేంద్రంలో పెద్ద చెరువును రిజర్వాయర్ గా చేశారు. దానిమీద అవుక తౌవుకలు చేసి నాసిరకంగా పని చేసి 80 కోట్ల రూపాయల బిల్లు తీసుకున్నారు దీని మీద విజిలెన్స్ ఫిర్యాదు కి చేశామన్నారు. అది ఇంకా విచారణ లో ఉందన్నారు పర్వతగిరి రిజర్వాయర్ కింద ఆయకట్టు సుమారు 2500 నుంచి 3000 ఎకరాలు వరి పంట సాగులో ఉంది. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో దీని గుర్తించలేకపోగ భూమి అంతా అన్యాక్రాంతం అయ్యింది అన్నారు.మంత్రి దృష్టికి తీసుకు వెళ్తున్న వారు త్వరలోనే దీని పైన స్పందించి దర్యాప్తు ముమ్మరం చేయించి రైతులకు న్యాయం చేసి రిజర్వాయర్ ఆయకట్టును కాపాడాలని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కోరారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హెచ్ఐవి పై అవగాహనా కార్యక్రమం



గజ్వేల్ టౌన్, మార్చి 22,(తెలంగాణ పత్రిక):ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల గజ్వేల్ లో శనివారం రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా పోస్టర్ ప్రదర్శన, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అనిత అబ్రహం అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కమలా క్రిస్టియాన, రెడ్ రిబ్బన్ క్లబ్ కన్వీనర్ శ్రీలత, ఐక్యుఏసి కోఆర్డినేటర్ మహాలక్ష్మి, టిఎస్కెసి కోఆర్డినేటర్ ఉమారాణి, డాక్టర్ సునీత, డాక్టర్ జ్యోతి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## పులాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ మట్టా...

కల్లూరు, మార్చి 22 (తెలంగాణ పత్రిక)బీసీల చిరకాల వాంఛ విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంపుపై కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కల్లూరు పట్టణం, మండలం బీసీ సంఘాల ఆధ్వర్యంలో కల్లూరు పట్టణంలోని మార్కెట్ కమిటీ ప్రాంగణంలో పులాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో కల్లూరు పట్టణం, కల్లూరు మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఫెర్టిలైజర్ అండ్ ఫెస్టిసైడ్ షాపుల యజమానులు బిల్ బుక్ మేంటేన్ చేయాలి

### - మరిపెడ వ్యవసాయఅధికారి వీరాసింగ్

డోర్నకల్ మార్చి 22(తెలంగాణ పత్రిక)వచ్చే వానకాలం సీజన్ వరకు అన్ని ఫెర్టిలైజర్ అండ్ ఫెస్టిసైడ్ షాపుల యజమానులు బిల్ బుక్ మేంటేన్ చేయాలని, రైతులకు బిల్ తప్పనిసరిగా ఇవ్వాలని మరిపెడ ఏవో వీరాసింగ్ సూచించారు. శనివారం ఆయన మరిపెడ మండలంలోని గిరిపురం రైతు వేదికలో ఫెర్టిలైజర్ అండ్ ఫెస్టిసైడ్ దుకాణాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎల్లప్పుడు దుకాణ దారులు అందుబాటులో ఉండాలన్నారు. ఈ పాస్ తప్పనిసరిగా తీసుకోవాలని, నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పంటకు అనుగుణంగా ఫెస్టిసైడ్స్ ఇచ్చి వారికి వాటి గురించి వివరించాలన్నారు. మారుతున్న కాలానికి, భూ స్వరూపానికి అనుగుణంగా పంటలు, వాటికి వాడే



ఫెస్టిసైడ్లను తీసుకోవాలని సూచించారు. ఫెర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కాలం శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ఉప్పల కృష్ణ, జనరల్ సెక్రటరీ హరిష్, కోషాధికారి సురేందర్, జాయింట్ సెక్రటరీ ప్రసాద్, కార్యవర్గ సభ్యులు, ఫెర్టిలైజర్ యజమానులు పాల్గొన్నారు.

## ఘనంగా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం సురేష్ జన్మదిన వేడుకలు



నర్సంపేట మార్చి 22 (తెలంగాణ పత్రిక) నర్సంపేట నియోజకవర్గం నల్లబెల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం సురేష్ జన్మదిన వేడుకలను నర్సంపేట పట్టణంలో ఏర్పాటు చేయగా ముఖ్య అతిధిగా విచ్చేసిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ కేక్ కటింగ్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలుపడం జరిగింది..ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జాయింట్ సెక్రెటరీ మోడెం ఎల్లాగౌడ్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబి వంశీకృష్ణ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ములుకల మనీష్, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి దేశి సాయిపటేల్, తదితరులు పాల్గొన్నారు..


# అక్రమ అరెస్టులను ఖండించండి

### - అరెస్టుల తో ప్రశ్నించే గొంతులను ఆపలేరు-
### బిఆర్టియు వరంగల్ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు



నర్సంపేట మార్చి 22 (తెలంగాణ పత్రిక) 73 షెడ్యూల్ లలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో చేలో హైదరాబాద్ పిలుపు ఇవ్వడం జరిగింది. శనివారం రోజు ఉదయాన్నే పోలీసులు ఇండ్లల్లోకి వచ్చి బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, సీఐ టీయూ జిల్లా కార్యదర్శి అనంతగిరి రవి ఏఐటి యు సి జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ గుంపెల్లి మునీశ్వర్ అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తీసుకరావడాన్ని తీవ్రంగా ఖండించారు. వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో హక్కుల కోసం శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు తెలియజేస్తుంటే ప్రభుత్వం పోలీస్ వాళ్ళని ఉపయోగించి అక్రమ అరెస్టులు చేయడం దారుణమని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు అమలుకు సాధ్యం కానీ హా మీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని వాటి అమలుకు కార్మికులు ప్రశ్నిస్తుంటే సమాధానం చెప్పలేక నిర్బంధాన్ని ప్రయోగించి కార్మిక ఉద్యమాలను అణిచివేయాలని చూడడం రాష్ట్ర ప్రభుత్వ అవివేకమని తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు కార్మిక వర్గ పోరాటాలను అణిచివేస్తే ఏమి జరిగిందో గుర్తెరిగి పాలన చేయాలని హితువు పలికారు ఎన్ని ఉద్యమాలను అణిచివేయాలని ప్రభుత్వం చూస్తే అంత వ్యతిరేకత ప్రజల్లో వస్తదని అన్నారు.

## విద్యుత్ షాక్ తగిలి రైతు మృతి



వెల్దుర్తి, మార్చి 22, (తెలంగాణ పత్రిక):తన వ్యవసాయ పొలం వద్ద విద్యుత్ షాక్ తగిలి ఓ రైతు మృతి చెందిన సంఘటన వెల్దుర్తి మండలం మంగళపర్తిలో చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గద్దె దశరథ్(54) అనే రైతు శనివారం ఉదయం తన వ్యవసాయ పొలంవద్ద నీరు పెట్టడానికి వెళ్లి ప్రమాదవశాత్తు విద్యుత్ వైరు కాలుకు తగలడంతో విద్యుత్ షాక్ తో అక్కడికక్కడే మృతి చెందాడు. బాదితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని తూప్రాన్ ప్రభుత్వ మార్చురికి తరలించారు. మృతుడికి భార్య రుక్కమ్మ, కుమారుడు, కుమార్తె ఉన్నట్లు తెలిపారు.

## మావోయిస్టుల పై జరుగుతున్న వరస ఎన్కౌంటర్లు ఖండిస్తున్నాం.: సిపిఎం

కొత్తగూడెం టౌన్ మార్చి 22(తెలంగాణ పత్రిక)కేంద్ర ప్రభుత్వం సహజ వనరుల దోపిడీ కోసమే మావోయిస్టుల పై ఎన్కౌంటర్లు జరుపుతుందని,మావోయిస్టులపై జరుగుతున్న వరస ఎన్కౌంటర్లు చేయడం ద్వారా సమాజంలో మార్పులు తీసుకురాలేరని సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు విమర్శించారు, సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఎన్ కౌంటర్లను తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు, కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా 2026 మార్చి 31 నాటికి మావోయిస్టులను లేకుండా చేస్తామని ప్రకటించడం సిగ్గుచేటు అన్నారు, సమాజ మార్పు కి పాటు పడాల్సిన ప్రభుత్వం, వ్యక్తులను హత్య చేయడం ద్వారా ఉద్యమాలను ఆపుతామని భ్రమిస్తున్నారని అన్నారు, ఆదివాసి గిరిజన ప్రాంతాల అభివృద్ధిపై చిత్తశుద్ధి లేని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అడవిలో ఉన్న బొగ్గు ఇనుము ఇతర సహజ వనరుల దోపిడీకి అడ్డుగా ఉన్నారని ఆదివాసీలను అడవి నుంచి తొలగించడం కోసం ఈ చర్యలకు పాల్పడుతున్నారన్నారు, ఈ ఎన్కౌంటర్లు ప్రారంభమైన తర్వాతే చత్తీస్గఢ్ అటవీ ప్రాంతంలో లక్షల చెట్లను దోపిడి దారులు నరికెశారన్నారు ,దేశవ్యాప్తంగా కార్మిక ,కర్షక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపి ప్రభుత్వం పట్ల ప్రజల్లో వస్తున్నటువంటి అసంతృప్తిని దారి మళ్ళించడం కోసం ఈ చర్యలు చేపడుతున్నారన్నారు, అడవిని నమ్ముకుని బతుకుతున్న ఆదివాసీలను మావోయిస్టుల పేరుతో అనేక చిత్ర హింసలకు గురిచేస్తూ బిజెపి ప్రభుత్వం దారుణమైన అకృత్యాలకు, హత్యలకు పాల్పడుతుందని ఆయన విమర్శించారు , ఆదివాసి ప్రాంతాల్లో ఆదివాసులకు భూములు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాల్సినటువంటి ప్రభుత్వం వారిని పట్టించుకోకుండా, అడవి నుండి




వారిని వెళ్లగొట్టే కుట్రలు చేస్తుందని అన్నారు, దేశవ్యాప్తంగానే బిజెపి ప్రభుత్వ విధానాల పట్ల వాస్తవాలు వెల్లడిస్తున్న సంస్థలు ,వ్యక్తులు జర్నలిస్టులపై, రచయితలపై హత్యాకాండ కొనసాగిస్తుందని విమర్శించారు,, బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్ల దోపిడీ తీవ్రంగా పెరిగిందని ఆ దోపిడీ శక్తులకు అండగా ఉన్న బిజెపి చూపు ఇప్పుడు అడవిలో ఉండే సహజ వనరులపై పడిందన్నారు,దోపిడీ ఉన్నంతవరకు ప్రజలకు ఇబ్బందులు బాధలు ఉన్నంతవరకు విప్లవాలు వస్తూనే ఉంటాయని వ్యక్తులను హతమార్చినంత మాత్రాన విప్లవ ఉద్యమాలను ఆపలేరని ఆయన తెలిపారు, ఇప్పటికే కార్మికులు రైతులు, విద్యార్థులు ,యువకులు దేశంలో అనేక ఉద్యమాలను నిర్వహిస్తున్నారని అన్నారు,వెంటనే కేంద్ర ప్రభుత్వం చేపట్టిన మావోయిస్టుల హత్యాకాండను నిలిపివేయాలని సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది.

## ఎంఆర్ఆర్ యువసేన ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్

కుకునూరుపల్లి, మార్చి 22,(తెలంగాణ పత్రిక):మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు జన్మదినంను పురస్కరించుకొని ఎంఆర్ఆర్ యువసేన ఆధ్వర్యంలో గజ్వేల్ నియోజకవర్గంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం టాలెంట్ టెస్ట్ లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కుకునూరుపల్లి మండంలోని విద్యార్థులు ప్రథమ, ద్వితీయ బహుమతులకు ఎంపిక అయినట్టు ఎంఆర్ఆర్ యువసేన అధ్యక్షులు, బీజేపీ సీనియర్ నాయకులు సదానంద గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన అన్ని పాఠశాలల ఉపాధ్యాయులకు, నిర్వహణకు తోడ్పాటునందించిన బీజేపీ మండల అధ్యక్షులు సంపత్ రెడ్డి, నాయకులు బోనాల రాజు, ఆనంద్, పెద్ది రమేష్ లకు సదానంద గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పరీక్ష పోటిల్లో పాల్గొన్న వారికి మెమెంటోలతో సత్కరించనున్నట్లు ఆయన తెలిపారు.



# కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతు సంక్షేమానికి పెద్దపీట

## కొత్వాల నాయకత్వంలో రేవంత్ రెడ్డి, భట్టి, తుమ్మల, పొంగులేటి ల ఫ్లెక్సీకి పాలాభిషేకం

కొత్తగూడెం ఆర్ సి మార్చి 2 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అనీ, రాష్ట్రంలోని రైతుల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నదని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్,మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు. అన్నారు. ఇటీవల తెలంగాణా ప్రభుత్వం అసెంబ్లీలో 305000 రూపాయల వ్యయంతో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో రైతాంగానికి పెద్దపీటలి వేయడాన్ని హర్షిస్తూ శనివారం పాల్వంచ మండలం జగన్నాధపురం లో రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలు సంబురాలు. నిర్వహించారు. ఈ బడ్జెట్ లో వ్యవసాయానికి 24439 కోట్లు, నీటిపారుదలకు 23373 కోట్లు, రైతుభరోసాకు 18000 కోట్లు కేటాయించడంలి పట్ల,పాల్వంచ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొత్వాల నాయకత్వంలో, రైతులు,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలి ల, ఫ్లెక్సీకి పాలాభిషేకం, చేశారు. ఈ సందర్భంగా,కొత్వాల, మాట్లాడుతూ రైతుల శ్రేయస్సుకై కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి వున్నదని, రెండు లక్షలు ఒకే దఫా రుణమాఫీ, రైతులు పండించిన సన్న బియ్యానికి 500 రూపాయల బోనస్, ఎకరానికి 12 వేల రైతు భరోసా, రైతు భీమా వంటి పథకాలులి చేపట్టిందన్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న రైతు సంక్షేమ పథకాలకు రాష్ట్ర రైతాంగం హర్షాతిరేకాలు వ్యక్తం. చేస్తున్నారని,కొత్వాల, తెలిపారు. ఈ కార్యక్రమంలో, మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మాలోత్ నందా నాయక్, ఆర్ టి ఏ, మెంబెర్ బాదార్ల జోషి కుమార్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు కోండం పుల్లయ్య, బండపల్లి వెంకటనారాయణ, బానోత్ బాలాజీ, కాపర్తి వెంకటాచారి, దార చిరంజీవి, వుండేటి శాంతివర్ధన్, డిష్ నాగేశ్వరరావు, జాటోత్ లక్ష్మణ్, చిన్న రాములు, ధర్మపురి ప్రసాద్, బానోత్ కుమార్, జై.ప్రసాద్, మాలు భరత్, ఎం, వీరభద్రం, తోట రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

### క్షవురవృత్తి చేస్తున్న ఇతర కులాల వారి

# షాప్‌ల పర్మిషన్ రద్దు చేయాలి

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 22మార్చ్ ( తెలంగాణ పత్రిక) ఈరోజు చుంచుపల్లి మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో విద్యానగర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు విషయం–= విద్యానగర్ పంచాయతీ పరిధిలో జనాభాకు మించి సెలూన్ షాపులు ఏర్పాటు చేసాము కానీ ఈ మధ్యలో ఇతర కులస్తులు క్షవురా వృత్తి ని బ్యూటీ పార్లర్ పేరుతో కబ్జా చేస్తున్నారని ఇప్పటికే ఉన్నటువంటి నాయి బ్రాహ్మణ వృత్తిదారులకు పూట గడవని పరిస్థితులు దాపురించాయని ఒకవైపు కరోనా తర్వాత మారినటువంటి ప్రపంచ సరళీకరణ విధానంలో భాగంగా వచ్చినటువంటి నూతన పరికరాల మూలంగా ఎవరి క్షవరం వారే చేసుకున్న పరిస్థితులు దాపరించాయి ఇదే క్రమంలో ఇతర రాష్ట్రాల నుంచి కొందరు స్వార్థపరులు పెట్టుబడులు పెడుతూ వారికి భోజనం వసతులు కల్పిస్తూ జీతాలు ఇస్తూ తక్కువ ధరలకే క్షవురా వృత్తిని చేపిస్తూ స్థానికంగా ఉన్న నాయి బ్రాహ్మణుల కొట్టగొడుతున్నారు ఈ సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయిన అనేకమార్లు ఈ కులవృత్తిని మా నాయి బ్రాహ్మణ కులస్తులకే పేటెంట్ చట్టం చేయాలని విన్నవించాం అయినప్పటికీ ఈ కొత్తగూడెం ప్రాంతంలో ఇతర ప్రాంతాల నుంచి



వచ్చి కార్పొరేట్ సెలూన్ ఏర్పాటు చేస్తూ న్నా పర్మిషన్ ని రద్దు చేయాలని స్థానిక విద్యానగర్ పంచాయతీ కార్యాలయంలో దరఖాస్తు చేసినారు ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ మండల సెక్రెటరి వాసిరెడ్డి మురళి చుంచుపల్లి కడియాల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి మందల కనకరాజ్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్కురిమెల్ల శంకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి తూముల సదానందం సీనియర్ నాయకులు కురిమెల్ల దుర్గయ్య మాదాసు పరుశురాం కురుమేల్ల రవికుమార్ కడియాల లాలయ్య అన్నందాస్ రవి కురిమిళ్ళ రాజ్ కుమార్ పాల్గొన్నారు

## పోరాట ఫలితం..అసెంబ్లీ ఆమోదం..

## మందకృష్ణ చిత్రపటానికి క్షీరాభిషేకం.. ఎమ్మార్పీఎస్



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు మార్చి 22: 30 ఏండ్లుగా మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ చేసిన పోరాట ఫలితమే అసెంబ్లీలో వర్గీకరణ బిల్లు ఆమోదం పొందిందని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు గుండెపాక ఉప్పలయ్య,ముఖ్య సలహాదారు కడారి ఐలయ్య జెల్ల వెంకటేష్ అన్నారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తూల్ల వెంకన్న నేతృత్వంలో ఎస్సీ, ఎస్సీ ఉపకులాల నాయకులు కార్యకర్తలు ఉద్యమ సూర్యుడు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ చిత్రపటానికి స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం పాలాభిషేకం చేశారు. డప్పుల దరువులో పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అంతకు ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమంలో ఎంతోమంది ప్రాణాలు కోల్పోయినప్పటికీ గత ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. ఈ మధ్య తలపెట్టిన లక్ష డబ్బులు కార్యక్రమానికి ముందు వర్గీకరణ బిల్లు శాసనసభలో ఆమోదించారన్నారు. కార్యక్రమంలో బైండ్ల సంఘం రాష్ట్ర నేత జిలకర యాలాద్రి, మా తంగి హరీష్,జెల్ల మురళి, హెచ్. అశోక్, సోమనర్సయ్య,గాదె కృష్ణ, హెచ్. మల్లేష్, హెచ్. రవి,యాకయ్య,వేణు,వివేక్, ఎల్లయ్య, వెంకటయ్య,హెచ్. రామస్వామి,రంగస్వామి,జెల్ల అశోక్,రాజు,డప్పు కళాకారులు రాములు, సుభాన్,శివయ్య,ఉప్పలయ్య, రాంబాబు,శ్రీకాంత్, శ్రీపాల్, నితిన్,హెచ్. సమ్మయ్య, మహేష్,రాంబాబు,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెట్టాలి

## ఒక్కరోజు దీక్ష కార్యక్రమాన్ని చేపట్టిన గౌడ సంఘాల నాయకులు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక ) మార్చి 22:జనగాం జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో బహుజన చక్రవర్తి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న పేరును జనగాం జిల్లాకు పెట్టాలని గౌడ సంఘాల ఆధ్వర్యంలో ఒకరోజు దీక్ష కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న మోకు దెబ్బ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కె వీరస్వామి గౌడ్ మాట్లాడుతూ జనగాం జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలని, ఈ ప్రాంతంలో పాపన్న ఏలిన కోటలను టూరిజంగా ప్రకటించాలని, ట్యాంక్బండ్పై సర్వాయి పాపన్న విగ్రహాన్ని నెలకొల్పాలని, గీత కార్మికులకు బడ్జెట్లో 1000 కోట్లు ఏర్పాటు చేయాలి, గీత కార్మికుల ఎక్స్‌గ్రేషియా 10 లక్షలు పెంచాలని, గీతా కార్మికు లకు పెండింగ్ లో ఉన్న ఎక్స్‌గ్రేషియా వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. జనగాం జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెట్టేంత వరకు విశ్రమించేదే లేదని ఆయన హెచ్చరించారు.

## రాజీవ్ యువ వికాస పథకం లబ్ధిదారులకు బ్యాంకు షూరిటీ లేకుండా నేరుగా రుణం మంజూరు చేయాలి

### ఎస్సీ కార్పొరేషన్ మధ్య దళారుల ప్రమేయం లేకుండా చూడాలని బొమ్మెర శ్రీనివాస్ డిమాండ్

కొత్తగూడెం ఆర్సి మార్చి 2 (తెలంగాణ పత్రిక ) కొత్తగూడెం:–రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకం నిరుద్యోగులకు,నిరుపేదలకు చేయూత ఇవ్వాలని అన్నారు. షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ కొత్తగూడెం సింగరేణి ఏరియా హాస్పిటల్ సెంటర్ నుండి శనివారం పత్రిక ప్రకటన విడుదల చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజివ్ యువ వికాస పథకం నిరుద్యోగులను,నిరుపేదలను ఆదరించే విధంగా ఉండాలని కోరారు.ఎటువంటి బ్యాంకు షూరిటీ లేకుండా లబ్ధిదారులకు నేరుగా రుణం మంజూరి చేసే విధంగా ప్రభుత్వం ప్రణాళికలు చేయాలని కోరారు.ఎస్సీ కార్పొరేషన్ మధ్య దళారుల ప్రమేయం లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రోడ్డు వెంట చెప్పుల రిపేరు చేసుకొని కుటుంబ పోషణ గడిపే కుటుంబాలకు ఇచ్చే యూనిట్స్ మొదటి ప్రాధాన్యత కల్పించి ఆదుకోవాలని తెలియజేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలను మధ్య దళారుల వల్ల లబ్ధిదారులు నష్టపోకుండా అధికారులు ముందు చూపుతో చర్యలు చేపట్టాలని కోరారు



# పాపపు సొమ్ముతో వందల కోట్లు దండుకున్న దగుల్బాజీ ప్రతాప రెడ్డి

**- నర్సారెడ్డి చేతిలో చిత్తుగా ఓడిన నీకు ఇంకా బుద్ధి రాలేదు-రాజకీయాల్లోవందకు పైగా ఎకరాలు కోల్పోయిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి- నర్సారెడ్డిని విమర్శించే నైతికత నీకెక్కడిది- తీవ్ర విమర్శలు చేసిన కాంగ్రెస్ నాయకులు**



గజ్వేల్ ప్రతినిధి, మార్చి 22,(తెలంగాణ పత్రిక):పేదల పాపపు సొమ్ముతో వందల కోట్లు సంపాదించిన ప్రతాపరెడ్డి తన ఆస్తులు కాపాడుకునేందుకే కేసీఆర్,హరీష్ రావులకు చెంచాగా మారి,గులాంగిరి చేస్తున్నట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, కుకునూర్పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు.

శనివారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి చేపట్టిన పోరుబాటతో కెసిఆర్,హరీష్ రావుల అక్రమాలు బయట పడుతుండడంతో జీర్ణించుకోలేక పోతుండగా,నర్సారెడ్డి చేతిలో చిత్తుగా ఓడిన నీకు సిగ్గు రాలేదని విమర్శించారు.ముఖ్యంగా టిడిపి ప్రభుత్వ హయాంలో అప్పటి ఎమ్మెల్యేలను మద్యం మత్తులో ముంచి నిలువునా దోపిడీ చేయగా, నీ బోరు బండ్ల వ్యవహారం,రియల్ ఎస్టేట్ దోపిడి,అక్రమ రిజిస్ట్రేషన్లు, కబ్జాలను గజ్వేల్ ప్రజలు ఇంకా మర్చిపోలేదన్నారు.అయితే నర్సారెడ్డి రాజకీయ ప్రవేశంతో వందకు పైగా ఉన్న పచ్చటి పంట పొలాలను కోల్పోగా,ఆయనను విమర్శించే నైతిక హక్కు నీకు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.నీ రాజకీయ స్వార్థం,కుట్రలకు నర్సారెడ్డి బలి కాగా,బిఆర్ఎస్ ద్వారా వచ్చిన రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ పదవిని తృణప్రాయంగా వదిలినట్లు స్పష్టం చేశారు.నాటి నుండి నేటి వరకు నమ్మిన వారిని నట్టేట ముంచడం నీకు వెన్నతో పెట్టిన విద్య కాగా, ఆర్డిసి చైర్మన్ పదవితో ప్రతినెల వచ్చే రూ 3 లక్షల జీతభత్యాలు, ఇతర అలవెన్సులు వదులుకున్నది నిజం కాదా? అని నిలదీశారు. అంతేకాకుండా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టగానే తమ పార్టీలోకి ఫిరాయించేందుకు నువ్వు చేసిన ప్రయత్నాలు బెడిసి కొట్టడంతో ఇక కేసీఆర్,హరీష్ దొరల చేతుల్లో బందీగా, కీలుబొమ్మగా మారినట్లు ఆరోపించారు.మల్లన్న సాగర్ నిర్వాసితులను నిండా ముంచిన పాపపు సొమ్ముతో వందల కోట్లు సంపాదించగా, వారి ఉసురు తగిలి మాడి మసైపోక తప్పదని హెచ్చరించారు.అంతేకాకుండా మల్లన్న సాగర్, కొండపోచమ్మ రిజర్వాయర్ లో భూములు కోల్పోయిన బాధితులు నిన్ను,నీ తాబేదార్ కేసీఆర్ ను త్వరలోనే తన్ని తరిమేయడం ఖాయమని జోస్యం చెప్పారు.

ముఖ్యంగా నిర్వాసితులకు అరచేతిలో వైకుంఠం చూపి నిండా ముంచిన కేసీఆర్,హరీష్ రావులు వారి పక్షాన పోరాటం చేయాలని,వారి సమస్యలను అసెంబ్లీలో లేవనెత్తాలని, కేసీఆర్ ఫాంహౌజ్ వీడాలనే డిమాండ్ తోనే మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి పోరుబాట పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు.గజ్వేల్ నియోజకవర్గంతో సంబంధంలేని కేసీఆర్,హరీష్ రావుల విష కౌగిలిలో బందీ ఆయి నీతిమాలిన రాజకీయాలు చేస్తావో!? లేకుంటే సర్వం కోల్పోయిన అమాయక గజ్వేల్ ప్రజల కోసం పోరాటం చేస్తావో! నువ్వే తేల్చుకోవాలని హితవు పలికారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని పద్ధతి మార్చుకో,లేనిపక్షంలో నిర్వాసిత గ్రామాల ప్రజలతో కలిసి చలో బూరుగుపల్లి,చలో సిద్దిపేట,చలో ఎర్రవల్లి కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుఖేందర్ రెడ్డి,ఏఎంసి డైరెక్టర్ కరుణాకర్ రెడ్డి,డాక్టర్ వహీద్, గుంటుకు శ్రీను, అమరేందర్, ఉడెం శ్రీనివాస్ రెడ్డి,జంగం రమేష్ గౌడ్,గాడిపల్లి శ్రీను,నేత నాగరాజ్,బాలు,అరుణ్,శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

### కేసీఆర్ కు మరోసారి అధికారమిస్తే

# పంచభూతాలను దోచేసేవారు

**- రాష్ట్ర ప్రజలు విజ్ఞులు అందుకే వారికి తగిన బుద్ధి చెప్పారు- కేసీఆర్, హరీష్ రావుల అవినీతి, అక్రమాలపైనే నా పోరాటం - కేసీఆర్ ను బర్తరఫ్ చేయాలని గవర్నర్ కు వినతి పత్రం అందజేస్తాం- కేసీఆర్ పై ఘాటు వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి**



గజ్వేల్ ప్రతినిధి, మార్చి22,(తెలంగాణ పత్రిక): రాష్ట్రంలో ఇసుక, మట్టి, నీటిని దోపిడీ చేసిన కేసీఆర్ కుటుంబం మరోసారి రాష్ట్రంలో అధికారం చేపడితే పంచభూతాలను కూడా దోచేసేవారని డీసీసీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ పోరుబాట పాదయాత్రలో భాగంగా శనివారం గౌరారంలో నిర్వహించిన పాదయాత్రలో ఆయన ప్రసంగించారు. కేసీఆర్ ను బర్తరఫ్ చేయాలని ఇప్పటికే కోర్టులో కొందరు ప్రజా ప్రయోజన వాజ్యం వేయగా, భయంతోనే ఆయన అసెంబ్లీకి వచ్చి వెళ్లినట్లు నర్సారెడ్డి ఎద్దేవా చేశారు. గజ్వేల్ ప్రజల సమస్యలు పరిష్కరించకుండా ఎమ్మెల్యేగా జీతభత్యాలు పొందడం భావ్యం కాదని విమర్శించారు. కేసీఆర్ కుటుంబ అవినీతి, అక్రమాలపైనే తన పోరాటం కాగా, నమ్మించి నట్టేట ముంచిన కేసీఆర్ ను నిర్వాసిత గ్రామాల ప్రజలు నిలదీయాలని కోరారు. అంతేకాకుండా మల్లన్న సాగర్, కొండ పోచమ్మ రిజర్వాయర్ల నిర్మాణంతో సర్వం కోల్పోయి అనాథలుగా మారిన బాధితులను ఆదుకోవాల్సిన కేసీఆర్ ఫా%శీ%హౌజ్కే పరిమితం కావడం దురదృష్టకరం అని, సీఎం రేవంత్ రెడ్డికి, మాజీ మంత్రి హరీష్ రావు లేఖ రాయడం కాకుండా దమ్ముంటే అసెంబ్లీలో నిర్వాసిత గ్రామాల ప్రజల ఇబ్బందులు, సమస్యలను లేవనెత్తాలని డిమాండ్ చేశారు. అయితే అవినీతి, అక్రమాలు బయటపడతాయనే భయంతో ఆ అంశాన్ని పట్టించుకోవడంలేదని విమర్శించారు. చైతన్యం కలిగిన గజ్వేల్ ప్రజలు ఇక్కడి దొరలను తరిమేయగా, మళ్లీ గడీల రాజ్యం తెచ్చేందుకు ఇక్కడి కొందరు నేతలు కేసీఆర్ కుటుంబానికి తాబేదార్లుగా మారినట్లు ఆరోపించారు. ముఖ్యంగా గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో లక్షకు పైగా జీవోలు మాయం కాగా, వాటిపై కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే దర్యాప్తు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అధికార దుర్వినియోగానికి పాల్పడిన కేసీఆర్ సర్కార్ అన్ని శాఖల్లోనూ అక్రమాలకు పాల్పడగా, ఇప్పుడిప్పుడే ఒక్కొక్కటిగా బయటపడుతున్నట్లు చెప్పారు. కేసీఆర్ లో మార్పు తేవాలని, గజ్వేల్ ప్రజల ఇబ్బందులు పరిష్కరించే క్రమంలో ప్రభుత్వం నుండి నిధులు సాధించాలని, గజ్వేల్ ప్రజలను పట్టించుకోని కేసీఆర్ ను గవర్నర్ బర్తరఫ్ చేయాలని డిమాండ్ తో పోరుబాట పాదయాత్ర చేపట్టి సోమవారం రాష్ట్ర గవర్నర్ కు వినతి పత్రం అందించనున్నట్లు నర్సా రెడ్డి వివరించారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు.. పాల్గొన్న నాయకులు..



జహీరాబాద్ ప్రతినిధి, మార్చి 22, (తెలంగాణ పత్రిక):జహీరాబాద్ పట్టణంలోని ఫ్రెండ్స్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం జహీరాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు నిర్వహించారు.

ఈ కార్యక్రమం లో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కార్, ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ, తెలంగాణ సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, మహ్మద్ తన్వీర్ మాజీ టిజిఐడిసి చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ముస్లిం సోదరులు కలిసి పాల్గొన్నారు. పండ్లు ఫలహారాలు తినిపించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు నియోజకవర్గ ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ మైనార్టీ సోదరులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా, నియోజకవర్గ, మండలాల నాయకులు, మాజీ యంపిపిలు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ మున్సిపల్ చైర్మన్ లు, మాజీ యంపిటిసిలు, మాజీ సర్పంచ్ లు, మాజీ కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు.

# రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలి:సిపిఎం



పాలకుర్తి,మార్చి22(తెలంగాణ పత్రిక):అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు అన్ని రకాల పెన్షన్స్. ఇళ్ల స్థలాలు ఇండ్లు ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం పాలకుర్తి మండలం లోని ఈరవెన్ను గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే ముందు 6 గ్యారంటీల అమలు పేరుతో అధికారంలోకి వచ్చిందని తెలిపారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం పేదలకు రేషన్ కార్డ్స్ పెన్షన్స్ ఇళ్ల స్థలాలు ఇవ్వకపోవడంతో పేదలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారనిలి. ప్రజా సమస్యలు పట్టించుకోకపోవడం వల్లనే టిఆర్ఎస్ను ఓడించి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారమిచ్చి 16 నెలలు గడిచినప్పటికీ పేదలకు ఇచ్చిన ముఖ్యమైన వాగ్దానాలు అతి గతి లేకుండా పోయిందన్నారు. సర్వే బృందానికి చాలా విషయాలు ప్రజలు తీసుకొచ్చారని 500 రూపాయల గ్యాస్ డబ్బులు పడటం లేదని. రైతుబంధు డబ్బులు పూర్తిగా అమలు కాలేదని. ప్రతి సంక్షేమ పథకానికి అర్హతగా గుర్తించి రేషన్ కార్డులు ఇప్పటికీ ఇవ్వకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారులి. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు ఏదునూరి మదార్, గ్రామ నాయకులు కొనుకటి బుచ్చయ్య, కొంతం నాగరాజు, మహేందర్, పారిజాత తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న మట్టా దయానంద్

# ఘనంగా స్వాగతం పలికిన ముస్లిం సోదరులు

తల్లాడ, మార్చి 22 (తెలంగాణ పత్రిక) తల్లాడ మండలం పాత పినపాక గ్రామంలో మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ కుమార్ పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ మాట్లాడుతూ ఈ రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు మరియు సోదరీమణులు ఉపవాసాలు ఉండి నిరంతరం ఐదు పూట్ల నమాజ్ చేస్తూ ఆ అల్లాను స్మరించుకుంటూ ఉండటం చాలా గొప్ప విషయం అన్నారు. ఈ సందర్భంగా పాత పినపాక ముస్లిం పెద్దలు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ని శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ



మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు పాత పినపాక గ్రామస్తులు, ముస్లిం సోదరులు సోదరీమణులు పాల్గొన్నారు.

## సింగరేణి ట్రైన్ లో చైర్ కార్ భోగి తోపాటు

# అదనపు బోగీలు ఏర్పాటు చేయాలి

- జర్నలిస్టులకు రైల్వే పాసులు, 60 దాటిన సీనియర్ సిటిజన్స్ కు రిజర్వేషన్ ఇవ్వాలి-
సౌత్ సెంట్రల్ రైల్వే డి ఆర్ యు సి సి మెంబర్ వై .శ్రీనివాస్ రెడ్డి-ఏరియా ఆఫీసర్ మీనాను కలిసి వినతి పత్రం అందించి సమస్యలను వివరించిన శ్రీనివాస్ రెడ్డి



కొత్తగూడెం ఆర్సి మార్చి 22 తెలంగాణ పత్రిక :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం నుండి బలార్షా వరకు 11 గంటలపాటుసుదీర్ఘ ప్రయాణం సాగిస్తున్న సింగరేణి రైలు లో ప్రయాణికులు, వృద్ధులు, వయసు పైబడిన వారు అనారోగ్యంతో ఉన్నవారు చాలా ఇబ్బందులు పడుతున్నారని వీరికి ప్రయాణ సౌకర్యం కోసం తక్షణమే చైర్ కార్ బోగీని ఏర్పాటు చేయాలని, అదేవిధంగా గతంలో మాదిరిగానే సింగరేణి ట్రైన్ కు మరో 4 బోగీలు ఏర్పాటు చేసి ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలని,సౌత్ సెంట్రల్ రైల్వే డి ఆర్ యు సి సి మెంబర్ వై. శ్రీనివాస్ రెడ్డి ఏరియా ఆఫీసర్ మీనా ను కలిసి వినతి పత్రం అందజేశారు. అట్లాగే ప్రయాణికుల సౌకర్యం కోసం గతంలో బందు పెట్టిన కొత్తగూడెం డోర్నకల్ ప్యాసింజర్ రైలును తక్షణమే ప్రవేశపెట్టి నడపాలనికోరారు, సమాజ హితం కోసం వార్తలు రాస్తూ ప్రజలకు, ప్రభుత్వాలకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందవేస్తూ చాలీచాలని జీతాలతో నాన్న ఇబ్బందులు పడుతున్న జర్నలిస్టులకు రైళ్లలో ప్రయాణం చేయడానికి పాసులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు, 60 సంవత్సరాలు దాటిన సీనియర్ సిటిజన్స్ కు గతంలో మాదిరిగా రైల్వే టికెట్స్ రిజర్వేషన్ సబ్సిడీ సౌకర్యం కల్పించాలని కోరారు. నత్త నడకగా సాగుతున్న రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు మంచి సౌకర్యాలు కల్పించాలని శ్రీనివాస్ రెడ్డి రైల్వే అధికారులకు విజ్ఞప్తి చేశారు. ,సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ సికింద్రాబాద్ రైల్వే నిలయానికి వినతి పత్రాన్ని మెయిల్ ద్వారా పోస్ట్ చేశారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలతో సత్కరించి అభినందనలు తెలిపిన సింగరేణి అధికారులు



కొత్తగూడెం టౌన్ మార్చి 22( తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐ.ఏ.యస్.ని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సంచాలకులు (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ, కె. వెంకటేశ్వర్లు, సంచాలకులు (ప్రాజెక్టు అండ్ ప్లానింగ్) (పరిపాలన, సిబ్బంది అండ్ సంక్షేమం) యన్. రాధాకృష్ణ, జనరల్ మేనేజర్ (ఎస్టేట్స్) మర్యాద పూర్వకంగా కలిసి, పూలమొక్కతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ బి. రోహిత్ రాజ్ ఐ.పి.యస్. ని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సంచాలకులు (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ, కె. వెంకటేశ్వర్లు, సంచాలకులు (ప్రాజెక్టు అండ్ ప్లానింగ్) అండ్ (పరిపాలన, సిబ్బంది మరియు సంక్షేమం) చందా లక్ష్మినారాయణ, జనరల్ మేనేజర్ (సెక్యూరిటీ) యన్. రాధాకృష్ణ, జనరల్ మేనేజర్ (ఎస్టేట్స్) మర్యాద పూర్వకంగా కలిసి, పూలబొకే, మరియు శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో జె. వేణుమాధవ్, ఎస్వో టూ జి.యం.(సెక్యూరిటీ), బి. తౌరియా, జూనియర్ ఎస్టేట్ అధికారి, మరియు డి. నారాయణరెడ్డి, జూనియర్ ఇన్ స్పెక్టర్, కార్పొరేట్ పాల్గొన్నారు.

# స్థిరాస్తి వ్యాపారుల ఇష్టారాజ్యం



సిరిసిల్ల:గొలుసుకట్టు చెరువులను కలిపే కాల్వలు కబ్జాలతో కనుమరుగైపోతున్నాయి. దీంతో చెరువుల్లోకి వెళ్లాల్సిన వరద కాలనీలను ముంచెత్తుతుంది. నీటి నిర్వహణ సక్రమంగా లేకపోవడం, అభివృద్ధి పేరుతో ఆక్రమణలు పెరిగి వాటిపైన నిర్మాణాలు వెలుస్తుండటం పర్యావరణ సమతుల్యతకు ప్రమాదకరంగా పరిణమిస్తోంది. జిల్లాలో ముఖ్యంగా సిరిసిల్ల, వేము లవాడ రెండు పురపాలక సంఘాల పరిధిలో ఈ కాల్వల ఆక్రమణలు ఎక్కువగా ఉన్నాయి. వీటిలో మట్టి నింపి ఏకంగా ప్లాట్లుగా చేసి విక్రయించేశారు. ఈ ఆక్రమణలు అధికారుల కళ్లెదుటే జరుగుతున్నా స్థలాల పరిశీలన, హద్దుల నిర్ణయం, ఆక్రమణల తొలగింపు వంటి చర్యలేవీ ఉండటం లేదు. గృహాలకు, వాటి పరిసర ప్రాంతాలు వరద ముంపునకు గురైతే మాత్రం పురపాలిక, రెవెన్యూ, నీటిపారుదల, పోలీసుశాఖ అధికారులు ఆ సమయంలో హడావుడి చేస్తున్నారు. తర్వాత అటువైపు కన్నెత్తి చూడటం లేదు. వీరి మధ్య సమన్వయ లోపంతో అక్రమార్కులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. సిరిసిల్ల, వేములవాడ పట్టణాలు రోజు రోజుకు విస్తరిస్తున్నాయి. ఒకప్పుడు ఈ రెండు పట్టణాల చుట్టూ పదుల సంఖ్యలో చెరువులు, కుంటలు ఉండేవి. కాల్వల కబ్జాలతో వాటి నామ రూపాల్లేకుండా పోయాయి. వేములవాడ గ్రామీణ మండలం మల్లారంలో మూలవాగు చెక్డ్యాం నుంచి వచ్చే వరద కాల్వ గుడిచెరువులోకి చేరుతుంది. దీని పొడవునా ఆక్రమించారు. పంట పొలాలు ఉన్న చోట నీరు వాటి మీదుగా ప్రవహిస్తుంది. పట్టణంలోకి వచ్చేసరికి వరదతో లోతట్టు ప్రాంతాలైన ఓల్డ్ అర్బన్ కాలనీ పరిసర ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయి. మరోవైపు మర్రిపల్లి, నాగయ్యపల్లి, గొర్లకుంట చెరువు, కోనాయపల్లిలోని కొత్తచెరువుల నుంచి వచ్చే వరద కాల్వ గుడిచెరువులో కలుస్తుంది. ఇక్కడ సబ్స్టేషన్ సమీపంలో వరద కాల్వలను కప్పేసి ప్లాట్లుగా చేశారు. బైపాస్ నిర్మాణ సమయంలో వరద కాల్వ ఉన్నట్లు ఆర్అండ్బీ అధికారులు గుర్తించలేదు. వరదలకు సబ్స్టేషన్తోపాటు రెండోబైపాస్ రహదారి ముంపునకు గురవుతుంది. పట్టణ శివారు కాలనీల్లోకి నీరు చేరుతుంది. ఇక్కడ వరద ముంపు పరిస్థితులపై నీటిపారుదలశాఖ అధికారులు పరిశీలించి కాల్వతోపాటు వంతెన నిర్మాణాలు చేపట్టాలని ఉన్నతాధికారులకు నివేదికలు పంపారు.

# ప్రజల సేవ కోసమే...

## శ్రీ పోట్రు లక్ష్మయ్య మెమోరియల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్

### ట్రస్ట్ వ్యవస్థాపకులు, చైర్మన్ పోట్రు ప్రవీణ్..



కల్లూరు మార్చి 22 (తెలంగాణ పత్రిక) దాతృత్వం అనేది ఎవరో అడిగారనో లేక ఎవరో చెప్పారనో కలిగేది కాదు.స్వతహాగా వ్యక్తి స్వభావాన్ని బట్టి వ్యక్తిత్వంతో వచ్చేది. ఎదుటివారి అవసరత, ఆపదలను బట్టి సందర్భానుసారంగా దాతృత్వం బయటకు వస్తుందని శ్రీ పోట్రు లక్ష్మయ్య మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు నిరూపిస్తున్నారు. ట్రస్ట్ చైర్మన్ పోట్రు ప్రవీణ్ ఆధ్వర్యంలో అడిగిందే తడువుగా ప్రజల అవసరాలను తీర్చుతూ మానవత్వాన్ని చాటుకుంటున్నారు. ఇప్పటికే గ్రామంలో అనేకమందికి పోట్రు లక్ష్మయ్య మెమోరియల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అందాయంటే సేవా కార్యక్రమంలో ఎంత చురుగ్గా పనిచేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు.

స్మశాన వాటిక కోసం లక్ష రూపాయలు

సాంప్రదాయ పద్ధతుల ప్రకారం నిర్వహించే దహన సంస్కారాలకు స్మశాన వాటికకు స్థలం సరిపోకపోవడంతో ఉన్న స్థలానికి మట్టి తోలిస్తే ఉపయోగకరంగా ఉంటుందని గ్రామస్తులు ట్రస్ట్ చైర్మన్ పోట్రు ప్రవీణ్ దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించి లక్ష రూపాయల పై చిలుకు స్మశాన వాటికకు మట్టి తోలించడం జరిగింది.

మార్చురీ బాక్స్ ఏర్పాటు

ఎవరైనా వ్యక్తి చనిపోతే దూర ప్రాంతంలో ఉంటున్న కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు వచ్చేంతవరకు కుటుంబీకులు ఎదురు చూసే క్రమంలో చనిపోయిన వ్యక్తి శరీరం పాడైపోకుండా కాపాడుకోవడానికి ఆర్థిక పరిస్థితుల కారణంగా కొంతమంది గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్న సంగతి తెలిసి మార్చురీ బాక్స్ అవసరమని భావించి మార్చురీ బాక్స్ ను గ్రామంలో ప్రజలకి అందుబాటులోకి తీసుకొచ్చారు.

గ్రామస్తుల కోసం వాటర్ ట్యాంకర్

గ్రామంలో ప్రతి కార్యక్రమానికి మంచినీళ్లు చాలా అవసరం. కానీ సరిపడే నీళ్ల ఏర్పాటు కోసం గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నా తున్నారని రెండు లక్షల 20 వేల రూపాయలతో గ్రామస్తులకు అందించడం జరిగింది.

ట్రస్టు ద్వారానే కాదు.. వ్యక్తిగతంగా సేవలో ముందే...

పోట్రు లక్ష్మయ్య మెమోరియల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేస్తూనే మరోవైపు వ్యక్తిగతంగా అభ్యర్థించిన ప్రజల అవసరాలను తీర్చడంలో ఆ సంస్థ చైర్మన్ పోట్రు ప్రవీణ్ ముందంజలోనే ఉంటారని గ్రామస్తులు తెలియజేశారు. అనారోగ్యంతో వస్తే వైద్య ఖర్చులు అందించడంలోనూ, ఆర్థికపరమైన ఆపద ఉన్న వారిని ఆదుకోవడం లోను, చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు దహన సంస్కారాలల్లో, దశదిన కార్యక్రమాలకు తనవంతు సహాయం చేస్తూ దాతృత్వం చాటుకుంటూ తనదైన శైలిలో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు.అవసరాన్ని బట్టి ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నారని అంటున్నారు.

చర్చి నిర్మాణానికి లక్ష 16 వేల రూపాయల విరాళం

గ్రామంలో షారోన్ ప్రార్థన మందిరం నిర్మాణం కోసం సహాయం కోరగా వారి అభ్యర్థన మేరకు లక్ష 16 వేల రూపాయలు విరాళం అందించి క్రైస్తవులకు అండగా నిలబడ్డారు. దేవీ నవరాత్రుల్లో భక్తులకు అన్నదానం మండల కేంద్రంలోని పుల్లయ్య బంజర రోడ్డులో విజయదశమిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన దేవి నవరాత్రి ఉత్సవాలకు వచ్చే భక్తులకు గత తొమ్మిది సంవత్సరాలుగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ ఏడాది 45 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. ప్రతి మంచి పనిలో తనవంతు సహాయాన్ని అందిస్తూ అందరి మన్నలను పొందుతున్న శ్రీ పోట్రు మెమోరియల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ అధినేతకు గ్రామస్తులు మండల ప్రజలు అభినందన తెలిపారు. ట్రస్టు ద్వారా భవిష్యత్తులో నిరుపేదలకు అండగా నిలవాలని కోరుతున్నారు. ప్రజల ఆశీస్సులతో ఉన్నతంగా ఎదగాలని ఆశిస్తున్నట్లు తెలిపారు.

## కేతినేని సీతారావమ్మ భౌతిక కాయానికి నివాళులు అర్పించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చి 22): సోమవారం 10 వ వార్డువైరా మున్సిపాలిటీ పరిధిలో 10 వ వార్డు నందు మాజీ జడ్పీటీసీ, సోమవరం గ్రామ పంచాయతీ సర్పంచ్ లికీ%××%శే%××% కేతినేని సత్యనారాయణ సతీమణి కేతినేని సీతారావమ్మ ఈ రోజు తెల్లవారు జామున తుది శ్వాస విడిచారు వారి మరణ వార్త తెలియగానే వారి స్వగ్రామానికి చేరుకొని వారి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన లిజిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ వారితో పాటు మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, దొడ్డ పుల్లయ్య, బోళ్ళ గంగారావు, మద్దినేని రమేష్, పమ్మి అశోక్, శీలం చంద్రశేఖర్ రెడ్డి, పెద్దప్రోలు లక్ష్మయ్య, కేతినేని అచ్చయ్య, తాళ్ళ వసంతరావు, తెళ్ళూరి వీరయ్య, మేడిశెట్టి కృష్ణ, తదితర గార్లు పాల్గొన్నారు

## బుల్లెట్ వాహనాల మోడిఫైడ్ సైలెన్సర్లను తొలగించి

# జరిమానా విధించిన ట్రాఫిక్ పోలీసులు






(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చ్ 22): మోడిఫైడ్ సైలెన్సర్లు అమర్చిన బుల్లెట్ వాహనాల సైలెన్సర్లను తొలగించి, జరిమానా విధించినట్లు ట్రాఫిక్ సిఐ మోహన్ బాబు తెలిపారు..పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఖమ్మం నగరంలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో మోడిఫైడ్ సైలెన్సర్లతో నడిపే బుల్లెట్ వాహనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. కొందరు యువకులు వాహనాలకు సంబంధిత సంస్థ ఇచ్చిన సైలెన్సర్లను మార్పుచేసి.. వింత శబ్దం వచ్చే వాటిని అమర్చి,రోడ్లపై అకస్మాత్తుగా వింత శబ్దాలు చేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఈరోజు 20 మోడిఫైడ్ సైలెన్సర్ల వరకూ తొలగించి ఒక్కో వాహనదారుడికి రూ. 1,000 జరిమానా విధించారమని తెలిపారు.ఇప్పటికే సుమారు 300 మోడిఫైడ్ సైలెన్సర్ల వరకు తొలగించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై రవి, సాగర్, పాల్గొన్నారు.

## నిధుల లేమితో తప్పని అవస్థలు

# రోడ్ల మరమ్మతుకు వానాకాలం ముప్పు



కరీంనగర్: గతేడాది ఉమ్మడి జిల్లాలో భారీ వరదల కారణంగా రోడ్లు, కల్వర్టులు పెద్ద మొత్తంలో ధ్వంసమయ్యాయి. పంచాయతీరాజ్ (పీఆర్) విభాగం పరిధి రోడ్లు కోతలకు గురయ్యాయి. రహదారులు భవనాల (ఆర్అండ్బీ) శాఖ పరిధిలోని మార్గాలకు నష్టం వాటిల్లింది. అప్పట్లోనే అధికారులు నష్టాన్ని అంచనా వేసి అత్యవసరంగా మరమ్మతులు చేయాల్సిన వాటికి నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పీఆర్ విభాగం పరిధిలో 173.70 కి.మీ.ల రోడ్లు దెబ్బతిన్నాయని.. ఇందుకోసం రూ.188 కోట్లు అత్యవసరంగా మంజూరు చేయాలని నివేదికను అందించారు. కొన్ని పనులకు మాత్రమే నిధులు విడుదలవగా.. మిగతా పనులకు మోక్షం లభించలేదు. అక్కడక్కడా ఎమ్మెల్యేల చొరవతో తాత్కాలిక పనులు చేపట్టడంతో 20శాతం మేర నష్ట నివారణ చర్యలు పూర్తయ్యాయి. మిగతా చోట్ల ఎక్కడి పరిస్థితి అక్కడే అన్నట్లు ఉంది. ఆర్అండ్బీశాఖ పరిధిలో దాదాపుగా 80కి.మీ.లకుపైగా రోడ్లు పాడవగా..ఇందుకు రూ.100కోట్లు అవసరమని తేల్చినా.. ఇంకా మరమ్మతులు లేవు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆర్అండ్బీ శాఖపరిధిలో తక్షణం మరమ్మతులు చేయాల్సిన రోడ్ల వివరాలు సేకరించింది. ఇలా కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, సిరిసిల్ల జిల్లాల్లో ఇప్పటికిప్పుడు 500 కి.మీ.ల రోడ్లను బాగు చేయాలని ఇందుకోసం రూ.199 కోట్లు అవసరమని లెక్క తేల్చింది. కరీంనగర్ సర్కిల్లో 200 కి.మీ.ల మార్గానికి రూ.99 కోట్లు, జగిత్యాల సర్కిల్కు 300 కి.మీ.ల దారి బాగుకు రూ.109 కోట్లు అవసరమని అంచనాలు సిద్ధం చేశారు. త్వరలో వీటికి నిధులు విడుదల చేసేందుకు జీవోని సిద్ధం చేస్తున్నారు. పీఆర్ విభాగంలోనూ ఉమ్మడి జిల్లాలో దాదాపుగా 600 కి.మీ.ల మేర మరమ్మతులు చేయాల్సి ఉంది. వీటి కోసం దాదాపుగా రూ.200 కోట్లకుపైగా నిధులవసరమని సంబంధిత విభాగం అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం మరమ్మతులు చేపట్టినా వానలు వస్తే తారు చెదిరిపోయే పరిస్థితి ఎదురవుతుందని పేర్కొంటున్నారు. పరిశీలనలు, అంచనాలు, ప్రతిపాదనలతోనే ఆలస్యం జరుగుతుంటే.. ఇక పనులను చేపట్టే టెండర్ల విషయంలోనూ విపరీతమైన జాప్యం జరుగుతోంది. కొన్ని చోట్ల గుత్తేదారులు బిల్లులు సక్రమంగా రావడం లేదనే కారణంతో పనులను చేపట్టడానికే జంకుతున్నారు. లేదా ఒక్క గుత్తేదారే అయిదారు చోట్ల పనులను చేపడుతుండటం వల్లా జాప్యం జరుగుతోంది. ఉమ్మడి జిల్లాలో 2022–23 ఆర్థిక సంవత్సరం చివరినాటికే దాదాపుగా రోడ్లకు సంబంధించి 210 టెండర్లను పిలిస్తే అందులో 168 పనులకే గుత్తేదారులు ఆసక్తి చూపించారు. అప్పటికే దెబ్బతిన్న 506 కి.మీ.ల మార్గానికి రూ.192 కోట్లతో పనులు చేపట్టాలని భావించారు. ఇందులో బీటీఆర్ (బ్లాక్ టాప్ రోడ్డు), ఎఫ్డీఆర్ (ఫ్లడ్ డ్యామేజీ రోడ్డు)లున్నాయి. ప్రతి ఆర్థిక సంవత్సరం నిర్ణీత వ్యవధిలో నిధులు రావడం లేదు..

## సృష్టించలేము..వృధా చేయవద్దు..:అగ్రి స్టూడెంట్స్..



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి మార్చి 22: ప్రపంచ నీటి దినోత్సవం పురస్కరించుకొని వరంగల్ వ్యవసాయ కళాశాలరావెప్ విద్యార్థులు స్థానిక విజ్ఞాన్ హైస్కూల్లో శనివారం నీటి ఆవశ్యకతపై బాలబాలికలకు ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు నీటి సంపదను సృష్టించలేమని నీరును వృధా చేయవద్దని చెప్పారు.కార్యక్రమంలో వ్యవసాయ విద్యార్థులు సుమయా ఫాతిమా,త్రిష, శ్రీజ ,సంధ్య,ఫాతిమ సమయ,జునేర,ఆల్మాస్,పాఠశాల ఉపాధ్యాయులు చంద్రమోహన్,కుంచాల నిర్మల, మద్దెల నీరజ,కొనతం స్వప్న,యనమల్ల అనిత, తోట అనిత, బోళ్ల సుజాత విద్యార్థులు పాల్గొన్నారు

## రవాణా శాఖా అదికారుల తనిఖీలు



పాలకుర్తి,మార్చి 22(తెలంగాణ పత్రిక):జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో రవాణాశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు .పలు వాహనాలను సీజ్ చేశారు. జిల్లా రవాణా అధికారి జీవి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ స్కూలు బస్సులు, మ్యాక్సీ క్యాబ్లు (తుఫాన్), గూడ్స్ క్యారేజ్ వాహనాలు సకాలంలో పన్నులు కట్టుకోవాలని సూచించారు. వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లకూడదని మరియు స్కూల్ బస్సుల యాజమాన్యాలు బస్సులను విద్యార్థుల రవాణా కొరకు మాత్రమే వాడాలని, స్కూల్ బస్సులు విద్యార్థుల రవాణా కాకుండా వేరే కార్యక్రమాలకు వాడినట్లయితే వాహనాలను సీజ్ చేసి ప్రాసిక్యూట్ చేస్తామని హెచ్చరించారు.

## పెండింగ్ లో ఉన్న సిసి రోడ్ల నిర్మాణం ....



పాలకుర్తి,మార్చి 22(తెలంగాణ పత్రిక): పాలకుర్తి మండల కేంద్రంలో పెండింగ్లో ఉన్నటువంటి సిసి రోడ్లు పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు హనుమాన్ల యశస్విని రెడ్డి సహకారంతో గ్రామ పార్టీ అధ్యక్షుడు కమ్మగాని నాగన్న ఆధ్వర్యంలో కొబ్బరికాయ కొట్టి సిసి రోడ్లు పోయడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, మాజీ టీపీసీసీ మాజీ సర్పంచ్ గంగు కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ యకాంతరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెనుగొండ రమేష్ ,పాలకుర్తి పట్టణ సెక్రెటరీ పన్నీరు వెంకన్న , కమ్మగాని రామ్ చంద్రు ,మాజీ కోఆప్షన్ మైనార్టీ నాయకులు సలీం , శ్రీనివాస్ రావు ,కొంగరి రాములు, కొంగరి శేఖర్ ,కడుదుల సురేష్, రామయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

## శ్రీరామ నవమి వేడుకలుకు రండి అంటూ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఆహ్వానం పలికారు



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చ్ 22):-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఫైనాన్స్ స్పెషల్ సీఎస్ రామ కృష్ణ రావుల కు ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, భద్రాచలం ఈ ఓ రమాదేవి, వేద పండితుల ఆహ్వానం.అసెంబ్లీ లాబీ లో కలిసి ఇన్విటేషన్ అందుచేతపలువురు మంత్రులు ను కలిసి ఇన్విటేషన్ ఇవ్వనున్న అధికారులు.

## తెలంగాణ అసెంబ్లీ ముట్టడి అపోహతో ఖమ్మం జిల్లాల షారుక్ అర్వత్ అరెస్టు

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చ్ 22):-తెలంగాణ అసెంబ్లీ ముట్టడి అపోహతో నేడు ఖమ్మం వన్ టౌన్ పోలీస్ వారు ముందస్తు అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారికి సహకరిస్తూ.. వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నిర్బంధంలో షారుక్ అర్ఫత్ మరియు జిల్లాలో పలువురి బిఆర్ఎస్ నాయకులు మరియు కార్యకర్తల అరెస్టు ఎటువంటి అల్లర్లు జరగకుండా చూడవలసిన బాధ్యత నిమిత్తం ముందస్తు అరెస్టులు.



# పాలేరు పంచాయితీ రూటే సపరేటు

-అంగడిలో ప్రైవేటు వ్యక్తుల జులుం- ఎటువంటి నామ్స్ మాకు వర్తించవు- సంత వేలం పాట సేజిక్కించుకున్న వారం రోజులకే మొదలైన దందా-సంతకి వచ్చిన వారు ఎవరైనా సరే మేము రాసినంత చెల్లించాల్సిందే- చిరు వ్యాపారులను కూడా వదలనీ వైనం- చిన్న దుకాణం వాళ్లు అడిగినంత ఇవ్వాల్సిందే- బిల్లు అడిగితే సాయంత్రం ఇస్తా అంటారంట- ఇంత జరుగుతున్న చోద్యం చూస్తున్న పంచాయతీ అధికారి- ఇప్పటికైనా జిల్లా అధికారులు ఈ విషయంపై స్పందించి చర్యలు తీసుకునేనా





కూసుమంచి మండలం పాలేరు గ్రామపంచాయతీ పరిధిలో ప్రతి శుక్రవారం సంత కొనసాగుతుంది. ఈ సంతకు సంబంధించి ప్రతి సంవత్సరం గ్రామపంచాయతీ పరిధిలో వేలం ప్రకటిస్తారు, ఆసక్తి గల వారు కొంతమంది పాల్గొంటారు, అయినను గత సంవత్సరం పాట పాడి గ్రామపంచాయతీకి కట్టాల్సిన రాయల్టీ కట్టకుండా కొంతకాలం వరకూ గతంలో ఉన్న పంచాయతీ కార్యదర్శి నీ ఎన్నో ఇబ్బందులకు గురిచేసి సందర్భాలు కనపడుతున్నాయి అయినను మళ్లీ ఆ వ్యక్తి కె ఈసారి కూడా వేలంపాట తన సొంతం చేయటం వెనక అంతరార్థం ఏమిటని , ప్రజలను ఆశ్చర్యపరుస్తుంది. ఎవరైనా పాట పాడేటప్పుడు గ్రామపంచాయతీ పరిధిలో కొంత రుసువు చెల్లించి పాటలో పాల్గొంటారు, పాట నామ్స్ ప్రకారం, కొన్ని షరతులు గవర్నమెంట్ వారు వివరిస్తారు, గొర్రెలకు, మేకలకు, మరియు బర్రెలకు, ఆవులకు, ఇలా ఒక్కొక్క జంతువుకు ఒక్కొక్క అమౌంట్ నిర్ధారిస్తారు, దీనితోపాటు వచ్చే రైతులకు ఎటువంటి ఆటంకం కలగకుండా ఉండేందుకు, మంచినీటి సౌకర్యం గాని నీడ ఉండేలా టెంటు లాంటివి పాట పాడిన వారు ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంటది, కానీ పాలేరు సంత విషయంలో ఇటువంటి ఏవి కనపడవు అంతా మా ఇష్టం వచ్చినట్టే జరుగుతుంది, మేము చెప్పినట్టే జరుగుతుంది, ఏ అధికారులు చెప్పినా మేము వినాల్సిన అవసరం లేదంటూ, ఎవరైనా ప్రశ్నిస్తే అడిగిన వారికి అర్థం కాని సమాధానం చెప్తుంటారు,

అంతేకాకుండా, సంత దినంలో ఎవరైనా కూరగాయల అమ్మే వ్యాపారులు గాని, మరియు ఇతర వస్తువులు అమ్మే వ్యాపారుల వద్ద నుండి వందల రూపాయల కొద్దీ వసూలు చేస్తుంటారు, ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి, తనకంటూ ఒక సామ్రాజ్యం ఏర్పరచుకొని వారి ఇష్ట రితలో వ్యవహారం కొనసాగిస్తుంటారు ఇంత జరుగుతున్నా గ్రామ పంచాయతీ అధికారులు గానీ, మరియు దీనికి సంబంధించిన అధికారులు ఎవరు కూడా ఇదేమిటని అడగకపోవడం వెనక ఉన్న అంతరార్థం ఏమిటని ప్రజల ఆరోపిస్తున్నారు కార్యదర్శి వివరణ ఇంతవరకు అలా జరుగుతున్నట్టు నాకు తెలియదు నా దృష్టికి రాలేదు ఇప్పుడు మీరు తెలియపరిచారు కాబట్టి నేను అడుగుతాను అంటున్న వైనం

## ఇండ్ల స్థలాల కోసం రిలే నిరాహార దీక్షలు చేస్తున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జర్నలిస్టులకు మద్దతు తెలిపిన మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పూల.రవీందర్



కొత్తగూడెం ఆర్ సి మార్చ్ 22 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం నియోజకవర్గం లోని గంగా హుస్సేన్ బస్తీలో ఏర్పాటు చేసిన జర్నలిస్టుల రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాల మహానాడు అధ్యక్షులు పూల. రవీందర్ సందర్శించి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విలేకరులకు మద్దతు తెలియజేయడం జరిగింది. ఈ రిలే నిరాహార దీక్షలు ఉద్దేశించి మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పూల. రవీందర్ మాట్లాడుతూ విలేకరులు అంటే ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదులని ప్రభుత్వాలు నిలబడాలన్న సింహభాగం వారిదేనని వారి గౌరవాన్ని అగవరపరచవద్దని జర్నలిస్టులందరూ బడుగు బలహీన వర్గాల వారిని గౌరవంగా బతకడానికి తగిన స్థలం జిల్లా కేంద్రంలో వారికి కేటాయించి ఇల్లులు కూడా నిర్మించి వేయాలని డిమాండ్ చేయడం జరిగింది. వారి న్యాయపరమైన డిమాండ్లను తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని లేనిపక్షంలో విలేకరులు చేసేటువంటి ఎటువంటి ఉద్యమానికి అయినా మాల మహానాడు సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విలేకరులు మరియు మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు కొప్పరి. నవతన్, ఆనంద్ రావు మహేష్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరగబోయే భగత్ సింగ్ వర్ధంతి పల్లె పల్లెనా భగత్ సింగ్ 94 వర్ధంతి సభను జయప్రదం చేయండి



సుజాతనగర్ మండలం మార్చి 22 (తెలంగాణ పత్రిక)సుజాతనగర్ చింతలపూడి సత్యం భవన్ సిపిఎం మండల కమిటీ సమావేశం కామ్రేడ్ నర్రా శివ రామకృష్ణ అధ్యక్షతన సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఎం కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భగత్ సింగ్ 23 సంవత్సరాల వయసులోనే మన దేశం కోసం బ్రిటిష్ పార్లమెంటుపై బాంబు వేసి దేశ స్వతంత్ర ఉద్యమంలో ఈ దేశానికి తెల్లదొరల పాలన భావాలని భారతీయులు పరిపాలించాలని బానిసత్వం బ్రిటిష్ పాలన నుంచి భారతదేశం విముక్తి కావాలని తన అనుచరులు రాజ్గురు సికుదేవ్ లతో బ్రిటిష్ పార్లమెంటుపై బాంబు వేసి బ్రిటిష్ ప్రభుత్వాన్‌రవి అస్తమించని బ్రిటి సామ్రాజ్యాన్ని గడగడలాడించినటువంటి వీరుడు భగత్ సింగ్ అని ఈ యొక్క భగత్ సింగ్ 94వ వర్ధంతి సిపిఎం పార్టీ పిలుపుమేరకు వాడవాడ నా పల్లె పల్లెనా నిర్వహించాలని మచ్చ వెంకటేశ్వర్లు గారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య గారు పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కీ బాలరాజు గారు రేపాకుల శ్రీనివాసరావు గారు జిల్లా కమిటీ సభ్యులు ధర్మా గారు పార్టీ మండల కార్యదర్శి వీర్ల రమేష్ కాత్రాల తిరుపతిరావు గండమల భాస్కరరావు గూని బచ్చల కూర శ్రీను బానోత్ కుమారి నల్లగొపు పుల్లయ్య భూక్యా శంకర్ వీర్ల మల్లేష్ బాలు వెంకటేశ్వర్లు సోలం నాగరత్నమ్మ గుగులోత్ జగన్ ఉడుగల శ్రీకాంత్ వీర్ల సత్యం మద్దెబోయిన గోవర్ధన్ మురిపుటి నాగేష్ తదితరులు పాల్గొన్నారు

## ఓసి నిర్వాసిత ప్రభావిత గ్రామాల అభివృద్ధికి సింగరేణి సామాజిక బాధ్యతలో భాగంగా నిధులు మంజూరు చేయాలి

### తిర్లాపురం (విజయనగరం) గ్రామస్తుల ఆధ్వర్యంలో ఏరియా జిఎం దుర్గం రామచందర్ కి వినతి



పినపాక, మార్చి 22(తెలంగాణ పత్రిక)మణుగూరు ఓసి నిర్వాసిత ప్రభావిత గ్రామాలు తిర్లాపురం (విజయనగరం)అభివృద్ధికి సింగరేణి సామాజిక బాధ్యతలో భాగంగా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) నిధులు మంజూరు చేయాలని కోరుతూ తిర్లాపురం (విజయనగరం)గ్రామస్తులు శనివారం సాయంత్రం మణుగూరు ఏరియా జిఎం దుర్గం రామచందర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మణుగూరు ఓసి విస్తరణలో భాగంగా త్వరలో తమ భూములు కోల్పోనున్నానని నిర్వాసితులకు రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన ప్యాకేజీ ప్రకటించాలని దీంతోపాటు సింగరేణి యాజమాన్యం స్పందించి తిర్లాపురం గ్రామంలో త్రాగునీటి కొరకు ప్యూరిఫై వాటర్ ప్లాంట్ (శుద్ధి జల కర్మాగారం) ముత్యాలమ్మ గుడి నిర్మాణం, అంతర్గత సిసి రోడ్లు, సాగునీటి వసతి, చెక్ డాంల నిర్మాణం , సమ్మక్క సారలమ్మ గుడి అభివృద్ధి, కమ్యూనిటీ హాల్ (సామూహిక భవన నిర్మాణం), ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు సింగరేణి యాజమాన్యం తగు చర్యలు చేపట్టాలని జిఎం ని ఆ వినతి పత్రంలో కోరినట్లు గ్రామస్తులు విలేకరులకు తెలిపారు .ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తాటి సమ్మయ్య, గుండె గాని లక్ష్మీ నరసయ్య, పాయం రామ నరసయ్య, మడి నరసింహారావు, కుంజా వెంకటేశ్వర్లు, తాటి బుచ్చిబాబు, మడి శంకర్, కలేటి నాగేశ్వరరావు, గుండె గాని పెద్ద వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి వద్దకి భద్రాచల రాముల వారి ముత్యాల తలంబ్రాలు



పినపాక, మార్చి 22(తెలంగాణ పత్రిక)ఏప్రిల్ 6న భద్రాచలంలో అత్యంత వైభవంగా జరగబోయే శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణధరం మీ ఇంటి వద్దకే చారవేయుటకు టి జి ఎస్ ఆర్ టి సి కార్గో సిద్ధమైందని మణుగూరు డిపో మేనేజర్ శ్యాంసుందర్ తెలిపారు. కేవలం 151రూ.. చెల్లింపుతో రెండు ముత్యాల తలంబ్రాలను, అక్షింతలను మీ ఇంటి వద్దకే చేరవేస్తామని మేనేజర్ తెలిపారు ఈ ముత్యాల తలంబ్రాలు బుకింగ్ కొరకు మణుగూరు డిపో పరిధిలోని కార్గో ఏజెంట్లను సంప్రదించగలరని తెలిపారు. పినపాక మండలం ఈ బయ్యారం బుకింగ్ కొరకు 9392525515 నెంబర్ను సంప్రదించగలరని తెలిపారు

## మెటీరియల్ పంపిణీ అభినందనీయం: హెచ్ఎం రూపారాణి



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి మార్చి 22: విద్యార్థులకు ఎన్ ఎఫ్ హెచ్ సి ఫౌండేషన్ ఉచితంగా మెటీరియల్ పంపిణీ చేయడం అభినందనీయమని హెచ్.ఎం.రూపా రాణి అన్నారు.స్థానిక జెడ్పి హెచ్ఎస్ విద్యార్థులకు శనివారం వివిధ పోటీ పరీక్షలకు చెందిన మెటీరియల్ తో పాటు,వివేకానంద,అబ్దుల్ కలాం పుస్తకాలు సంబంధిత ఫౌండేషన్ ప్రతినిధులు ఉచితంగా అందజేశారు.కెరీర్ గైడెన్స్ ఇచ్చి మోటివేషన్ చేశారు.ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ.. మెటీరియల్ సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సేవ సైనికులు జయకృష్ణ,నరేష్,యాదగిరి, ఎ.యాకయ్య, ప్రవీణ్ కుమార్, కె.యాకయ్య, సమ్మిరెడ్డి, కిషన్, నారాయణ, సంపత్, ఉప్పలయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట తాహశీల్దార్ కార్యాలయం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 22శనివారం రోజు యాదగిరిగుట్ట తాహశీల్దార్ కార్యాలయం ని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.నాయబ్ తాహశీల్దార్ మరియు సిబ్బంది తో సమీక్ష నిర్వహించారు.కార్యాలయంలో సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు.ధరణి పై సమావేశం నిర్వహించారు.ధరణి లో తప్పుడు రిపోర్ట్ పంపిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమయపాలన పాటించని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.తాసిల్దార్ కార్యాలయంలో పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ కి వచ్చిన రైతులతో మాట్లాడి సమస్యను అడిగి తెలుసుకున్నారు.మండల సర్వేయర్ వద్ద సర్వే కోసం ఉన్న అప్లికేషన్ లను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు.కోర్ట్ రిజిస్టర్ ని పరిశీలించారు.కుల ధ్రువీకరణ మరియు ఇతర సేవలను వెంటనే పరిష్కరించాలి.కళ్యాణ లక్ష్మి మరియు షాదిముబారక్ వంటి సేవలను వెంటనే పరిష్కరించాలి.మీసేవ దరఖాస్తులు వెంట వెంటనే పరిష్కరించాలి.

## ముందస్తు అరెస్టు



గుండాల, తెలంగాణ పత్రిక : అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని బి ఆర్ ఎస్ వి మండల అధ్యక్షులు కొమ్మగల దయాకర్ అన్నారు. అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో నేడు నిర్బంధ పాలన కొనసాగుతుందని ఇచ్చిన హామీలను నెరవేర్చమని అడిగితే అరెస్టు చేయడం సబబు కాదని అన్నారు.

## పదవ తరగతి పరీక్షలు సవ్యంగా జరిగేలాగా చర్యలు తీసుకోవాలి:జిల్లా కలెక్టర్

తెలంగాణ పత్రిక, నల్లగొండ మార్చి 22: పదో తరగతి పరీక్షల లో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ హాలియ మండల కేంద్రంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ తో కలిసి తనిఖీ చేశారు.విద్యార్థులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలు, శనివారం పరీక్షకు హాజరైన విద్యార్థుల వివరాలు అన్నింటిని ఎంఈఓ , చీఫ్ సూపరింటిండెంట్ ల ద్వారా అడిగి తెలుసుకున్నారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ స్థానిక పోలీసులతో మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద భద్రతను పకడ్బందీగా నిర్వహించాలని, ఎట్టి పరిస్థితులలో ఇతరులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించవద్దని, పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్లు అనుమతి లేదని చెప్పారు.పరీక్ష కేంద్రాల పరిధిలో జిరాక్స్ కేంద్రాలు మూసి ఉంచాలని,పోలీస్ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి పరీక్షలు సవ్యంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, మిర్యాలగూడ డిఎస్ కే.రాజశేఖర్ రాజు తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.



# ఓటె ప్రజల వజ్రాయుధం

## -సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం



గుండాల,తెలంగాణ పత్రిక: భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ప్రజల వజ్రయుధం అని యాదాద్రి భువనగిరి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం అన్నారు.శనివారం గుండాల మండలంలోని పెద్ద పడిశాల,నూనెగూడెం గ్రామాలలో ప్రజా నాట్యమండలి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య కళాయత్ర నిర్వహించారు.ఈ సందర్బంగా కల్లూరి మల్లేశం మాట్లాడుతూ ప్రజా నాట్యమండలి దేశ వ్యాప్తంగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం కాలం నుండి నేటి వరకు అనేక సంధర్భాలలో తన శక్తి మేరకు ఆధు నిక సమాజంలో పేరుకుపోయిన వరకట్నం,మహిళా చైతన్యం, మూఢ నమ్మకాలు,చదువు వెలుగుతో పాటు ప్రభుత్వ పథకాల అమలు,ప్రజాస్వామ్యంలో రాజకీయ అవినీతి,ఎన్నికలలో రాజకీయ పార్టీలు మద్యం,డబ్బుల పంపిణీ అరికట్టాలని కోరుతూ అనేక ప్రజా చైతన్య కార్యక్రమాలు స్వచ్ఛంధంగా చేపట్టి ప్రజలను చైతన్యం చేయడంలో అగ్రభాగాన నిలించిందని కొనియాడారు. రాబోయే రోజుల్లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు,ఎన్నికల సంఘాలు ప్రజలను చైతన్యం చేసి ఎన్నికల్లో రాజకీయ పార్టీలు అభ్యర్థుల గెలుపు కోసం ఉపయోగించే ప్రలోభాలను అరికట్టి భారత ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని కోరారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు స్వార్ధ,రాజకీయ అవకాశవాదులను,అవినీతి పరులను ఓడించి గ్రామాభివృద్ధికై అంకితభావంతో పని చేసే అభ్యుదయ భావాలు గల అభయర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మద్దెపురం రాజు,మండల కార్యదర్శి పోతరబోయిన సత్యనారాయణ,ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు గంటెపాక శివ,కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు,కళాకారుల బృంధం, సిపిఎం మండల కమిటీ సభ్యులు ఎం డి. ఖలీల్, మల్లెబోయిన బాలయ్య,పెద్ద పడిశాల మాజీ ఉప సర్పంచ్ అంజయ్య,లింగయ్య,యాకన్న,సైదులు తదితరులు పాల్గొన్నారు.

## మోత్కుపల్లి బాలకృష్ణను పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి




యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 22 ఇటీవల ప్రమాదానికి గురై హైదరాబాద్ లోని మెడిసిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న టిఆర్ఎస్వి యువ నాయకుడు మోత్కూపల్లి బాలకృష్ణ ను మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పరామర్శించి మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్ కి సూచించారు.పరామర్శించిన వారిలోరాష్ట్ర విద్యార్థి విభాగం నాయకులు తుంగ బాలు, మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, సందిల భాస్కర్ గౌడ్,పల్లె సంతోష్ గౌడ్, మన్నె ప్రభాకర్ వరిమడ్ల బాలకృష్ణ, తదితరులు ఉన్నారు

## అర్ధరాత్రి అక్రమ అరెస్ట్ లతో ప్రజా పాలనను కొనసాగించలేవు రేవంత్ రెడ్డి



నేరేడుచర్ల తెలంగాణ పత్రిక మార్చి 22 బీఆర్ఎస్ హుజుర్నగర్ నియోజకవర్గ నాయకులు మాజీ బిఆర్ యస్వి రాష్ట్ర నాయకులు ఇదేనా ఇందిరమ్మ పాలన అంటే..? ఇందిరమ్మ పాలన అంటే అక్రమ అరెస్ట్ లేనా..? ప్రజా పాలన లేదా..? అక్రమ అరెస్టులే మీ పరిపాలన ఎజెండా నా రేవంత్ రెడ్డి చెప్పాలి ? శనివారంబి ఆర్ ఎస్ విఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా రాపోలునవీన్ కుమార్ ను అరెస్టు చేసి నేరేడుచర్లపోలీస్ స్టేషన్ కీ తరలించారు. ఈ సందర్భంగా నవీన్ కుమార్ మాట్లాడుతూ..ఏ చిన్న కార్యక్రమం అయినా అరెస్టులతో ఆగమాగం అవుతున్న రేవంత్ రెడీ ప్రభుత్వం.అడుగడుగునా అక్రమ అరెస్టులతో ముందుకు సాగుతున్న రేవంత్ సర్కార్ సంవత్సరానికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తా అన్నాడు కేవలం 12000 ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేసినాడు. అదేవిధంగా విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు ఇస్తా అని చెప్పి మోసం చేసినాడు ఇంతవరకు కాలేజీ విద్యార్థులకు స్కాలర్షిప్లు గాని ఫీజు రియంబర్స్మెంట్ కానీ ఇవ్వలేదు. అరెస్ట్ అయిన వారిలో మాజీ మార్కెట్ డైరెక్టర్ రామావత్ అశోక్ నాయక్ నందపాటి మహేష్ ఉన్నారు.

## ప్రభుత్వము ఆదుకోవాలి



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మా ర్చి 22. యాదాద్రి భువనగిరి జిల్లా మండల పరిధిలోని మాదాపురం గ్రామంలో విద్యుత్ ఘాతంతో లేగ దూడలు గొర్రెలు మృతి ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై రెండు లేక దూడలు రెండు గొర్రెలు మృతి చెందిన ఘటన మండలంలోని మాందాపురం గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మాందాపురం గ్రామానికి చెందిన ఆవుల రామ్మూర్తి వ్యవసాయ రైతు. రోజువారిగానే పశువుల పాకలో కట్టేసి ఇంటికి వచ్చాడు. తెల్లవా రుజామున వెళ్లేసరికి విద్యుత్ ఘాతానికి గురై రెండు లేగ దూడలు రెండు గొర్రెలు మృతి చెందాయి. వాటి విలువ సుమారు లక్ష రూపాయల వరకు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు కోరుతున్నాడు.

## బాలికలకు వరం.. మినీ గురుకులం




ధర్మారం: గిరిజన ఆవాసాల్లో బాలికల అక్షరాస్యతను పెంచేందుకు 1999-2000 విద్యా సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక గురుకులాలు ఏర్పాటయ్యాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని నాలుగు గిరిజన గురుకులాల్లో ధర్మారం పాఠశాల ఒకటి. మండలంలో మూడు పంచాయతీలతో పాటు కొత్తూరు, కొత్తపల్లి గ్రామాల్లో ఎస్టీ జనాభా ఎక్కువగా ఉండటంతో మండలకేంద్రంలో మినీ గిరిజన గురుకులం ఏర్పాటు చేశారు. ఇక్కడ ఒక్కో తరగతికి 30 మంది చొప్పున అయిదు తరగతుల్లో 150 మంది చదువుకొనే వీలుంది. అయిదేళ్ల కిందటి వరకు ధర్మారంలోని పాతబస్టాండు ప్రాంతంలోని ప్రైవేటు భవనాన్ని అద్దెకు తీసుకొని నిర్వహించారు. అనంతరం ప్రస్తుతం ఉన్న స్థానిక జక్కన్నపల్లిలోని సొంత భవనంలోకి మారింది. ధర్మారం మండలకేంద్రంలోని జక్కన్నపల్లి వద్ద కరీంనగర్-రాయపట్నం రహదారి పక్కన గురుకులానికి సొంత భవనం ఉంది. విద్యార్థులకు సరిపడా స్నానాల గదులు, సామూహిక మరుగుదొడ్లు, ఆట స్థలం ఉన్నాయి. స్నానాలకు వేడి నీటి వసతి ఉంది. శుద్ధి చేసిన తాగునీటిని అందిస్తున్నారు. అయిదుగురు ఉపాధ్యాయులు, ఏఎన్ఎం, పీఈటీ ఉన్నారు. మెనూ ప్రకారం భోజనాలతో పాటు పడుకునేందుకు సరిపడా మంచాలున్నాయి. కంప్యూటరు విజ్ఞానాన్ని అందిస్తున్నారు. పాఠశాల ఆవరణలో బాలికలు ఆడుకునేందుకు వీలుగా జారుడు బల్ల, తిరుగుడు కుర్చీలు, ఊయలలు

తదితర ఆట పరికరాలున్నాయి. చిన్నారులు అసౌకర్యానికి గురి కాకుండా అన్ని వసతులున్నాయి. ఈ విషయమై తల్లిదండ్రులకు వివరిస్తూ ప్రవేశాలు పెంచుతున్నాం. కార్పొరేట్ తరహాలో విద్యార్థులకు నాణ్యమైన బోధన అందిస్తున్నాం. ధర్మారంతో పాటు పరిసర మండలాల చిన్నారులనూ చేర్చుకుంటాం. ఈ నెల 28 వరకు దరఖాస్తుకు అవకాశం ఉన్నందున తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలి.

### రాష్ట్రంలో ఏ బి సి వర్గీకరణ బిల్లు ఆమోదం పొంది న శుభ సమయంలో

# మందకృష్ణ మాదిగకు పాలాభిషేకం



సూర్యాపేట జిల్లా బ్యూరో, మార్చి 22 (తెలంగాణ పత్రిక):ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పెరూపంగు అశోక్ కుమార్ ఆధ్వర్యం పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ కి పాలాభిషేకం ఎస్సీ వర్గీకరణ అమలు చేయడం లో 30 సంవత్సరాలుగా ఎంతో కృషి చేసి ఆగస్టు ఒకటవ తారీఖున సుప్రీంకోర్టు తీర్పు మేరకు రాష్ట్ర ప్రభుత్వం షమీ మ్ అత్తర్ ఏకసభ్యం కమిషన్ నియమించి ఏబిసి వర్గీకరణకు బిల్లు ఆమోదించటమైనది ఈ సందర్భంగా ... పద్మ శ్రీ అవార్డు గ్రహీతలు మంద కృష్ణ మాదిగ కి ధన్యవాదాలు తెలుపుతూ వేపల సింగారం గ్రామంలో.. డప్పుల మోతలతో గజ్జెల ఆటలతో భారీ నుండి అతీ భారీ ఊరేగింపు చేసి.. మంద కృష్ణ మాదిగ కి పాలాభిషేకం చేశారు... ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి విజయ్ కుమార్ మరియు మండల సహాయ కార్యదర్శి పురుషోత్తం మరియు ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ కార్యవర్గ సభ్యులు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు

### రాష్ట్రంలో ప్రజా పాలన కాదు

# కార్మికుల వ్యతిరేఖ పాలన నడుస్తుంది

## పల్లె. వెంకటేశ్వర్లు భవన నిర్మాణ కార్మికుల అధ్యక్షులు

మఠంపల్లి: మార్చి 22 (తెలంగాణ పత్రిక ) ప్రజా పాలన కాదు రాష్ట్రం లో కార్మిక వ్యతిరేఖ ప్రభుత్వం కొనసాగుతుందని మంచ్యా తండా గ్రామ భావన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు పల్లె వెంకటేశ్వర్లు స్పష్టం కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు తలపెట్టిన చలో హైదరాబాద్ ఇందిరా పార్క్ మహాధర్నా జయప్రదం కాకూడదని చేసిన అక్రమ అరెస్టులను ఖండిస్తూ సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మంచ్యా తండా గ్రామంలో శని వారం రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెల్ఫేర్ బోర్డులో వేలకొద్దీ పెండింగ్ క్లైములు ఉన్న పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని, రెన్యువల్ లేదా కొత్త కార్డులు చేసుకొనుటకు వెళ్లిన కార్మికులకు వేలిముద్రలు పడక నష్టపోతున్నారని, దీనంతటికీ కారణం రాష్ట్ర ప్రభుత్వం విధి విధానాలే అని మండిపడ్డారు. తక్షణమే



తన వైఖరి మార్చుకోకుంటే రానున్న రోజుల్లో పై కమిటీ పిలుపుకు మేరకు ఉద్యమించటానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రూప, నాగ, శ్రీను, రాజా ,మహిళ ఉపాధ్యక్షురాలు సరిత, పల్లె.చందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో గెలుపుకోసం కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలి

## కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ క్యాతరాజు రమేష్

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,మార్చి,22 (తెలంగాణ పత్రిక): రాష్ట్రంలో రానున్న స్థానిక సంస్థగత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు కార్యకర్తలు అందరూ సమిష్టిగా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ మొగుళ్లపల్లి టౌన్ ప్రెసిడెంట్ క్యాతరాజు రమేష్ అన్నారు. ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సారధ్యంలో. ఆనతి కాలంలోనే మండలంలోని అన్ని గ్రామాలలో అనేక అభివృద్ధి పనులను చేసిన ఘనత ఎమ్మెల్యేకే దక్కుతుందని మరెన్నో సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరాలంటే రానున్న స్థానిక సంస్థాగత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ విజయానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని దేశంలోనే ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని



అభివృద్ధిలో ముందుకు తీసుకు వెళుతున్నారని ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలను నెరవేరుస్తున్నారని ఆయన అన్నారు.

### రఘునాథపురం పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా

# సందర్శించిన అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి

## పరీక్ష నిర్వహించిన పరిసరాల పట్ల సంతృప్తి

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 22 ఎస్ఎస్సి పరీక్ష ల్లో భాగంగా శనివారం జరిగిన హిందీ పరీక్షకు రఘునాథపురం పరీక్షా కేంద్రాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి ఆకస్మికంగా సందర్శించారు.పరీక్ష సెంటర్ లోని అన్ని గదులను పరిశీలించి ప్రహరీ గోడ, గేటును పరిశీలించి నిర్వహణ పట్ల సంతృప్తి చెంది పరీక్షల చీఫ్ సూపర్డెంట్ జి కోటిరెడ్డి, డిపార్ట్మెంట్ ఆఫీసర్ జె. ప్రభాకర్ లను అభినందించారు.పలు సూచనలు ఇచ్చారు.సిడబ్ల్యూఎస్ఎన్ ఇద్దరు విద్యార్థులు జాల గ్రామానికి చెందిన పాముకుంట ఉన్నత పాఠశాల విద్యార్థిని గంధమల్ల అనన్య, రాజపేట ఉన్నత పాఠశాల విద్యార్థి రాము హిందీ సబ్జెక్టును ఎంపిక చేసుకొని



గైర్హాజరయ్యారని మండల విద్యాధికారి చందా రమేష్ అడిషనల్ కలెక్టర్ కు తెలిపారు.మరో ఇద్దరూ విద్యార్థినిలు తెలుగు,హిందీ పరీక్షలకు గైర్హాజరయ్యారని అందులో ఒకరు చనిపోగా మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు చెప్పారు.

## ఆపరేషన్ సమయంలో వైద్య సిబ్బంది కుట్లు సరిగా వేయక ఇబ్బందుల పాలయ్య



కామారెడ్డి, మార్చి 22,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలంచిట్యాల గ్రామానికి చెందిన పులి సప్న, ప్రభాకర్ కామారెడ్డి ప్రెస్ క్లబ్ లో శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 2022 సంవత్సరంలో కామారెడ్డి ప్రభుత్వ ఆస్పటల్లో డెలివరీ చేశారని, ఆపరేషన్ చేసిన తర్వాత వైద్యులు కుట్లు సరిగా వేయకపోవడంతో గత సంవత్సరం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగిందని ,గత నవంబర్ నెలలో సూరారం వద్ద ఒక ప్రైవేట్ హాస్పిటల్లో మళ్లీ ఆపరేషన్ చేసుకోవడం జరిగిందని, అట్టి విషయాన్ని సమాచార హక్కు చట్టం ద్వారా, ఆపరేషన్ చేసిన వైద్యుల పేర్లు, వారి ఐడి నెంబర్ ఇవ్వాలని చెప్పడం జరిగిందని, అప్పుడున్న సూపరిండెంట్ డాక్టర్ విజయలక్ష్మిని అడగడం జరిగిందని, ఇప్పటికి కూడా ఇవ్వలేదని ఒక పత్రికకు మేము డబ్బులు డిమాండ్ చేస్తున్నారని చెప్పడం చాలా బాధాకరమని, ఒకవేళ మేము డబ్బులు డిమాండ్ చేసినట్టు నిరూపిస్తే ఏ శిక్ష కైనా సిద్ధంగా ఉన్నామని, అడిగిన సమాచారం ఇవ్వమంటే గత నాలుగు నెలలు గడుస్తున్నా ఇంతవరకు ఇవ్వడం లేదని, ఇట్టి విషయాన్ని జిల్లా కలెక్టరు దృష్టికి తీసుకెళ్తామని, అవసరమైతే కన్జ్యూమర్ కోర్టుకు వెళ్తామని తెలిపారు.

## బీడీ కార్మికులకు ఏప్రిల్ నుండి కరువు భత్యం పెంపు

### -నూతన బీడీ కార్మికుల సంఘం కార్యదర్శి సత్యం



కామారెడ్డి, మార్చి 22. (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్రంలో గల వివిధ బీడీ కంపెనీలలో పని చేస్తున్న ఏడు లక్షల మంది బీడీ కార్మికులకు ఏప్రిల్ మాసం నుండి కరువు భత్యం ఒక వెయ్యి బీడీలకు పది రూపాయల 40 పైసల్ ప్రభుత్వం పెంచడం జరిగిందని తెలంగాణ బీడీ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి సిబ్బంది సత్యం ఒక ప్రకటనలో తెలిపారు. బీడీ కార్మిక యూనియన్ల పోరాట ఫలితంగా కార్మికులకు కరువు భత్యం పెంచడం జరిగిందని ఆయన తెలిపారు బీడీ కార్మికులకు ఒక వేయి బీడీలకు పది రూపాయల నలభై పైసలు, నెలసరి ఉద్యోగులకు 312 రూపాయలు, కాకర్లకు సైతం కరుబత్యం పెంచబడిందని ఆయన పేర్కొన్నారు. పెరిగిన కరువు బత్యం ఏప్రిల్ మాసం నుండి అమలు చేయబడతాయని బీడీ కంపెనీల యజమానులందరూ ఏప్రిల్ మాసం నుండి పెంచిన కరువు బత్యం కార్మికులకు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులకు ప్రతినెలా చేతినిండా పని ఇవ్వాలని నెలలో 24 రోజులు చేసి నిండా పని కల్పించాలని ఆయన కోరారు జీవన భృతి విడి కార్మికులందరికీ మంజూరు చేయాలని ఆ ప్రకటనలో కోరారు.

## భవిష్యత్తు ప్రణాళికలు.. ప్రత్యామ్నాయ పనులు

మెట్‌పల్లి, కోరుట్ల: మెట్‌పల్లి, కోరుట్ల డివిజన్లలో సమస్యలు పరిష్కరించి వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తు అందించేలా ఉత్తర తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ నడుం బిగించింది. భవిష్యత్తు ప్రణాళికలతో పాటు ప్రత్యామ్నాయ ఫీడర్ల అనుసంధానం, విద్యుత్తు ఉపకేంద్రాల ఆధునికీకరణ పనులను చేపడుతున్నారు. ఒకచోట సమస్య తలెత్తినా మరోచోట నుంచి సరఫరా కొనసాగేలా పనులు కొనసాగుతున్నాయి. రాబోయే అయిదేళ్ల కాలానికి డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని అదనపు ఉపకేంద్రాల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించారు. మెట్‌పల్లి విద్యుత్తు డివిజన్ పరిధిలో కోరుట్ల డివిజన్‌తో పాటు ఏడు రెవెన్యూ మండలాలు, నాలుగు ఆపరేషన్ సబ్‌డివిజన్లతో కలిపి 134 గ్రామాల్లో సేవలందిస్తున్నారు. అన్ని కేటగిరీలు కలిపి 2,15,609 సర్వీసులుండగా, కోరుట్ల, గోధూర్, కథలాపూర్‌లలో 132/33 కేవీ ఉపకేంద్రాలు, డివిజన్ పరిధిలో 33 కేవీ ఫీడర్లు 23, 33/11 కేవీ ఉపకేంద్రాలు 53, 11 కేవీ ఫీడర్లు 256లతో విద్యుత్తు సరఫరా కొనసాగుతోంది. ప్రధానంగా మూడో వంతు సర్వీసులు వ్యవసాయ పంపుసెట్లకు సంబంధించినవే. నాణ్యమైన విద్యుత్తు అందించడానికి ఇప్పటికే పల్లె, పట్టణ ప్రగతి, డీఎన్నార్ డ్రైవ్, గ్రామాల దత్తత కార్యక్రమాల్లో పలు చోట్ల పాత ఇనుప స్తంభాలు, కాలం చెల్లిన విద్యుత్తు తీగలతో పాటు ఉపకేంద్రాల్లో మరమ్మతు, వివిధ రకాల పనులు చేపట్టారు. ప్రస్తుతం భారీ వర్షాలు, ఈదురు గాలులు, బ్రేక్‌డౌన్ వంటి క్లిష్ట పరిస్థితుల్లో ఒక చోట సమస్య ఏర్పడినా విద్యుత్తు సరఫరాకు ఆటంకం కలగకుండా మరో చోట నుంచి నాణ్యమైన విద్యుత్తు అందించడానికి ప్రతి 33/11 కేవీ ఉపకేంద్రానికి ఒకట్రెండు ప్రత్యామ్నాయ ఫీడర్ల అనుసంధానంపై దృష్టిసారించారు. ఇప్పటికే మొగిలిపేట-దాంరాజ్‌పల్లి, యామాపూర్-రాఘవపేట, చౌలమద్ది-జగ్గాసాగర్, గోధూర్-మెట్‌పల్లి, వెల్లుల్ల-బండలింగాపూర్, కథలాపూర్-బొమ్మెన, రేగుంట-వీవీరావుపేట, కథలాపూర్-తాండ్ర్యాల, కథలాపూర్ 132కేవీ-కథలాపూర్ 33కేవీ, గోవిందారం-మేడిపల్లి, చిట్టాపూర్-వేంపేట, గోధూర్-డబ్బా నీటి శుద్ధికేంద్రం అనుసంధాన పనులు క్షేత్రస్థాయిలో పురోగతిలో ఉన్నాయి. రాబోయే అయిదేళ్ల కాలంలో డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని నాణ్యమైన విదుత్తు సరఫరా చేసే దిశగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశారు. డివిజన్ పరిధిలో కొత్త ఉపకేంద్రాలు, ఫీడర్లు, నియంత్రికల ఏర్పాటుకు సంబంధిత అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు.

# పదవ తరగతి పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

సిరిసిల్ల, మార్చి 22,(తెలంగాణ పత్రిక) రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని పదవ తరగతి పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కుసుమ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కృష్ణవేణి టాలెంట్ పాఠశాల, సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లోని పరీక్షా కేంద్రాల్లోని అన్ని గదులను సందర్శించి, పరీక్షలు జరుగుతున్న సరళిని పరిశీలించారు. ఎంత మంది హాజరు.. గైర్హాజరు అయ్యారు అనే వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రం లోపలికి అనుమతించవద్దని అన్నారు. క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు.



# జీ.డి. కె-2 ఇంక్లైన్ లో బిసి అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ





గోదావరిఖని:మార్చి22( తెలంగణ పత్రిక ప్రతినిధి )ఈరోజు సింగరేణి బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జి.డి.కే 2 ఇంక్లైన్ లో బిసి అసోసియేషన్ క్యాలెండర్ ను యునియన్ నాయకులకు, అధికారులకు, ఉద్యోగులకు పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి బి.సీ అసోసియేషన్ జి.డి.కే 2 ఇంక్లైన్ ఫిట్ సెక్రటరీ సల్కం రంజిత్ కుమార్ అధ్యక్షతన నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా జి.డి.కి 2 ఇంక్లైన్ ఉద్యోగులు బీసీ అసోసియేషన్ ప్రెసిడెంట్ వసంత్ కుమార్ మరియు బీసీ లైజనింగ్ ఆఫీసర్ పెరుమాళ్ళ శ్రీనివాస్, డాక్టర్ మధు లను శాలువాతో సన్మానించడం జరిగింది. బీసీ ఐక్యత లో ఉండే శక్తిని వివరిస్తూ సింగరేణి బీసీ ఉద్యోగులు కలిసికట్టుగా ఉంటూ బీసీ అభ్యున్నతికి పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి జనరల్ సెక్రెటరీ పూట్ల దేవాచారి, ట్రెజరర్ దేవులపల్లి రాజేందర్, వైస్ ప్రెసిడెంట్ చందా శ్రీనివాస్, చిందం శ్రీనివాస్ కోలా మల్లేశం హనుమాన్ల నవీన్ మరియు అన్ని మైన్ కార్యదర్శులు నాయకులు పాల్గొన్నారు.

# మెడికల్ షాపును ప్రారంభించిన కేకే మహేందర్ రెడ్డి

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 22 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో ఎస్ ఎస్ మెడికల్ షాప్ ని శనివారం రోజున సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చా%శీ%ర్జి కేకే మహేందర్ రెడ్డి ప్రారంభించారు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కొత్తపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు మేడ భాస్కర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి ఆజాము మాజీ సర్పంచ్ అక్క పెల్లి రాజనర్సింహారెడ్డి మాజీ ఉపసర్పంచ్ కుకునూరు రాజనర్స్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు గుర్రం రాజాగౌడ్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దూరు గణేష్ ఎలక రాజు చింతల అనిల్ కుమార్ అరటి శ్రీకాంత్ అబ్బ తిని బాలయ్య ఎండి షారుక్ తదితరులు పాల్గొన్నారు



# నూతన ఎస్సై సురేందర్‌కు ఘన సన్మానం

చొప్పదండి, తెలంగాణ పత్రిక, మార్చి 22. చొప్పదండి ఎస్ ఐ గా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన మామిడాల సురేందర్ ను మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.



# భారీ వర్షానికి దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

చొప్పదండి, తెలంగాణ పత్రిక, మార్చి 22. చొప్పదండి మండలం కొలిమికుంట గ్రామంలో శుక్రవారం కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను మండల కాంగ్రెస్ నేతలు క్షేత్రస్థాయిలో పరిశీలించారు . అనంతరం వారు మాట్లాడుతూ రైతులు అధైర్య పడొద్దని ప్రభుత్వ పరంగా తగిన సహాయాన్ని అందచేసేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్,మాజీ కౌన్సిలర్ కొట్టే అశోక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, ముద్దం తిరుపతి గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, గుర్రం రమేష్ గౌడ్, గుర్రం రాజేందర్ రెడ్డి, తోడెటి డేవిడ్, మావురపు రాములు, కడారి శంకర్, గుంటి స్వరూప, చుప్ప శ్రీనివాస్, పెరుమండ్ల రవీందర్,రమణ రెడ్డి,



పెద్ది రాజేందర్, పెద్ది శ్రీనివాస్, దొంగరిరమేష్, మారం శ్రీనివాస్, కూకట్ల తిరుపతి, నల్లాల అఖిల్, సత్తు శ్రీనివాస్, ఆకుల సురేష్,ఎండి రజాక్, విద్యాసాగర్, కల్లెపెల్లి అజయ్ బాబు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 22 కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల వేళ రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని రైతు ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షుడు బద్దం మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు కథలాపూర్ మండలం భూషణరావుపేట్ గ్రామంలో రైతులతో మాట్లాడారు ఈనెల 24న అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి రైతుల అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు పుండ్ర జనార్దన్ రెడ్డి, గంగారెడ్డి, రాజారెడ్డి, వినోదరావు, రైతులు పాల్గొన్నారు



# ఒకే దేశం ఒకే ఎన్నిక గొప్ప చారిత్రాత్మకం

**- బిజెపి మండల అధ్యక్షులు గంట అశోక్**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 22రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గంట అశోక్ పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ఒకే దేశం ఒకే ఎన్నిక జమిలి ఎన్నికలు జరిగే విధంగా దేశంలో గొప్ప సంస్కరణ చేయడానికి భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆలోచన మేరకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ జిల్లా శాఖ ఆదేశాల మేరకు ఈరోజు భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా కన్వీనర్ మల్లారం సంతోష్ రెడ్డి పాల్గొన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే ఆర్థికపరమైన నష్టాలు ఉండవని దేశంలో అన్ని రాష్ట్రాల తోపాటు దేశ ప్రజలపై ఎలాంటి ఆర్థిక భారం పడకుండా ఉండాలని ఉద్దేశంతో పాటు ఎన్నికలు జరిగిన ప్రతిసారి ఎన్నికల కోడ్ ఉ ండటం వల్ల అభివృద్ధి ఆగిపోతుందని దేశ ప్రజల సమయం కూడా వృధా కాకుండా ఉండాలని ఉద్దేశంతోనే మాజీ రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ అధ్యక్షతన దేశంలో ఈ గొప్ప సంస్కరణ అమలు చేయాలని దీనిపై రాష్ట్ర ప్రజలకు మరియు మేధావులకు విద్యార్థులకు ప్రతి



ఒక్కరికి అవగాహన కల్పించడం కోసమే ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దేవేందర్ యాదవ్ మండల కన్వీనర్ గడ్డమీద ప్రసాద్ రెడ్డి కో కన్వీనర్ డాక్టర్ సత్యనారాయణ కోడె రమేష్ పత్తి స్వామి కృష్ణ కాంత్ యాదవ్ మద్దుల రాజిరెడ్డి శ్రావణ్ యాదవ్ పెద్దూరి పరుష గౌడ్ విగ్నేష్ గౌడ్ దేవేందర్ గౌడ్ ఆంజనేయులు మల్లేష్ యాదవ్ గుర్రపు నాగరాజుగౌడ్ మంద శ్రీనివాస్ పుల్యా నాయక్ స్వామి దేవేందర్ యాదవ్ సర్వోత్తమ్ అన్వేష్ యాదవ్ దేవేందర్ నాయక్ నరేష్ నవీన్ తదితరులు పాల్గొన్నారు

# జీవుల మనుగడ కోసం జలం పోస్టర్ ఆవిష్కరణ

హుజురాబాద్ మార్చి 22 (తెలంగాణ పత్రిక) జీవుల మనుగడ కోసం జలం "గోడప్రతి ని మానేరు పర్యావరణ సమితి, సర్వోదయ సేవా సమితి, కరీంనగర్ జిల్లా ఆవోప ల బాధ్యులు ఆవిష్కరించారు. శనివారం స్థానిక వైశ్య భవన్ లో మానేరు పర్యావరణ సమితి, సర్వోదయ సేవా సమితి, కరీంనగర్ జిల్లా ఆవోప ల బాధ్యులు తోట లక్ష్మణ్ రావు, గంజి స్వరాజ్ బాబు, కన్న కృష్ణ, సామనారాయణ, కొమురవెల్లి వెంకటేశం లు హాజరై మాట్లాడారు భూగర్భ జలాలను పెంచడం, వర్షపు నీటిని ఒడిసిపట్టి ఆ నీటిని సక్రమంగా వినియోగించడం, దుర్వినియోగాన్ని అరికట్టడం , అంతేగాక నీటి విలువను తెలియజేస్తూ భావితరాలకు తాగు, సాగునీరు లభ్యంగా ఉ ండే విధంగా చూసుకోవాలనీ, ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటి వాటి సంరక్షణ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి




దశరథం, కొత్త ప్రకాష్, రామేశం, శేఖర్, శివ కుమార్, సుదర్శన్, నవీన్ తదితరుల పాల్గొన్నారు.

# మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా కుడెల్లి ప్రవీణ్ కుమార్ మాదిగ నియామకం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 22 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట్ మండలం ముస్తఫానగర్ గ్రామానికి చెందిన మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధికార ప్రతినిధి కుడెల్లి ప్రవీణ్ కుమార్ మాదిగ ని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు రేగుంట సునీల్ మాదిగ తెలిపారు రాష్ట్ర అధ్యక్షులు సునీల్ మాట్లాడుతూ శుక్రవారం రోజున కరీంనగర్ లో జరిగిన కోర్ కమిటీలో ఈ నిర్ణయం తీసుకున్నామని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా బాధ్యతల తోపాటు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ గా పూర్తి స్థాయి కమిటీల ఏర్పాటు మరియు కార్యచరణ అమలుకు కృషి చేయాలని ఉద్యమ కార్యాచరణలో కుడెల్లి ప్రవీణ్ కుమార్ మాదిగ



సేవలను గుర్తించిన మా రాష్ట్ర కమిటీ ఈ నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం ఉద్యమ కార్యచరణ అమలుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నూతనంగా నియమింపబడ్డ కూడెల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నాపై విశ్వాసముంచి నాకు ఇంత పెద్ద బాధ్యతను అప్పజెప్పిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ రాష్ట్ర మాదిగ హక్కుల దండోరా కోసం పోరాటం చేస్తానని తెలిపారు

# వ్యవసాయ పరిశోధన స్థానం, దత్తత గ్రామంలో ప్రపంచ జల దినోత్సవ వేడుకలు, క్షేత్ర సందర్శన

కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 22 ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విద్యాలయం యొక్క వ్యవసాయ పరిశోధన స్థానం, కరీంనగర్ వారి ఆద్వర్యంలో దత్తత గ్రామమైన కొత్తపల్లి మండలం లోని నాగుల మల్యాల్ గ్రామంలో ప్రపంచ జల దినోత్సవ వేడుకలలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఇందులో భాగంగా వ్యవసాయ పరిశోధన స్థానం, కరీంనగర్ శాస్త్రవేత్త డా. పి .మధుకర్ రావు రైతులని ఉద్దేశిస్తూ మానవ జీవన శైలిలో నీటి ప్రాముఖ్యతని వివరిస్తూ, వరిలో నీటి యాజమాన్యం, వినియోగాన్ని పెంచేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. తదుపరి సీనియర్ శాస్త్రవేత్త డా . ఏ .విజయభాస్కర్ వివిధ పంటలలో చీడ పీడ నివారణ చేర్యలకు గాను చేప్పట్టవలసి నీటి యాజమాన్యం గురించి వివరించారు. తదుపరి వ్యవసాయ పరిశోధన స్థానం, కరీంనగర్ శాస్త్రవేత్త డా. జి . ఉషారాణి వివిధ పంటలలో నీటి ఆధా ప్రక్రియలను, బిందు – తుంపర సేద్యం పద్ధతులను పాటిస్తూ నీటిని నిల్వ చేసి భావి తరాలకు అందించాలని సూచించారు. తదుపరి ఎఫ్ఎంసి కంపెనీ



సిబ్బంది వారి ఉత్పత్తుల గురించి వివరించారు. అనంతరం రైతుల పొలాలు సందర్శించి తగిన నివారణ చెర్యలు తెలపటం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మండల వ్యవసాయ అధికారి మామిడి కృష్ణ , వ్యవసాయ విస్తరణ అధికారి తిరుపతి, ఎఫ్ఎంసి సిబ్బంది క్రాంతి, కొండాపూర్, నాగుల మల్యాల్, బద్దిపల్లి గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# నేషనల్ హ్యూమన్ రైట్స్ మండల కమిటీ నియామకం



కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 22ఈరోజు కొండగట్టులో జరిగినటువంటి (నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ) జగిత్యాల జిల్లా అన్ని మండలాల కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది దీనిలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మొగుళ్ళ భద్రయ్య మరియు జిల్లా అధ్యక్షుడు కాసారపు శ్రీనివాస్ మండలాల కమిటీలను ఏర్పాటు చేసి నియామక పత్రాలను అందజేయడం జరిగింది కథలాపూర్ మండలం అధ్యక్షుడిగా ఇప్పపెల్లి గ్రామానికి చెందిన గండి రాజేశం ,ఉపాధ్యక్షులుగా మల్యాల ప్రశాంత్ , జనరల్ సెక్రెటరీగా బుర్ర మనోజ్ కుమార్ , జాయింట్ సెక్రటరీగా మర్రిపల్లి గణేష్ , జాయింట్ సెక్రటరీగా గాంధారి నితిన్ నియమించబడ్డారు

# అది దొంగల ముఠా సమావేశం...

- స్టాలిన్ సర్కార్ రూ.వెయ్యి కోట్ల లిక్కర్ స్కాంకు పాల్పడింది
- లిక్కర్ దొంగలు చంబల్ లోయ ముఠా లెక్క ఒక్కటయ్యారు
- డీలిమిటేషన్ పై నిర్ణయమే జరగలే... అన్యాయం జరిగిందని ఎట్లా అంటారు?
- కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే...అందుకే రెండు పార్టీలు కలిశాయి
- 6 గ్యారంటీలపై దారి మళ్లించడానికి కాంగ్రెస్ డైవర్షన్ పాలిటిక్స్
- అవినీతి స్కాంల నుండి బయటపడేందుకే బీఆర్ఎస్ కాంగ్రెస్ తో కలిసిపోయింది
- ఆ పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పడం తథ్యం
- రాజకీయాలు మాని... రైతులను ఆదుకోండి
- అకాలవర్షాలతో రైతులకు తీరని నష్టం వాటిల్లింది
- తక్షణమే పంట నష్టంపై అంచనా వేసి నివేదిక ఇవ్వండి
- రైతులకు యుద్ధ ప్రాతిపదికన నష్ట పరిహారం అందించండి
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ 'హాట్' కామెంట్స్
- కరీంనగర్ లోని చామన్ పల్లిలో అకాల వర్షాలతో నష్టపోయిన పంటల పరిశీలన



కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 22:డీలిమిటేషన్ పేరుతో చెన్నైలో స్టాలిన్ అధ్యక్షతన జరిగేది దొంగల ముఠా సమావేశమని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. "ఆ సమావేశంలో పాల్గొనే పార్టీలు లిక్కర్ దందాతో దొరికినోళ్లే. స్టాలిన్ ప్రభుత్వం కూడా రూ.వెయ్యి కోట్ల లిక్కర్ స్కాంకు పాల్పడింది. ప్రజలు స్టాలిన్ ప్రభుత్వంతో విసిగిపోయారు. తెలంగాణలోనూ అవినీతి పాలన, 6 గ్యారంటీల పేరుతో చేసిన మోసాలవల్ల జనం కాంగ్రెస్ అంటేనే అసహ్యించుకుంటున్నారని చెప్పారు. గత పదేళ్ల పాలనలో చేసిన అవినీతి స్కాంల నుండి తప్పించుకునేందుకే బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ తో కలిసి పనిచేస్తోందన్నారు. రెండు పార్టీలు ఒక్కటేననే విషయం మరోసారి రుజువైందన్నారు. ఆయా పార్టీలన్నీ డీలిమిటేషన్ పేరుతో దక్షిణాదికి అన్యాయం చేస్తున్నారంటూ మోదీ ప్రభుత్వంపై బురదచల్లుతూ స్వార్థ రాజకీయాలు చేస్తున్నాయన్నారు. అసలు డిలిమిటేషన్ పై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదన్నారు. గైడ్ లైన్స్ కూడా రూపొందించిన అంశంపై అవాకులు చవాకులు పేలడం సిగ్గు చేటన్నారు. ఈ విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, డీఎంకే, ఆప్ పార్టీల తీరు 'ఆలు లేదు..చూలు లేదు..అల్లుడి పేరు సోమలింగం"అన్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. శనివారం కరీంనర్ లోని చామనపల్లిలో బండి సంజయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ చెన్నైలో డీఎంకే ఆధ్వర్యంలో జరుగుతున్న డీలిమిటేషన్ మీటింగ్ తీరును తీవ్రస్థాయిలో తప్పుపట్టారు. దోచుకున్నది దాచుకోవడానికి, అవినీతి స్కాంల నుండి బయటపడే దానిపైనే చెన్నైలో స్టాలిన్ ఆధ్వర్యంలో సమావేశం జరిగిందని ఎద్దేవా చేశారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాదిలో సీట్లు తగ్గే ప్రసక్తే ఉండదని పార్లమెంట్ లోనే కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్ స్పష్టం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా సంజయ్ గుర్తు చేశారు. డీలిమిటేషన్ పై కేంద్ర ప్రభుత్వం ఇంతవరకు ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదని స్పష్టం చేశారు. గైడ్ లైన్స్ కూడా వెలువడని అంశంపై ఏది పడితే అది మాట్లాడుతూ దక్షిణాదికి అన్యాయం జరుగుతోందంటూ ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టాలనుకుంటున్నారని మండిపడ్డారు. ఎవరెన్ని కుట్రలు చేసినా దక్షిణాదిలో వికసించేది కమలమేనని ఉద్ఘాటించారు. తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమన్నారు. బీజేపీ అధికారంలోకి రాగానే గతంలో ఇచ్చిన హామీ మేరకు పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం ఉచితంగా అందిస్తామని ప్రకటించారు. తాను బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పగ్గాలు చేపట్టబోతున్నానంటూ జరుగుతున్న ప్రచారమంతా ఒట్టిదేనని చెప్పారు. "నేను రాష్ట్ర అధ్యక్ష పదవి రేసులో లేను. జాతీయ



నాయకత్వం, మోదీగారు నాకు కేంద్ర మంత్రి బాద్యతలు అప్పగించారు. మీడియా, సోషల్ మీడియాలో జరిగే ప్రచారాన్ని నమొద్దు. రాష్ట్ర అధ్యక్ష పదవిపై జరుగుతున్న ప్రచారమంతా ఒట్టిదే. ఎందుకంటే జాతీయ నాయకత్వం ఇంకా ఏ నిర్ణయమూ తీసుకోలేదు. పార్టీ ఏ నిర్ణయం తీసుకున్నా అమలు చేయడమే క్రమశిక్షణ కలిగిన బీజేపీ కార్యకర్తల పని"అని పేర్కొన్నారు.తాను గతంలోనే పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశానని, కార్యకర్తలతో కలిసి అనేక పోరాటాలు చేశానని చెప్పుకొచ్చారు. 8 ఎంపీ, 8 ఎమ్మెల్యే, 3 ఎమ్మెల్సీ సీట్లతో బీజేపీ రాష్ట్రంలో బలంగా ఉందన్నారు.కేసీఆర్ మళ్లీ జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పబోతున్నారంటూ మాజీమంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను బండి సంజయ్ తనదైన శైలిలో తిప్పికొట్టారు. "మహారాష్ట్ర ఎన్నికల టైంలో ఇట్లనే మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు సంచులు పంపి ఇట్లనే మాట్లాడారు. ఏమైంది. జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పుతానని ప్రగల్భాలు పలికిన కేసీఆర్ ఇయాళ ఫాంహౌజ్ లో గడ్డి పీకుతున్నడు. మళ్లీ జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పడం ఇక కల్ల"అని వ్యాఖ్యానించారు.

## అకాల వర్షాల వల్ల పంట నష్టం రైతుల ఆవేదన



సారంగాపూర్ (తెలంగాణ దినపత్రిక) మార్చి 22 తెలంగాణలో వాతావరణం పూర్తిగా మారిపోయింది. శుక్రవారం సాయంత్రం ఉత్తర తెలంగాణలోని చాలా జిల్లాల్లో భారీ వర్షం కురిసింది. అంతేకాకుండా%ొ% ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షం రావటంతో%ొ% పంట నష్టం వాటిల్లింది. వడగళ్ళు కురిసి అన్నదాతలకు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. వరిపంటతో పాటు మామిడి కాయలు, పూత రాలిపోయాయి. జగిత్యాల జిల్లాలోని సారంగాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో వడగళ్ల వాన పడింది. ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం పడింది. ఈ అకాల వర్షాలతో రైతులు%ొ% ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో వర్ష బీభత్సం సృష్టించింది. ఈదురుగాలులతో కూడిన వర్షం పడటంతో పలుచోట్ల చెట్లు నేల కూలాయి.పలు మండలాలకు కరెంట్ నిలిచిపోయింది.అకాల వర్షం అన్నదాతలను ఆందోళనకు గురి చేసింది. మరో రెండు రోజులపాటు పలుచోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించడంతో పంటలు చేతి కందుతాయో లేదోనని ఆవేదన చెందుతున్నారు.

## కేంద్ర ప్రభుత్వ (ఎస్.ఎం.ఏ.ఎం) కింద మహిళ రైతులకు రాయితీ సద్వినియోగం చేసుకోవాలి.

బీర్పూర్(తెలంగాణ దినపత్రిక) మార్చి 22 కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ యాంత్రీకరణ ఉప పథకం (ఎస్.ఎం.ఏ.ఎం) కింద మహిళ రైతులకు రాయితీ మీద కింద తెలిపినా పరికరాలు అందుబాటులో ఉన్నాయి. బ్యాటరీ స్ప్రే పంపులు - 3.తైవాన్ స్ప్రే పంపులు - 3. రోటవేటర్ - 1డిస్క్ హ్యారో/ఎం.బి ప్లో/కేజ్ వీల్స్/కల్టివేటర్లు - 2 కావాల్సిన మహిళా రైతులు కింద తెలిపినా జిరాక్స్ తీసుకుని సారంగపూర్ మండలం రైతువేదికలో దరఖాస్తుచేసుకోగలరు.అప్లికేషన్ ఫారం..పాస్ పోర్టు సైజ్ ఫోటో..పట్టా పాస్ పుస్తకం జిరాక్స్.ఆధార్ కార్డు జిరాక్స్,రోటవేటర్,కల్టివేటర్ కి ట్రాక్టర్ ఆర్.సి జిరాక్స్ పెట్టాలి.దరఖాస్తు కి చివరి తేదీ. 25/03/2025.మండల వ్యవసాయ అధికారి ప్రదీప్ రెడ్డి తెలిపారు.

## వారవారం వైభవంగా కొనసాగుతున్న ప్రసాద వితరణ కార్యక్రమాలు..



**- అమ్మ ఫౌండేషన్- మల్లారెడ్డిపల్లి..**

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, మార్చి 22.వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలోని పెద్దమ్మ తల్లి దేవాలయంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో ప్రతి శుక్రవారం అన్నప్రసాద వితరణను దాతల సహకారంతో చేయుచున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం 5 వ వారం కీబీశేబీలు, చిరుత రామదాసు- శాంతమ్మ గార్ల జ్ఞాపకార్థం వారి కుమారుడు కోడలు చిరుత వెంకటేశ్వర్లు - ఆదిలక్ష్మి దంపతులు కూతుర్లు: పంజా మౌనిక, చిరుత హిమజ గ్రామం కోరుకొండపల్లి ,మండలం: కేసముద్రం, జిల్లా :మహబూబాబాద్ వాస్తవ్యులు మరియు కర్రె రాజయ్య తండ్రి నర్సయ్య (సింగరేణి రిటైర్డ్ ఉద్యోగస్తులు) గ్రామం: మల్లారెడ్డిపల్లి, మండలం: వీణవంక, జిల్లా కరీంనగర్ వాస్తవ్యులు అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ..ఇక్కడ స్వయంబు వెలసిన శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రతి శుక్రవారం అన్న ప్రసాద వితరణ చేసి రాత్రి 8 గంటల నుండి 10గంటల వరకు గణేష్ కళాబృందం వారిచే భజన కార్యక్రమంనిర్వహిస్తున్నామన్నారు. ఈ ఆలయంలో ప్లాస్టిక్ రహితంగా పర్యావరణాన్ని కాపాడే దిశగా ప్రయత్నం చేస్తూ పేపర్ ప్లేట్లు గాని, ప్లాస్టిక్ గ్లాసులు గాని వాడకుండా మోదుగు ఇస్తార్లలో భోజనం వడ్డిస్తున్నామని తెలియజేశారు. ఈ మంచి కార్యక్రమానికి దాతలు సహకరించాలని కోరినారు. అమ్మ వారి ఆశీస్సులు ఎల్లవేళలా భక్తులు పైన ఉండాలనిప్రార్థిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే పార్లమెంట్లో బిల్లు ఆమోదింప చేయండి

**- బీజేపీ ఎంపీ లను డిమాండ్ చేసిన సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ కే .కే మహేందర్ రెడ్డి**

సిరిసిల్ల టౌన్ మార్చి 22(తెలంగాణ పత్రిక)బీసీ కుల గణనకు చట్టబద్ధత కల్పించి తెలంగాణ ప్రజలకు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టు కుందని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. సిరిసిల్లలో శివనగర్ లోని కాంగ్రెస్ కార్యాలయంలో కేకే విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ ప్రజల విలక్షణ తీర్పుతో, గత అప్రజాస్వామిక నిరంకుశ ప్రభుత్వాన్ని ఓడించి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా పాలన కు బాటలు వేయడానికి కృషి కొనసాగుతుందని అన్నారు. అధికారంలోకి రాగానే ఇనుప కంచెలను తొలగించి ప్రగతి భవన్ అనే పేరు పెట్టుకుని విలాసవంతమైన జీవితాన్ని గడిపిన పాలకుల యొక్క దుష్ట పరిపాలనను అంతమొందించి జ్యోతిబా పూలే భవనగా పేరు మార్చినట్టు తెలిపారు. ఇచ్చిన 6 గ్యారంటీల హామీలను నిలబెట్టుకునే దిశగా ప్రభుత్వం ముందుకెళ్తోంది అన్నారు. గత విఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థిక విధ్వంసానికి ఆర్థిక దోపిడీకి పాల్పడిందన్నారు. ఈ రాష్ట్రాన్ని దివాలా తీసినప్పటికీ కూడా ఒక్కొక్క మెట్టుగా వాటి అన్నింటిని అధిగమిస్తూనే ఇవాళ ప్రజలకు ఇచ్చిన హామీని సోనియా గాంధీ , రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ లను క్రమంగా నెరవేరుస్తున్నట్టు తెలిపారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఎప్పుడు కనివిని ఎరిగిన రీతిలో రాహుల్ గాంధీ ఏదైతే చెప్పారో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే, ఎవరి వాటా ఎంత ఎవరి కోటా ఎంత తప్పకుండా జరగాలని బిసి కులగణను చేపట్టాలని చెప్పడం జరిగిందో అసెంబ్లీ సాక్షిగా పార్లమెంటుకు సీఎం రేవంత్ రెడ్డి పంపించారన్నారు . దీనిని బట్టి కాంగ్రెస్ పార్టీకి బీసీల పట్ల నిబద్ధత ఎంత ఉందో తేటతెల్లమైందన్నారు పార్లమెంటులో దానికి చట్టబద్ధత కల్పించే బాధ్యత బిజెపి ఎంపీ కేంద్ర మంత్రి బండి సంజయ్ ఇతర తెలంగాణ బిజెపి ఎంపీ లదని పేర్కొన్నారు. గత ప్రభుత్వం సమగ్ర కులగణన సర్వే చేసి సంకలో పెట్టుకుందని ఎద్దేవా చేశారు. రాజకీయ లబ్ధి పొందడానికే ప్రయత్నించారని ఆరోపించారు. బీసీ కులగనణ లో తప్పులు జరిగాయని బిఆర్ఎస్ నేతలు అంటున్నారని, అసలు సర్వేలోనే వారు పాల్గొనలేదని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ సమస్యను కూడా ఒక కొలిక్కి ఒక కొలిక్కి తీసుకువచ్చిన తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని అన్నారు. గత ప్రభుత్వాలు ఓట్లు, సీట్ల రాజకీయాలే చేశాయని విమర్శించారు. గత పాలకులు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేదు సరి కదా ఫామ్ హౌస్ లు, ఆర్థిక దోపిడీలకే పాల్పడ్డారని ఆరోపించారు. పంచభూతాలలో దేనిని వదల లేదన్నారు. బిఆర్ఎస్ బీజేపీ పార్టీలు నాణానికి రెండు వైపుల వంటి వారని బీసీ బిల్లుకు, ఎస్సీ వర్గీకరణకు పూర్తిస్థాయిలో మద్దతు ఇవ్వాలని డిమాండ్



చేశారు.గత పదేళ్లలో తాము చేసిన దోపిడీ సొమ్ముతో సోషల్ మీడియా ద్వారా విషాన్ని చిమ్ముతూ తమ అక్కసును టిఆర్ఎస్ నేతలు ప్రదర్శిస్తున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వ్యవసాయం, విద్య తదితర రంగాలకు బడ్జెట్లో గతంలో ఎప్పుడూ లేని విధంగా కేటాయింపులు చేస్తే దీనిపై కూడా సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని విమర్శించారు. అవన్నీ కూడా అక్కసు తో చేసిన వ్యాఖ్యలేనని పేర్కొన్నారు. ఇందులో చొప్పదండి ప్రకాష్, గడ్డం నరసయ్య, ఆకునూరి బాలరాజు, వెలుముల స్వరూప రెడ్డి కాముని వనిత, గోనె ఎల్లప్ప, ఎల్లె లక్ష్మీనారాయణ, కత్తెర దేవదాసు, సుర దేవరాజు, కమలాకర్వ రావు, నేరెళ్ల శ్రీకాంత్, కుడిక్యాల రవీందర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# మహనీయుల జయంతి వేడుకల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**

సిరిసిల్ల, మార్చి 22,(తెలంగాణ పత్రిక )రాజన్న సిరిసిల్ల జిల్లాలో భారత రత్న అవార్డు గ్రహీతలు జగ్జీవన్ రామ్ జయంతి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వంటి మహనీయుల జయంతి వేడుకలు నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మహనీయుల జయంతి వేడుకలు నిర్వహణపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాలతో ఏప్రిల్ 5న బాబు జగ్జీవన్ రామ్ జయంతి, ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కట్టుదిట్టంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లను అధికారులు ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని అన్నారు. జిల్లా కేంద్రంలో మహనీయుల జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జయంతి వేడుకలకు అన్ని వర్గాల ప్రజలను ఆహ్వానించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం నుంచి వేడుకలకు సంపూర్ణ ఏర్పాట్లు చేస్తామని అన్నారు. గ్రామ పంచాయతీ నిధుల నుంచి గ్రామాలలో ఉన్న అంబేద్కర్ విగ్రహాల



వద్ద అలంకరణ, పూల మాల వేయడం వంటి పనులు చేయాలని కలెక్టర్ సూచించారు. వేములవాడ లో కాంస్య అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కోసం 16 లక్షల నిధులు మంజూరు చేసి టెండర్లు పిలిచామని కలెక్టర్ తెలిపారు. అంబేద్కర్ జయంతి, జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల కార్యక్రమాల వివరాలతో కూడిన పోస్టర్లు తయారు చేయాలని కలెక్టర్ అన్నారు.అంబేద్కర్ జయంతి, జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల సందర్భంగా సాధారణ ప్రజల రవాణా కు ఎటువంటి ఇబ్బందులు కాకుండా రోడ్ బ్లాక్ జరగాలని, ప్రజలకు వాహనదారులకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిఎస్పి చంద్రశేఖర్ రెడ్డి ఇన్చార్జి ఎస్సీ వెల్ఫేర్ అధికారి రాజా మనోహర్ ఈడిఎస్సీ కార్పొరేషన్ స్వప్న ఏ ఎస్. డబ్ల్యూ ఓ, విజయలక్ష్మీ , వివిధ ఎస్సీ ఎస్టీ కుల సంఘాల నాయకులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం



**- రక్త దాన శిబిరం ని ప్రారంభిచిన వేములవాడ టౌన్ %డ% రూరల్ ఇన్స్పెక్టర్ లు వీర ప్రసాద్, శ్రీనివాస్,రూరల్ ఎస్ ఐ మారుతీ.**

వేములవాడ,మార్చి,22, తెలంగాణ పత్రిక.రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవండి ఫౌండేషన్ అధ్యక్షులు గోడిసెల తిరుపతి గౌడ్. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం నందు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ఏప్రిల్ 7 ని పురస్కరించుకొని ముందుగానే రక్త దాన శిబిరం ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో 60 మంది రక్త దాతలు పాల్గొని రక్త దానం చేశారు అని ఫౌండేషన్ అధ్యక్షులు గొడిశెల తిరుపతి తెలిపారు.ఈ సందర్భంగా డా ఎం చీకోటి సంతోష్ కుమార్ మాట్లాడుతూ యువ ఫౌండేషన్ సేవలు అభినందనీయం. ప్రతీ ఒక్కరు మంచి నడవడిక కలిగి ఉండాలి అని,ఆరోగ్యం ఉండాలంటే మంచి ఆహారపు అలవాట్లు కలిగి ఉండాలి అని , యువత చెడు వ్యాసనాలకు లోను కాకుండా డ్రగ్స్ (గంజాయి ) కి అలవాటు పడి ఆరోగ్యం పాడుచేసుకొని బంగారు భవిష్యత్ ని నాశనం చేసుకోవద్దు అని, సమాజ సేవ లో భాగంగా యువత ముందు కు వచ్చి స్వచ్ఛందంగా రక్త దానం చేయటం అభినందనీయం అని యువ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. రక్తదానం చేసిన మున్సిపల్ కమిషనర్ అన్వేష్. యువత డ్రగ్స్ కు నో చెప్పండి. ఈ కార్యక్రమం లో ఫౌండేషన్ వ్యవస్థాపకులు గొడిసెల రాజశేఖర్, ఫౌండేషన్ ఉపాధ్యక్షులు బొంగాని శ్రీకాంత్, జనరల్ సెక్రటరీ గడ్డం ప్రశాంత్, దూలం రామ్ కుమార్, రాకేష్, రాహుల్, గణేష్, హేమంత్, ప్రశాంత్ మరియు రక్త దాతలు పాల్గొన్నారు.



# టెస్టులనుండి సర్జరీలదాకా... అంతా ఉచితం

## - కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

- మెడిసిటీ యాజమాన్యం సేవలు అద్భుతం
- కరీంనగర్ ప్రజలంతా ఉచిత మెగా వైద్య శిబిరం సేవలు వినియోగించుకోండి
- ప్రైవేట్ ఆసుపత్రులపై సర్కార్ నియంత్రణ కొరవడింది
- రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆరోగ్యశ్రీ బకాయిలను చెల్లించాలి
- ఆయుష్మాన్ భారత్ ను తెలంగాణలో పక్కాగా అమలు చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే
- దేశవ్యాప్తంగా 40 కోట్ల మంది ఆయుష్మాన్ భారత్ కార్డులతో లబ్ది పొందుతున్నారు
- కరీంనగర్ చామనపల్లిలో 3 రోజుల ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభం






కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 22:వైద్యం అత్యంత ఖరీదైన ఈరోజుల్లో "ఉచిత మెగా వైద్య శిబిరం" ప్రారంభించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు మొదలు సర్జరీల దాకా అన్నీ ఉచితంగా సేవలందిస్తున్న మెడిసిటీ ఆసుపత్రి యాజమాన్యం సేవలు అద్భుతమని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు. శనివారం మధ్యాహ్నం కరీంనగర్ రూరల్ మండలంలోని చామన్ పల్లిలో మెడిసిటీ ఆసుపత్రి యాజమాన్యం 3 రోజులపాటు నిర్వహించే "ఉచిత మెగా వైద్య శిబిరం"ను బండి సంజయ్ కుమార్ ప్రారంభించారు. అన్ని రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షల కౌంటర్లను కలియదిరిగారు. నిపుణులైన డాక్టర్ల పర్యవేక్షణలో రోగులకు అందిస్తున్న సేవలను, మందుల సరఫరా కౌంటర్లను పరిశీలించారు. అనంతరం మెడిసిటి హాస్పిటల్ సిఇఒ ఇనిష్ మర్చంట్, జిల్లా అధ్యక్షులు క్రిష్ణారెడ్డి, నగర మాజీ మేయర్ సునీల్ రావు తదితరులతో కలిసి బండి సంజయ్ ప్రసంగించారు. చెవి, ముక్కు, గొంతు, చర్మవ్యాధులుసహా అన్ని రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించడంతోపాటు జనరల్ సర్జరీలకు సంబంధించిన టెస్టులన్నీ కూడా ఇక్కడ ఉచితంగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది. పేదలకు మంచి చేసే కార్యక్రమం. వాళ్ల ప్రాణాలను కాపాడే కార్యక్రమం. ఎందుకంటే డబ్బున్న వాళ్లు ఎట్లాగూ పెద్ద పెద్ద ఆసుపత్రులకు పోయి ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకుని చికిత్స చేయించుకుంటున్నారు. కానీ పేదలు అట్లా కాదు. వాళ్లకు అవగాహన తక్కువ. ఒకవేళ రోగమొచ్చినా టెస్ట్ చేయించుకోవడానికి డబ్బుల్లేక ఇబ్బంది పడుతుంటారు. మరికొందరు వ్యాధి ముదిరేదాకా నిర్లక్ష్యంగా ఉంటూ చావును కొనితెచ్చుకుంటున్నారు. ఎందుకంటే పేదలు, మధ్య తరగతి ప్రజలకు వ్యాధి నిర్ధారణే ఓ పెద్ద "పరీక్ష". ఇట్లాంటి వారి కోసమే 'ఉచిత మెగా వైద్య శిబిరాలు". ఉచితంగా ఆయా పరీక్షలు నిర్వహించడమే కాకుండా ఒకవేళ వ్యాధులేమైనా ఉన్నాయని తేలితే చికిత్స చేయడం తేలిక. ఆపరేషన్ చేయాల్సి వస్తే వాళ్లను బస్సుల్లో మెడిసిటీ ఆసుపత్రికి తీసుకుపోయి ఉచిత భోజన, వసతి కల్పిస్తారు. %వీ=×, జు% స్కాన్, %శ%-రే, రక్త పరీక్షలు కూడా ఉచితంగా చేస్తారు. అట్లాగే ఉచితంగా ఆపరేషన్ చేస్తారు. ఒకవేళ ఏదైనా ఇంప్లాంట్ అవసరమైతే మాత్రమే ఆసుపత్రి యాజమాన్యం దానికి అవసరమైన ఛార్జీలు వసూలు చేస్తారు. ఇంత మంచి అవకాశం కల్పిస్తున్న ఆసుపత్రి యాజమాన్యానికి, ముఖ్యంగా మెడిసిటి హాస్పిటల్ సిఇఒ శ్రీ ఇనిష్ మర్చంట్ కు నా ప్రత్యేక అభినందనలు. ప్రజలంతా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరుతున్నా.బాధాకరమేందంటే ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోకపోవడంవల్ల రోగాలు ముదిరిపోయేదాకా బయటపడటం లేదు. తద్వారా ప్రాణాలు పోతున్నాయి. హెపటైటిస్ వ్యాధితో ప్రతిరోజు 3వేల 500 మంది చనిపోతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆందోళన వ్యక్తం చేస్తోంది. క్షయ వ్యాధితో నిత్యం వేలాది మంది చనిపోతున్నారు. క్యాన్సర్ వ్యాధితో నిత్యం మృత్యువుతో పోరాడుతున్న వారు మన రాష్ట్రంలోనే లక్షల సంఖ్యలో ఉన్నారు. దీనికి కారణం వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోకపోవడమే.అట్లాగే గుండె పోటుతో చనిపోతున్న వారిలో కరీంనగర్, ఖమ్మం జిల్లాల ప్రజలే ఎక్కువగా ఉన్నట్లు అనేక గణాంకాలు చెబుతున్నాయి. అట్లాకాకుండా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించుకోవడంవల్ల ఆయా వ్యాధులున్నట్లు తేలితే మొదటి స్టేజీలోనే ఆ రోగాలను పూర్తిగా నయం చేయవచ్చు. ప్రాణాలను కాపాడటమే కాకుండా సాధారణ మనుషులుగా మార్చేలా చికిత్స మనకు అందుబాటులో ఉంది. కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ వంటి పథకాన్ని అమలు చేస్తోంది. 5 లక్షల రూపాయల వరకు ఉచితంగా చికిత్స చేయించుకునే అవకాశముంది. దేశంలోని 10 కోట్ల కుటుంబాలు.... అంటే దాదాపు 40 నుండి 50 కోట్ల మంది 'ఆయుష్మాన్ భారత్' కార్డు ద్వారా లబ్ది పొందుతున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య బీమా పథకం ఏదైనా ఉందంటే అది 'ఆయుష్మాన్ భారత్' మాత్రమే. అట్లాగే రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ స్కీం ద్వారా సేవలందిస్తోంది. అయితే ప్రైవేట్ ఆసుపత్రులకు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంవల్ల 'ఆరోగ్యశ్రీ' ద్వారా సేవలందించేందుకు చాలా ఆసుపత్రులు నిరాకరిస్తున్నాయి. ప్రభుత్వం తక్షణమే ఆరోగ్యశ్రీ బకాయిలను చెల్లించాలని కోరుతున్నా. తద్వారా పేదల ప్రాణాలను కాపాడాలని కోరుతున్నా. ఉచిత మెగా వైద్య శిబిరాలను నిర్వహిస్తున్న ప్రజల ప్రాణాలను కాపాడటంతో మెడిసిటీ డాక్టర్లు చేస్తున్న క్రుషి భేష్. వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయడంతోపాటు ఏమైనా వ్యాధులు ఉన్నాయని తెలిస్తే వాటికి చికిత్సకు అవసరమైన మందులు ఇవ్వడం, సర్జరీలు అవసరమైతే పేదలను ఉచితంగా బస్సుల్లో ఆసుపత్రికి తీసుకెళ్లి ఉచిత భోజన, వసతి సౌకర్యం కల్పించి ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ వంటి హెల్త్ కార్డులుంటే వారికి ఆపరేషన్లు నిర్వహించి పూర్తిగా ఆరోగ్యవంతులుగా మార్చి ఇంటికి పంపుతున్నారు. ఆసుపత్రి యాజమాన్యాన్ని, డాక్టర్లను, సిబ్బందిని మనస్పూర్తిగా అభినందిస్తున్నామని అన్నారు.

## యావత్ యువత దేశ అభివృద్ధి వైపు దృష్టి సారించాలి...



**- ఒక దేశం ఒక ఎలక్షన్ సంచలమైన ఆలోచన**
**- మంచిర్యాల ఆర్డీవో గూడూరి శ్రీనివాసరావు.**

గోదావరిఖని: మార్చి 22 ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)యువత అధిక శ్రమ తో తమ జీవితంలో అనుకున్న లైఫ్ గోల్స్ సాధించాలి అని మంచిర్యాల ఆర్డీవో గూడూరి శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు శనివారం గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ 2025 ముగింపు వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంచిర్యాల ఆర్డీవో శ్రీనివాసరావు హాజరైనారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆర్డిఓ మాట్లాడారు. నవ సమాజ నిర్మాణం యువతతోనే సాధ్యం అని తెలిపారు. ఒక దేశం ఒక ఎలక్షన్ సంచలమైన ఆలోచన అని , ఓటు ద్వారానే దేశ పురోగతి సాధ్యమవుతుంది అని అన్నారు. యూత్ రాజకీయం వైపు దృష్టి సారించాలి అని అన్నారు. సృజనాత్మకమైన ఆలోచనలతో దేశం అభివృద్ధి చెందుతుంది అని అన్నారు. విద్యార్థులు పాజిటివ్ ఆలోచనలతో చదువు పూర్తి చేసి ఉద్యోగం సాధించడం కోసం పోరాటపటి మలో ఎక్కడా కూడా కాంప్రమైజ్ కావొద్దు అని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ ఓజా, నోడల్ ఆఫీసర్ డాక్టర్ సాంబశివరావు, కల్చరల్ కోఆర్డినేటర్ డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ కిరణ్మయి, లెక్చరర్లు, అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# భూగర్భ జల శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవం






కరీంనగర్, మార్చి 22 (తెలంగాణ పత్రిక) ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా జిల్లా భూగర్భ జల శాఖ, కరీంనగర్ జిల్లా వారి నేతృత్వంలో ఆదరణ సేవా సమితి (స్వచ్ఛంద సంస్థ) వారి సహకారంతో తిమ్మాపూర్ రైతు వేదికలో రైతులు మరియు నీటి వినియోగదారులకు భూగర్భ జలాల సంరక్షణ మరియు పెంపుదలపై అవగాహణ సదస్సు నిర్వహించారు. ఈ అవగాహణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారిణి భాగ్యలక్ష్మి, పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. వ్యవసాయ శాఖ అదనపు సంచాలకులు శ్రీధర్, మండల వ్యవసాయ అధికారులు సురేందర్, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్, కిరణ్మయి, రాజు నాయుడు మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు కూడా పాల్గొన్నారు. ఐక్య రాజ్య సమితి యొక్క నీటి విభాగం ను ప్రతి సంవత్సరం మార్చి 22న ప్రపంచ నీటి దినోత్సవంగా జరుపుతున్నది. కాగా ఈ సంవత్సరం హిమనీనదాల సంరక్షణ ప్రధాన ఇతివృత్తంగా ప్రపంచ నీటి దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జిల్లా భూగర్భ జలాధికారి బి. శ్యామ్ ప్రసాద్ నాయక్ హిమాలయాలలోని హిమనీనదాల కరిగిపోవడం వలన జరిగే పరిణామాలపై వివరించారు. తదుపది రైతులతో మాట్లాడుతూ ప్రతి గృహస్తుడు తమ ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతని నిర్మించుకోవాలని, ఇంటి పై కప్పుపై పడిన వర్షపు నీటిని భూమిలో దాచుకునే విధంగా నిర్మాణాలు చేపట్టాలని తెలిపారు. పొలాలలో ఫారం పాండుల నిర్మాణం, చెక్ డ్యాంల నిర్మాణం గురించి తెలిపారు. వ్యవసాయ శాఖ అదనపు సంచాలకులు శ్రీధర్ మాట్లాడుతూ... రైతులు పాటించాల్సిన నీటి యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. తదుపరి తిమ్మాపూర్ మండల వ్యవసాయ అధికారి సురేందర్ పర్యావరణహితమైన ప్రాచీన వ్యవసాయ పద్ధతుల గురించి, తక్కువ నీటితో సాగు చేసే ఆరుతడి పంటల గురించి వివరించారు. మానకొండూర్ మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి వరి కి ప్రత్యామ్నాయంగా వేసుకోవలసిన వివిధ రకాల పంటల గురించి తెలుపుతూ తక్కువ నీటిని వాడుకుని అధిక దిగుబడి వచ్చే వ్యవసాయ పద్ధతుల గురించి వివరించారు. తదుపరి రైతు లు అడిగిన సందేహాలను జిల్లా భూగర్భ జలాధికారి మరియు వ్యవసాయ శాఖ అదనపు సంచాలకులు వివరణ చేస్తూ సమాధానాలు చెప్తూ రైతులను అవగాహణ కల్పించారు. ఆదరణ సేవా సమితి అధ్యక్షురాలు కర్రె పావని ప్రసంగిస్తూ నీటి సంరక్షణపై, ప్లాస్టిక్ వినియోగ నియంత్రణపై రైతులతో చర్చించారు. అనంతరం జల సంరక్షణ నీటి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో భూగర్భ జల శాఖ సహాయ హైడ్రాలజిస్టు ఎ. అభిలాష్ , సహాయ కెమిస్టు సి.హెచ్.అఖిల , సూపరిండెంట్ రెహమాన్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష, జరిమానా తప్పదు,తస్మాత్ జాగ్రత్త

**- వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్**
**- డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడిన 91 మందిలో 50 మందికి జరిమానా ,41 మందికి జైలు శిక్షలు, జరిమానాలు.**





వేములవాడ,మార్చి,22, తెలంగాణ పత్రిక. వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు 14 రోజులుగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 91మంది మందు బాబులు పట్టుబడగా వారిని వేములవాడ పోలీసులు శనివారం రోజున కోర్టులో ప్రవేశపెట్టగా 50 మంది మందుబాబులకు జరిమాన 41 మందికి జైలు శిక్షలు (ఇద్దరికి 07 రోజులు జైలు శిక్ష,07 గురికి మూడు రోజులు జైలు శిక్ష,05 గురికి ఐదు రోజులు జైలు శిక్ష,27 మందికి రెండు రోజుల జైలు శిక్ష మొత్తంగా (1,99,600/- రూపాయల) జరిమానా విధిస్తు వేములవాడ %జీఖీజవీ% మేజిస్ట్రేట్ జ్యోతిర్మయి తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు పట్టణ ఇన్స్పెక్టర్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఎస్.ఐ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు.ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ, ప్రతి రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని,ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అక్రమ అరెస్టు లు అప్రజాస్వామికం



**- బి ఆర్ స్ వి మండల అధ్యక్షుడు అవారి చందు**

గొల్లపల్లి మార్చి 23(తెలంగాణ పత్రిక)గొల్లపల్లి మండల కేంద్రం లో ప్రజాసమస్యలను ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నేతలను ముందస్తు అరెస్టు లతో నిర్బంధిస్తున్న తెలంగాణ ప్రభుత్వం.హైదరబాద్ లో అసెంబ్లీ ముట్టడి నేపథ్యం లో శనివారం బిఆర్ఎస్ వి మండల అధ్యక్షుడు అవారి చందును ముందస్తు అరెస్టు చేశారు ఈ సందర్భంగా అవారి చందు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో పోలీస్ లను అడ్డం పెట్టుకొని రేవంత్ రెడ్డి రాచరిక పాలన సాగిస్తున్నారు అన్నారు.ప్రజా సమస్యల గురించి మాట్లాడితే ముందస్తు అరెస్టు లు అని నిర్భందించడం అప్రజాస్వామికం అని అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే రానున్న రోజుల్లో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బోడ్ల గంగాధర్,చింతకుంట శ్రీనివాస్, ఆవుల సాయి, దత్తాద్రి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పన్ను, ఎల్ఆర్ఎస్ పై అధికారులు దృష్టి సారించాలి



**- అడిషనల్ కలెక్టర్ లత**

కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 22 గ్రామాల్లో ఇంటి పన్ను వసూలు ఎల్ఆర్ఎస్ పై అధికారులు దృష్టి సారించాలని అడిషనల్ కలెక్టర్ బీఎస్ లత పేర్కొన్నారు శనివారం కథలాపూర్ మండలం సిరికొండలో ఆమె పర్యటించారు పలు వాడల్లో అధికారులతో కలిసి తిరిగి ఇంటి పన్ను వసూళ్లు గురించి ఆరా తీశారు ఎల్ఆర్ఎస్ పై ప్రజలకు అవగాహన కల్పించి 100 శాతం పూర్తయ్యేలా అధికారులు చొరవ చూపాలన్నారు ఎంపీడీవో శంకర్, తహసిల్దార్ వినోద్ లు ఉన్నారు

# ప్రభుత్వ విప్ కు కృతజ్ఞతలు తెలిపిన వేములవాడ రూరల్ మండల అధ్యక్షుడు



వేములవాడ రూరల్,మార్చి,22, తెలంగాణ పత్రిక. ఈరోజు వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో మహిళా సంఘ భవనానికి స్లాబు వేయడం జరిగింది. స్లాబు నిర్మాణానికి గౌరవ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నిధుల నుండి 5 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. నిధులు కేటాయించిన ఎమ్మెల్యే గారికి గ్రామపక్షాన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వకలభరణం శ్రీనివాస్ , గ్రామ శాఖ అధ్యక్షులు మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాలకుర్తి పరశురాములు,రూరల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రోమాల ప్రవీణ్, ఏపిఎం చంద్రయ్య, మహిళా సంఘం అధ్యక్షులు సుమలత, మనేమ్మ మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# యువత రక్తదాన శిబిరంలో పాల్గొనడం అభినందనీయం

**- సీఐ వీరప్రసాద్**



వేములవాడ మార్చి 22 తెలంగాణ దినపత్రిక యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదాన శిబిరంలో పాల్గొనడం అభినందనీయమని వేములవాడ సీఐ వీర ప్రసాద్ అన్నారు. శనివారం వేములవాడ పట్టణంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ఏప్రిల్ 7ని పురస్కరించుకొని ముందుగానే రక్త దాన శిబిరం ఏర్పాటుచేసిన యువకులను అభినందించారు.కార్యక్రమంలో 60 మంది రక్త దాతలు పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు.

# రక్తదానం మహోన్నత కార్యం...

**- రక్తదానంతో ఆపదలో ఉన్న రోగులను రక్షించుకుందాం.. ప్రాణాలు కాపాడుదాం..**

**- రక్తదాన శిబిర బ్రోచర్ ఆవిష్కరణలో కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్**





కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 22:ఆపదలో ఉన్న రోగులకు రక్తదానం చేయడం ఎంతో అవసరమని, రక్తదానం మహోన్నత కార్యమని కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ అన్నారు.భరతమాత ముద్దుబిడ్డలు, ఫ్రీడమ్ ఫైటర్స్ భగత్ సింగ్ ,రాజ్ గురువు, సుకుదేవుల 94వ వర్ధంతి సందర్భంగా అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్నటువంటి రక్తదాన శిబిర బ్రోచర్ ను శనివారం రోజున కరీంనగర్లో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ యువత ను ఉద్దేశించి మాట్లాడారు. దేశ స్వాతంత్ర ఉద్యమ సమయంలో యువతకు దేశభక్తి, ప్రజల పట్ల గౌరవం , పేదవారికి సహాయం చేయాలనే మంచి గుణాలు ఉండేవని, ఆ గుణముతోటే వాళ్లు మహా పురుషులయ్యారన్నారు.కానీ నేటి యువత మహానుభావుల యొక్క త్యాగాలను సేవలను స్ఫూర్తిని ప్రేరణను పొందడం లేదని, చెడు నాగరికతకు చెడు అలవాట్లకు, బానిసలై వారి జీవితాలను పాడు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత పెడదారిన పడకుండా మంచి లక్ష్యంతో , ఆలోచనలతో ముందు కొనసాగాలన్నారు. సమాజానికి ఉపయోగపడే మంచి కార్యాన్ని తలపెట్టి ముందు కొనసాగుతు నీఫా ఆధ్వర్యంలో చేపట్టిన అంతర్జాతీయ రక్తదాన శిబిర ప్రోగ్రాంలను యువత సక్సెస్ చేయాలన్నారు . ప్రతి ఒక్కరు కూడా రక్తదానం చేయాలని, తల సేమియా చిన్నారులను ఆపదలో ఉన్నటువంటి బాధపడుతున్నటువంటి అనేకమంది రోగులను నేడు రక్షించుకోవాల్సిన అవసరం ఉందని , అందుకే రక్తదానంతో వారికి ప్రాణ బిక్షపెట్టండన్నారు . దేశం నాకేమిచ్చింది అనేది కాకుండా ఈ దేశానికి నేనేమి ఇచ్చాను అనేటువంటి నినాదంతో ముందుకెల్లి , మన కుటుంబాలు రక్షించుకొని, ఇతర కుటుంబాలకు కూడా చేయూత ఇవ్వాలని , ఇది ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా తీసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం ప్రోగ్రాంలో భాగంగా పట్టణంలోని వాగేశ్వరి డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సహకారంతో 60 మంది యువత దానం చేశారు. ఇట్టి ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రిన్సిపల్ కెప్టెన్ మధుసూదన్ రెడ్డి , ఎన్వైపి రాష్ట్ర అధ్యక్షులు కే యాదవరాజు, మాజీ కార్పొరేటర్ నిఫా రాష్ట్ర సెక్రటరీ కొలగాని శ్రీనివాస్ , కరీంనగర్ జిల్లా నిఫా అధ్యక్షులు శ్రీ గొల్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# పొట్టచేత పట్టుకొని పనిచేస్తున్న కార్మికులను అక్రమ అరెస్టులు చేయడం ఇందిరమ్మ రాజ్యమా?

**- నోటితో ప్రజాపాలన..నొసలితో నిర్బంధ పాలన?**

**- సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు.. పిల్లి రవి యాదవ్..**

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, మార్చి 22. హైదరాబాదులో మార్చి 21న ఇందిరాపార్క్ వద్ద జరుగుతున్న అసంఘటిత రంగ కార్మికులు హమాలీ, భవన నిర్మాణం, రవాణారంగ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని, వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, సామాజిక భద్రత కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని తదితర డిమాండ్లతో హైదరాబాద్ ఇందిరాపార్కు చేరుకోవలసిన కార్మికులను అక్రమ అరెస్టులు చేయడం చాలా సిగ్గుచేటు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం ప్రజాపాలన? ప్రజలను నిర్బంధించే పాలన అని ఈరోజు జిల్లా వ్యాప్తంగా అనేకచోట్ల సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది.వీణవంక మండల కేంద్రంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పిల్లి రవి యాదవ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నిన్న ధర్నాకు పర్మిషన్ ఇచ్చి సిఐటియు నాయకులను, అసంఘటిత కార్మికులను ఇంటి వద్ద అక్రమ అరెస్టులకు పాల్పడడం చాలా దుర్మార్గం. గతంలో కేసీఆర్ ప్రభుత్వం ధర్నా చౌక్ ని ఎత్తివేస్తే ఈ ప్రభుత్వం ధర్నాలకు అనుమతులు ఇచ్చి అక్రమ అరెస్టులు చేయడం జరుగుతున్నది. అంటే కార్మికుల యొక్క హక్కులను గొంతులను అణచివేసే ప్రయత్నం చేస్తుంది. తప్ప ప్రజా సంక్షేమం పట్ల వారికి చిత్తశుద్ధి లేదని ఈ అరెస్టుల ద్వారా తెలుస్తున్నది. నోటితో ప్రజాపాలన నొసలితో నిర్భంధ పాలన అనే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్నది. ఈ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. రాబోయే రోజుల్లో మీరు అసంఘటితరంగా కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చని పక్షంలో మీ ప్రభుత్వాన్ని ఎక్కడికి అక్కడ ఎండగట్టడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల హమాలి నాయకులు మంత్రి రవి,రెడ్డి రాజుల రమేష్,సామ రాజేందర్,నకీర్త ఓదేలు, కొలుపుల రాజేష్,కొలుపుల కుమార్, కోరే రాజు తదితరులు పాల్గొన్నారు



# దోషులకు శిక్ష పడితేనే నేరాల సంఖ్య తగ్గుతుంది

**- కోర్టు డ్యూటీ విధుల్లో నిబద్ధతతో పనిచేయాలి**

**- రామగుండం సీపీ అంబర్ కిశోర్ ఝా**





పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 22 ( తెలంగాణ పత్రిక ప్రతినిధినేరస్థులకు శిక్ష పడితేనే నేరాల సంఖ్య తగ్గుతుందని, బాధితులకు న్యాయం జరిగే విధంగా కోర్టు కానిస్టేబుళ్లు కృషి చేయాలని రామగుండం సీపీ అంబర్ కిశోర్ ఝా అన్నారు. ఈ మేరకు శనివారం కమిషనరేట్ కార్యాలయంలో పెద్దపల్లి, మంచిర్యాల జోన్ లలో పనిచేస్తున్న కోర్టు డ్యూటీ అధికారులు, లైజనింగ్ అధికారులతో సీపీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..... జైల్లో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలను పోలీసులు ఎస్కార్ట్ ద్వారా జాగ్రత్తలు పాటిస్తూ తీసుకురావాలని, నేరస్థులకు శిక్షపడే విధంగా సాక్షులను ప్రవేశపెట్టి ట్రయల్ సజావుగా జరిగేలా చూడాలని సూచించారు. కోర్టులో బాధితులకు న్యాయం జరిగే విధంగా దోషులకు శిక్ష పడడంతో కోర్టు కానిస్టేబుళ్ల బాధ్యత చాలా కీలకమైదని, నేరస్థులకు వారెంట్స్, సమన్లు సత్వరమే ఎగ్జిక్యూట్ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కోర్టు ప్రాసిక్యూషన్‌కు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు తెలియజేయాలని, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సలహాలు, సూచనలు పాటించాలని, కోర్టులో పెండింగ్‌లో ఉన్న ట్రయల్ కేసులు, వారెంట్లు, సమన్లు సీసీటీఎన్ఎస్‌లో డాటా ఎంట్రీ చేయాలని సూచించారు. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటే బాధితులకు పోలీస్ శాఖపై నమ్మకం పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా లోక్ అదాలత్ కేసులలో ప్రతిభ చూపిన కోర్టు డ్యూటీ ఆఫీసర్లకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు డీసీపీ(అడ్మిన్) రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు, టాస్క్ ఫోర్స్ ఏసీపీ మల్లారెడ్డి, లీగల్ సెల్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ, సీసీఆర్‌బీసీ ఇన్‌స్పెక్టర్ సతీష్, ఐటీ సెల్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, సీసీ హరీష్ తో పాటు పెద్దపల్లి, మంచిర్యాలజోన్‌ల కోర్టు డ్యూటీ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై ఉద్యమించండి...

**- ఆసుపత్రుల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్.**

**- అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇవ్వండి.**

**- సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి**

హుజురాబాద్ మార్చి 22 (తెలంగాణ పత్రిక)స్థానిక ప్రజా సమస్యలపై సర్వేలు నిర్వహించి, సమస్యలపై ఉద్యమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో వాసు దేవ రెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రంలో నిర్మించిన 500 రెండు పడక గదుల ఇళ్ళను లబ్ధిదారులకు వెంటనే పంపిణీ చేయాలన్నారు. సంవత్సరాలు గడుస్తున్న ఎవరికి ఇండ్లను కేటాయించకపోవడం మూలంగా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా తయారయ్యాయన్నారు. 15 రోజుల్లో అర్హులైన పేదలకు రెండు పడక గదుల ఇళ్లను కేటాయించాలని లేనియెడల అర్హులైన లబ్ధిదారులతో ఇండ్లను స్వాధీనం చేసుకొని పేదలు నివాసం ఉంటారని పేర్కొన్నారు. హమాలీలకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్పిటల్ లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. నీటి ఎద్దడి నివారణ కు అధికార యంత్రాంగం ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఎక్కడికి అక్కడ చలివేంద్రాలు, అంబలి కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర బడ్జెట్ మూడు లక్షల 5000 కోట్లు కేటాయించినప్పటికీ ప్రాధాన్యత రంగాలను పూర్తిగా విస్మరించారని, విద్యా, వైద్యానికి తగినంత నిధులు కేటాయించలేదన్నారు. ఉత్పాదకరంగమైన వ్యవసాయ రంగానికి కేవలం 8 శాతం మాత్రమే నిధులు కేటాయించడం అంటే వ్యవసాయంపై కాంగ్రెస్ పార్టీకి ఉన్న నిర్లక్ష్యం స్పష్టం అవుతుందన్నారు. రైతు భరోసానిధులు రైతుల ఖాతాల్లో వెంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు. రైతు కూలీలకు 12000, కౌలు రైతులకు 15000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి రావలసిన నిధులు ఇవ్వకుండా రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటుందన్నారు.



కేంద్రంలోని బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యం చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి కొప్పుల శంకర్, కమిటీ సభ్యులు కొంకట చంద్రయ్య, నాయకులు చేరాలు, దాట్ల రత్నాకర్, మాట్ల చిరంజీవి, మోరే మహేష్, కొడిమ్యాల వెంకటేష్, పోడిశెట్టి ప్రభువు శంకర్, అన్నపు రమేష్, గోనే ప్రశాంత్, మద్ద బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సాహితి జయంతిని పురస్కరించుకొని గార్డియన్ స్కూల్లో అన్నదానం



**- సాహితి ఫౌండేషన్ చైర్మన్ రాముల కుమార్ ఆధ్వర్యంలో**

హుజురాబాద్ మార్చి 22 (తెలంగాణ పత్రిక)సాహితీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న గార్డియన్ స్కూల్లో సాహితి జయంతిని పురస్కరించుకొని ఫౌండేషన్ చైర్మన్ రాముల కుమార్ ఆధ్వర్యంలో పిల్లలందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం నుండి గ్రామీణ పరిసర ప్రాంత పిల్లలకు తక్కువ ఫీజులతో కార్పొరేట్ స్థాయిలో ప్రైవేటు విద్యను అందిస్తున్నామని. పాఠశాలలోని పిల్లలందరికీ ఉచిత నోట్ బుక్స్, స్లేట్స్ , పెన్నులు, ఇస్తున్నామని. పేద మధ్యతరగతి పిల్లలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వచ్చే విద్యా సంవత్సరం నుండి నర్సరీ నుండి ఐదవ తరగతి వరకు అడ్మిషన్స్ పొందగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ అంకూస్, సాహితీ ఫౌండేషన్ వైస్ చైర్మన్ కొండం శ్రీధర్ రెడ్డి, టిపిటిఎల్ఎ ప్రెసిడెంట్ రహమాన్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేసిన బిజెపి నాయకులు



తగంళ్ళపల్లి తెలంగాణ పత్రిక మార్చి 22 తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు రెడ్డవేని గోపి శనివారం భూమి పూజ చేసి, పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ.. రాజకీయం అనేది ఎన్నికల వరకెనని, అభివృద్ధి అందరి భాధ్యత అని పేర్కొన్నారు. బిజెపి పార్టీ ఎప్పుడు ప్రజల సంక్షేమం కోసం పని చేస్తుందని వెల్లడించారు. మండలానికి కేంద్ర హొంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సహకారంతో కేంద్రం నుండి రూ.కోటి 75 లక్షలు నిధులు వచ్చాయని తెలిపారు. వాటిలో భాగంగా నేడు సారంపల్లి గ్రామంలో రూ.5 లక్షల నిధులతో సీసీ రోడ్డుకు భూమి పూజ నిర్వహించామన్నారు. ఇందులో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాగుల రాజిరెడ్డి, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు, గ్రామ భూత్ అధ్యక్షుడు వినయ్, మండల ఎస్సీ మోర్చ అధ్యక్షుడు సిరిసిల్ల వంశి, నాయకులు బబ్లూ, శ్రీకాంత్, జూకంటి అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

# పత్తి సాగు లో అధిక సాంద్రత విధానం పై కిసాన్ మేళ

**- రైతులను మోసం చేస్తే పుట్టగతులుండవ్**
**- ప్రభుత్వాలను మార్చే సత్తా రైతులకుంది.**
**- రైతులే ఉత్పత్తి సంఘాలుగా ఏర్పడి అధిక లాభాలు పొందేలా చేద్దాం.**
**- అధిక జనసాంద్రత పత్తిసాగు విధానాన్ని ప్రోత్సహిద్దాం**
**- జమ్మికుంటలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు**



హుజురాబాద్ మార్చి 22 (తెలంగాణ పత్రిక)కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట లో పత్తి సాగు లో అధిక సాంద్రత విధానం పై కిసాన్ మేళ నిర్వహించడం జరిగిందిఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన బండి సంజయ్ కుమార్ కేంద్ర హొంశాఖ సహాయ మంత్రి మాట్లాడుతూ మానవ మనుగడకు మరియు భారత ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయ రంగమే వెన్నెముక. అటువంటి గొప్ప రంగంలో భాగమైన రైతులను ప్రోత్సహించడానికి మరియు వారికి లాభదాయకం గా వుండేలా ప్రభుత్వాలు వివిధ రకాల పథకాల పై దృష్టి పెడుతున్నాయని తెలిపారు. దీనిలో భాగంగా అంతర్జాతీయ మార్కెట్లో భారత దేశ పత్తికి డిమాండ్ ఎక్కువగా వుంది. కావున పత్తి పంటలో అధిక దిగుబడి వచ్చేలా కేంద్ర %ఽ% రాష్ట్ర ప్రభుత్వాలు ధృషి పెట్టాయి. అందులో కేంద్ర పత్తి పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో పత్తి పంట సాగు లో అధిక సాంద్రత విధానం ఒకటి. ఈ విధానం లో మొక్కల మధ్య దూరం తక్కువ చేసి నాటడం వల్ల ఎక్కువ మొక్కలు వుండి తక్కువ ఖర్చు తో ఎక్కువ లాభం వచ్చేలా వుంటుంది. కావున రైతులు ఇటువంటి విధానాల పై అవగాహన పొంది ప్రతి ఒక్కరూ వాటిని పాటించేలా వుండాలని కోరారు.డా షేక్ ఎన్ మీరా వ్యవసాయ సాంకేతిక విజ్ఞాన అనుప్రయోగ సంస్థ (అటారి) జోన్ 10 హైదరాబాదు డైరెక్టర్ మాట్లాడుతూ రాబోయే కాలం లో రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాలు అందుబాటులోకి తెస్తుందని తెలిపారు. ఈ పథకాలలో భాగంగా నమో డ్రోన్ దీధీ ద్వారా మహిళా స్వయం సహాయక బృందాలకు డ్రోన్ లను అందించి శిక్షణ ఇవ్వడం ద్వారా మహిళా రైతులకు ఉపాధి హామీ కల్పించడం తో పాటు వ్యవసాయం లో యాంత్రికరణ జరిగేలా చర్యలు చేపడుతోంది. అలాగే గో మాత మరియు ప్రకృతి ఆధారిత వ్యవసాయం అనగా ప్రకృతి వ్యవసాయం వైపు రైతులను చైతన్య పరుస్తూ ప్రకృతి వ్యవసాయ పథకం, అలాగే నూనె గింజలు%ఽ% అపరాల సాగు కి సంబంధించి పథకం ఇలా వివిధ రకాల పథకాలతో రైతులను వ్యవసాయ రంగం లో చైతన్య పరిచేలా కృషి చేస్తున్నారని తెలిపారు.అలాగే డా శ్రీలత ఏ డి ఆర్ జగిత్యాల మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో వాతావరణ మార్పులను బట్టి రైతులు వ్యవసాయ విధానాలలో మార్పులు చేయాలని తెలిపారు. అలాగే ఇటువంటి కొత్త విధానాలను రైతులు 2- 3 సం"రాలు ఆచరించి వాటిలో వున్న లోటు పాట్లను శాస్త్రవేత్త లకు తెలియచేయడం వల్ల వాటికి పరిష్కారాలు చూపే అవకాశం వుంటుందని తెలిపారు. ప్రస్తుత కాలంలో కూలీల కొరత వుండడం వల్ల అలాగే ఈ అధిక సాంద్రత విధానం లో మొక్కల మధ్య మరియు వరుసల మధ్య దూరం ను సూచించిన విధంగా నాటడానికి న్యూమాటిక్ ప్లాంటర్ ను ఉపయోగించవచ్చని కోరారు. ఈ పరికరానికి అయ్యే ఖర్చు దృష్ట్యా రైతు ఒక్కరూ కాకుండా రైతు సంఘాలు సంఘటితమై ఈ పరికరాన్ని తీసుకొని అందరికీ అందుబాటులో వుండేలా చూసుకోవాలి అని తెలిపారు. తద్వారా ఒక్కరి పైన భారం కాకుండా సులభంగా రైతులందరికీ అందుబాటులో వుంటుందని సూచించారు.దీనితో పాటు ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా నీటి యొక్క ప్రాముఖ్యత గురించి మరియు పంటలలో నీటి యాజమాన్య విధానాల పై గురించి తెలిపారు. ఒక ఎకరా వరికి కావలసిన నీటితో ఒక హెక్టారు ఆరుతడి పంటలు పండించవచ్చని కావున రైతులు వానాకాలం మరియు వేసవి కాలాలలో పంట మార్పిడి ని అనగా వరి మరియు ఇతర ఆరుతడి పంటలను పండించేలాకోరారు.అదేవిధంగా ప్రస్తుత కాలంలో ప్రకృతి వ్యవసాయం దాని యొక్క ప్రాముఖ్యత ను గురించి తెలుపుతూ భవిష్యత్తూ లో రైతులు అందరూ ఈ ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని కూడా తెలిపారు.అలాగే ఈ కార్యక్రమానికి విచ్చేసిన భాగ్యలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పత్తిలో అధిక సాంద్రత విధానం వల్ల తక్కువ ఖర్చు తో తక్కువ కాలం లో ఎక్కువ దిగుబడి పొందవచ్చని తెలిపారు. ఈ విధానం చేయడం వల్ల ఒకే సారి పక్వత వస్తుందని తద్వారా గులాబీ రంగు పరుగు ఉధృతి ను తట్టుకోవచ్చు అని తెలిపారు. కావున రైతులు అందరూ ఈ విధానాన్ని పాటించి అధిక లాభాలు పొందాలని వివరించారు. డా ఎన్ వెంకటేశ్వర్ రావు సినీయర్ సైంటిస్ట్ %ఽ% హెడ్ మాట్లాడుతూ కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట ఆధ్వర్యంలో పురుగు మందులు, రసాయనాలు లేకుండా సహజ సిద్ధమైన కషాయాలతో ప్రకృతి వ్యవసాయం రైతులను చైతన్య పరిచే విధంగా ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్టు ను ప్రారంభించామని, అలాగే నేల ను దుక్కి ధున్నకుండా పంటలు సాగు చేసే సగుణ పునరుత్పాదక పద్ధతి %ఽ% ఉషాగ్రి విధానం ద్వారా సోలార్ ప్యానెల్ తో సౌర తరంగాల



ద్వారా నేలలో పోషకాలను పెంచి పంటలను పండించడం, అంతే కాకుండా పంట అవశేషాలను కాల్చి పర్యావరణ కాలుష్యము కలుగకుండా అవశేషాలను పద్ధతి గా కాల్చి బయో చార్ రూపం గా మార్చి పంట సాగు లో ఉపయోగించడం వల్ల నేల లో సేంద్రీయ కర్బనం ను పెంచి నేల ఉత్పాదకతను పెంచవచ్చు అని ఇటువంటి 4 గొప్ప విధానాలను రైతులను అందుబాటు కి తీసుకురావడానికి కేవికే కృషి చేస్తున్నదని తెలిపారు. డి శ్రీనివాస్ రెడ్డి సస్య రక్షణ విభాగ శాస్త్రవేత్త %ఽ% జె విజయ్ సేద్య విభాగ శాస్త్రవేత్త మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా పత్తి లో కరీంనగర్ జిల్లాల్లో 16 క్లస్టర్ లోని 78 గ్రామాలలో వున్న 260 మంది రైతులతో అధిక సాంద్రత విధానం ను అమలు చేయడం జరిగిందని తెలియచేస్తూ అలాగే ఈ విధానం లో చెప్పట్టవలసిన సస్య మరియు సేద్య విభాగ యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించడం జరిగింది.అలాగే పత్తి లో అధిక సాంద్రత విధానం లో సాగు చేస్తూ ఇతర రైతులకు ఆదర్శంగా వున్న ఆదర్శ రైతులు వారి అనుభవాలను %ఽ% సలహాలను తోటి రైతులకు తెలియచేయడం జరిగింది మరియు అభ్యుదయ రైతులకు సత్కరించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లాస్థాయి వ్యవసాయ మరియు అనుబంధ రంగాల అధికారులు, కేవికే శాస్త్రవేత్తలు %ఽ% సిబ్బంది మరియు ఇతర ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# సమస్త ప్రాణికి జీవనాధారం నీరు...



**- వ్యవసాయ, వ్యవసాయేతర రంగాలకు నీరే ప్రధానం.**
**- నీటి సంక్షోభాన్ని అధిగమించడానికి అందరికీ అవగాహన అవసరం**
**- ఎన్టీపిసి ఈడి చందన్ కుమార్ సమంత.**

రామగుండం: మార్చి 22 ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)సమస్త ప్రాణికి జీవనాధారం నీరు అని ఎన్టీపిసి ఈడి ( ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్



) చందన్ కుమార్ సమంత తెలిపారు. ఈ మేరకు శనివారం ఎన్టీపిసిలో ప్రపంచ నీటి దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఈడి, ఇతర అధికారులు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. పంటలు పండేందుకు, వంటల తయారీకి, జంతువులు జీవించేందుకు, పరిశ్రమలు నడపడానికి, పరిశోధనలు చేయడానికి, విద్యుత్తు ఉత్పత్తి చేయడానికి, పర్యావరణానికి ఇలా అన్నింటకీ నీరు అవసరం అని నీటి ప్రాముఖ్యతను క్లుప్తంగా వివరించారు.



అనవసరంగా నీటిని కలుషితం, వృధా చేయరాదు అని తెలిపారు. నీటి సంక్షోభాన్ని అధిగమించడానికి అందరికీ అవగాహన అవసరం అని అన్నారు. ఈ సందర్భంగా నీటి సంరక్షణపై ఆన్ లైన్ రైటింగ్ కాంపిటీషన్ నిర్వహించారు. చీఫ్ సైంటిస్ట్, టెక్నికల్ కన్సల్టెంట్ డాక్టర్ ఎన్ రవీందర్ ప్రసంగం కార్యక్రమానికి హైలైట్ గా నిలిచినది. చివరగా పోటీలలోని విజేతలకు బహుమతులను అందజేశారు ఎన్టిపిసి అధికారులు.

## అకాల వర్షాలకు నష్టపోయిన మామిడి రైతులను పరామర్శించిన మాజీ జడ్పీ చైర్పర్సన్



సారంగాపూర్ (తెలంగాణ దినపత్రిక) మార్చి 22 సారంగాపూర్ మండలం లక్ష్మీదేవి పల్లె గ్రామంలో కురిసిన అకాల వర్షాలకు నష్టపోయిన మామిడి రైతులను పరామర్శించి ధైర్యం చెప్పిన జిల్లా మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్,ఈ సందర్భంగా వసంత మాట్లాడుతూ,ప్రభుత్వంతో పాటు ప్రకృతి కూడా రైతులపై పగబట్టిందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యంతో ఒకవైపు సాగునీరు లేక ఎండిపోతున్న పంటలు మరోవైపు చెడగొట్టు వానలతో రైతులు నష్టపోయారని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ రైతు పక్షపాతి పార్టీ అని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో రైతులకు ఇచిన్న మోసపూరిత హామీలు అమలయ్యే వరకు రైతుల పక్షాన పోరాడుతామని



అన్నారు.నియోజకవర్గంలో పంట నష్టని అంచనా వేసి వారికి వెంటనే నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఒకవైపు రుణమాఫీ కాక రైతుబంధు రాక పంటలు ఎండిపోయి రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తెలురాజు, పార్టీ సీనియర్ నాయకులు సాగి సత్యం రావు కొలుముల రమణ,జగిత్యాల జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మాజీ మెంబర్ ఎండబెట్లప్రసాద్,సాంబారి గంగాధర్, మ్యకల జలంధర్, ఒడ్నాల జగన్, ఆనంతుల గంగారెడ్డి, రమేష్, భీమా నర్సయ్య, పసుల రాజ్ కుమార్,నరేష్ , యేలేటి రవి,దావనపెల్లిమహేశ్,భీమలింగు, రమేష్ గంగపోశం సాంబారి మల్లేష్, లక్ష్మణ్, దుబ్బయ్య, ఇందయ్య , రాజశేఖర్, గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలను ఎలాంటి పొరపాట్లు జరగకుండా పకడ్బందీగా నిర్వహించాలి



**-జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి**

రంగారెడ్డి మార్చ్ 22 (తెలంగాణ పత్రిక):-పదవ తరగతి పరీక్షలను ఎలాంటి పొరపాట్లు జరగకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు.శనివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మరియు బాలికల ఉన్నత పాఠశాలలో పరీక్షా కేంద్రాల్లో పదవ తరగతి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షల నిర్వహణ విధానం,విద్యార్థుల హాజరు వివరాలను అధికారుల నుండి తెలుసుకున్నారు.ప్రశ్నపత్రాల రికార్డులను పరిశీలించడంతో పాటు,పరీక్ష కేంద్రాల వద్ద వైద్య



శిభిరం,మౌలిక వసతుల ఏర్పాట్లను పరిశీలించారు.పరీక్షా హాలులో నిరంతర విద్యుత్ సరఫరా,ఫ్యాన్లు,తగినంత వెలుతురు ఉండేలా చూసుకోవాలని సూచించారు.విద్యార్థులకు తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు.వేసవి ఎండల దృష్ట్యా విద్యార్థులు ఏదైనా అస్వస్థతకు గురైతే,వెంటనే వైద్య సేవలు అందించేందుకు ఓఆర్ఎస్,అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు.పరీక్షా కేంద్రాల్లో ఎలక్ట్రానిక్ పరికరాలు,సెల్ఫోన్లను అనుమతించరాదని అన్నారు.ఎలాంటి మాల్ ప్రాక్టీస్కి అవకాశం లేకుండా పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.

## ట్రస్మా ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసంలో తోటి సోదరులకి ఇఫ్తార్ విందు



నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మార్చి 22:- పవిత్ర రంజన్ మాసాన్ని పురస్కరించుకుని ట్రస్మా నిర్మల్ శాఖ ఆధ్వర్యంలో ట్రస్మాలో గల తోటి ముస్లిం సోదరులకి ట్రస్మా తరపున అన్ని స్కూల్స్ ల కరెస్పాండంట్ లకి ఇఫ్తార్ విందు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్మా నిర్మల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ట్రస్మా జిల్లా ఉపాధ్యక్షుడు అబ్బాస్ , నిర్మల్ జిల్లా టౌన్ ప్రెసిడెంట్ అయ్యనగారి శ్రీధర్ ,జిల్లా సెక్రటరీ శ్యామ్ ప్రకాష్ ,స్టేట్ ఈసి మెంబెర్ షబ్బీర్ మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు



సోన్ మండలం మార్చి 22 (తెలంగాణ పత్రిక) సోన్ మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాలలో రెండవ రోజు పరీక్షలు ప్రశాంతంగా సాగుతున్నాయని చీఫ్ సూపరింటెంట్ శ్రీ గజపెల్లి నరసయ్య గారు తెలియజేశారు. అలాగే తెలంగాణ సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాలలో కూడా పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని పరీక్షల చీఫ్ సూపర్డెంట్ శ్రీమతి కస్తూరి ఆరాధన గారు తెలియజేశారు మొత్తం 135 మంది విద్యార్థులకు గాను అందరూ హాజరైనట్లు ఆమె తెలియజేశారు

## తాగునీటి సమస్యను పరిష్కరించండి



తెలంగాణ పత్రిక బోథ్, మార్చ్ 21 బోథ్ మండల కేంద్రంలో నీటి కొరత సమీపిస్తున్నందున బోథ్ మండలంలోని గ్రామపంచాయతీ కార్యదర్శి కి వి.డి.సి. అధ్యక్షులు అల్లకొండ పోతన్న ,కమిటీ గ్రామ ప్రజల సమక్షంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు, ఎండాకాలం ఇంకా మూడు నెలలు ఉంది కానీ ఇప్పటికే కొన్ని కాలనీలలో నీటి సమస్య చాలా ఇబ్బందిగా ఉందని, ఇది ఇలాగే కొనసాగితే వచ్చే మూడు నెలలు ప్రజలు చాలా ఇబ్బంది పడాల్సి వస్తుంది కావున దీని దృష్టిలో ఉంచుకొని ఇప్పుడే తగు చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.

# భారతీయ జనతా పార్టీ పార్టీ, రంగారెడ్డి జిల్లా అర్బన్ నూతన అధ్యక్షుడిగా నియమితులైన వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి..

- అభినందన సభ మరియు కార్యకర్తల పరిచయ వేదిక ఏర్పాటు చేసిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రవికుమార్ యాదవ్..

- శ్రీనివాస్ రెడ్డి, పొందిన పదవి, వారి కఠోర శ్రమకు, నిజాయితీకి దక్కిన ప్రతిఫలం ఇది మనందరికీ గర్వకారణం,కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి..

- ప్రతి ఒక్క కార్యకర్త చిత్తశుద్ధితో పనిచేస్తే, శ్రమకు తగ్గ ఫలితం ఉంటుంది,పార్టీ బలోపేతం చెందుతుంది, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి కుమార్ యాదవ్..

- నియోజవర్గ సీనియర్ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కలిసికట్టుగా పనిచేసి రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలలో విజయం సాధించాలి, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులుకొండ విశ్వేశ్వర్ రెడ్డి..





రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, మార్చ్ 22 (తెలంగాణ పత్రిక)భారతీయ జనతా పార్టీ సంస్థ గత నిర్ణయాలను, పార్టీ బలోపేతానికి చేపట్టవలసిన కార్యక్రమాలను, నిర్వర్తించవలసిన విధివిధానాలను అనుసరించడానికి తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు నూతన అధ్యక్షులను నియమించిన సందర్భంలో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి నూతనంగా రాష్ట్ర పార్టీ శ్రీనివాస్ రెడ్డి, ని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన అధ్యక్షుడికి అభినందనలు తెలుపుతూ నియోజకవర్గ సీనియర్ నాయకులు అశోక్ కురుమ, కో కన్వీనర్ మని భూషణ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్రావు,భాస్కర్, రెడ్డి, కే.నరేష్,రామరాజు, బుచ్చిరెడ్డి, కేశవులు, వసంత్ యాదవ్ ,నాగేశ్వర్ గౌడ్ ,నరేందర్ రెడ్డి ,నర్సింగ్ యాదవ్ ,చారి,ఎల్లేష్, రాధాకృష్ణ యాదవ్, సీతారామరాజు, వినయ, వరలక్ష్మి ,పద్మ ,మరియు డివిజన్ అధ్యక్షుల ఆధ్వర్యంలో పరిచయ వేదిక రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్, సమక్షంలో మసీద్ బండ కొండాపూర్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమానికి చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, ముఖ్య అతిథిగా హాజరు కావడం జరిగింది.అంకిత భావం, చిత్తశుద్ధితో పనిచేస్తే తప్పకుండా అందరికీ పదవులు లభిస్తాయని అదేవిధంగా పార్టీ సంస్థగతంగా అభివృద్ధి చెంది భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించవచ్చునని కొండా విశ్వేశ్వర్ రెడ్డి, పేర్కొన్నారు. నాపై నమ్మకం ఉంచి రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షుడిగా నియమించిన రాష్ట్ర పార్టీకి కృతజ్ఞతలు తెలుపుతూ కచ్చితంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అందరి సహకారంతో రాష్ట్ర పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను, కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను నిరసిస్తూ ఎప్పటికప్పుడు నాయకులను కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ సంస్థగతంగా పార్టీని అభివృద్ధి చేయడమే నా ఏకైక లక్ష్యమని దీనికిగాను నాయకులు,కార్యకర్తలు ఏక అభిప్రాయంతో పనిచేసి రానున్న ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ గెలుపుకు మనమంతా కలిసి పని చేయాలని శ్రీనివాస్ రెడ్డి, కోరారు.ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్, మాట్లాడుతూ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావాలి అంటే సంస్థగతంగా పార్టీ అభివృద్ధి చెందాలని శ్రీనివాస్ రెడ్డి, అలాంటి అనుభవస్తుల సలహాలు, సూచనలు తీసుకొని రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలలో అన్ని డివిజన్ల లో భారతీయ జనతా పార్టీ గెలుపుకు కృషి చేయాలని ఇప్పటినుంచే ఎవరైతే కార్పొరేటర్స్ గా పోటీ చేయాలనుకున్నవారు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అమలు కాని 6 గ్యారంటీలను, ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను, మహిళలకు, యువతకు, వృద్ధులకు ఇచ్చిన హామీలపై ఎప్పటికప్పుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎండగడుతూ ప్రజాక్షేత్రంలో నిమగ్నం కావాలని నాయకులకు,కార్యకర్తలకు సూచిస్తూ శ్రీనివాస్ రెడ్డి,కి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మహిళా మోర్చా, యువ మోర్చా ,ఎస్సి మోర్చా, ఎస్టీ మోర్చా, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# లిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో బాచుపల్లిలో ఉచిత వైద్య శిబిరం

- 500 మందికి ఉచిత వైద్య సేవలు

- ఉచిత సేవలు అభినందనీయం.మాజీ ఎంపిటిసి సురేష్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్





రంగారెడ్డి జిల్లా, మార్చి 22 (తెలంగాణ పత్రిక )రంగారెడ్డి జిల్లా, కందుకూరు మండలంలోని బాచుపల్లి గ్రామంలో లిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో 500 మందికి పైగా ప్రజలు పాల్గొని, వైద్య పరీక్షలు చేయించుకున్నారు మరియు అవసరమైన మందులు కూడా పొందారు. ఈ శిబిరం ద్వారా నిరుపేదలు ఆర్థికంగా బలహీన వర్గాలకు ఉత్తమమైన వైద్య సేవలు అందించడం జరిగింది. లి500 మందికి పైగా ప్రజలు పాల్గొన్న ఉచిత వైద్య శిబిరంలో పరీక్షలు, మందులు అందజేయడం జరిగిందిలి ఈ కార్యక్రమంలో లిమ్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రామ్ రాజ్, వైద్య నిపుణులు, నర్సులు, సిబ్బంది ప్రత్యేక చొరవతో పాల్గొన్నారు. వారు ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించడం, రోగ నిర్ధారణ మరియు అవసరమైన మందులు అందించడం వంటి సేవలు అందించారు. ఈ సందర్భంగా లిమ్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రామ్ రాజ్ మాట్లాడుతూ, "ప్రతి ఒక్కరూ ఆరోగ్యపరమైన ఆహారాన్ని తీసుకోవడం మరియు వ్యాయామం, యోగా వంటి ఆరోగ్యకరమైన అలవాట్లను అనుసరించడం చాలా ముఖ్యం" అని తెలిపారు. లినిరుపేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించిన లిమ్స్ హాస్పిటల్ బృందానికి ప్రశంసలులి ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ సురేష్ మరియు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ లిమ్స్ హాస్పిటల్ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వారు ఈ శిబిరం ద్వారా ప్రజలకు అందించిన సేవలను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని జరగాలని అభిలషించారు. లికార్పొరేట్ ఆసుపత్రుల ఖర్చుతో కూడిన వైద్య సేవలకుప్రత్యామ్నాయంగా లిమ్స్ హాస్పిటల్ ఉచిత శిబిరాలులిమాజీ సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, "కార్పొరేట్ ఆసుపత్రులు అధిక ఖర్చుతో వైద్య సేవలు అందిస్తున్న సమయంలో, లిమ్స్ హాస్పిటల్ వంటి సంస్థలు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం ప్రజలకు గొప్ప సహాయం. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అందించిన సేవలు చాలా ముఖ్యమైనవి మరియు గర్వించదగినవి" అని తెలిపారు. లిలిమ్స్ హాస్పిటల్ సామాజిక బాధ్యతలను నిర్వహించడంలో ముందుండటం ప్రశంసనీయంలిమ్స్ హాస్పిటల్ వారి సామాజిక బాధ్యతలను నిర్వహించడంలో ముందుండటం ప్రశంసనీయం. ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగాలని అందరూ ఆశిస్తున్నారు. లిభవిష్యత్తులో కూడా ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు కొనసాగాలని లిమ్స్ హాస్పిటల్ బృందం హామీలిమ్స్ హాస్పిటల్ యొక్క ఈ సేవా కార్యక్రమం ప్రజలలో ఆరోగ్య అవగాహనను పెంచడంతో పాటు, నిరుపేదలకు నాణ్యమైన వైద్య సేవలను అందించడంలో మరో మెట్టు అయింది. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను కొనసాగించాలని లిమ్స్ హాస్పిటల్ బృందం ప్రతిజ్ఞాబద్ధంగా హామీ ఇస్తుంది.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారుడాక్టర్ శంకర్ రెడ్డి, డాక్టర్ గోవర్ధన్ రెడ్డి, డాక్టర్ శ్రవంతి, డాక్టర్ వీరేష్, డాక్టర్ శృతి, డాక్టర్ వంశీ, డాక్టర్ హనుమంత్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వరద ముంపు సమస్య నుండి శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు





రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, మార్చ్ 22,(తెలంగాణ పత్రిక) డివిజన్ అభివృద్ధిలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందుకు పోతున్నామని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్‌హో అన్నారు,నల్లగండ్ల చెరువు నుండి బిహెచ్ఇఎల్ చౌరస్తా ఇండియన్ గ్యాస్ గోడౌన్ నాలా వరకు (ఎస్ ఎన్ డీ పీ) అండర్ హెచ్,సిటీ లో భాగంగా రూ. 28 కోట్ల 45 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా చేపడుతున్న ఓపెన్ డ్రైన్ ఆర్ సి సి, బెడ్, సైడ్ వాల్స్ నిర్మాణం పనులను సంబంధిత జిహెచ్ఎంసీ అధికారులతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, పర్యవేక్షించారు,ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, మాట్లాడుతూ,నాలాల విస్తరణ పనులతో లోతట్టు ముంపు ప్రాంతాలకు శాశ్వత ఉపశమనం అని పేర్కొన్నారు. ఆర్ సి సి, బాక్స్ డ్రైన్ పనులు నాణ్యతతో నిర్మించాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో జాప్యం జరగకుండా స్థానికవాసులకు ఇబ్బంది కలగకుండా రాబోయే వర్షాకాలంలోపు పరిసర ప్రాంతవాసులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా కృషి చేస్తున్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ డిఈ ఆనంద్, ఏఈ భాస్కర్, ఎస్ఎన్డిపి జిహెచ్ఎంసీ డిఈ రాజు, డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, కే.రాంచందర్, కొండల్ రెడ్డి, నారాయణ, లక్ష్మణ్, బచ్చు రాజు, ఖాజా పాషా, గోవింద్ చారీ, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపాల్ యాదవ్, పవన్, రాము, గోపాల్, సయ్యద్ మీర్ అలీ, అహ్మద్, సుభాష్, యాదగిరి, సురేష్, మహేష్ చారీ, రాజు, వినయ్, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు..

# పదవ తరగతి పరీక్షలను ఎలాంటి పొరపాట్లు జరగకుండా పకడ్బందీగా నిర్వహించాలి





**-జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి**

రంగారెడ్డి మార్చ్ 22 (తెలంగాణ పత్రిక):-పదవ తరగతి పరీక్షలను ఎలాంటి పొరపాట్లు జరగకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు.శనివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మరియు బాలికల ఉన్నత పాఠశాలలో పరీక్షా కేంద్రాల్లో పదవ తరగతి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షల నిర్వహణ విధానం,విద్యార్థుల హాజరు వివరాలను అధికారుల నుండి తెలుసుకున్నారు.ప్రశ్నపత్రాల రికార్డులను పరిశీలించడంతో పాటు,పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిభిరం,మౌలిక వసతుల ఏర్పాట్లను పరిశీలించారు.పరీక్షా హాలులో నిరంతర విద్యుత్ సరఫరా,ఫ్యాన్లు,తగినంత వెలుతురు ఉండేలా చూసుకోవాలని సూచించారు.విద్యార్థులకు తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు.వేసవి ఎండల దృష్ట్యా విద్యార్థులు ఏదైనా అస్వస్థతకు గురైతే,వెంటనే వైద్య సేవలు అందించేందుకు ఓఆర్ఎస్,అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు.పరీక్షా కేంద్రాల్లో ఎలక్ట్రానిక్ పరికరాలు,సెల్‌ఫోన్లను అనుమతించరాదని అన్నారు.ఎలాంటి మాల్ ప్రాక్టీస్‌కి అవకాశం లేకుండా పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.

# ధర్మోరాలో వెల్లివిరిసిన మతసామరస్యం...

**- ఇఫ్తార్ విందులో పాల్గొన్న అంజన్న స్వాములు**
**- మా మతాలు వేరైనా మేమంతా ఒక్కటే అని చాటి చెప్పిన హిందూ ముస్లిం సోదరులు**

నిర్మల్ జిల్లా లోకేశ్వరం మార్చి 22 (తెలంగాణ పత్రిక):సమాజంలో మతాల మధ్య చిచ్చు పెట్టి తమాషా చూసే వాళ్ళు కొందరు, మత విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకునే వాళ్ళు మరి కొందరు, మా మతం గొప్ప అంటే కాదు మా మతమే గొప్ప అని గోల చేసే వాళ్ళు ఇంకొందరు ఉన్నారు. కానీ వీళ్లందరికీ భిన్నంగా మేం భారతీయులం మా మతాలు వేరైనా మా అభిమతం మాత్రం ఒక్కటే అని చాటి చెప్పారు లోకేశ్వరం మండలంలోని ధర్మోరా గ్రామస్తులు. ఇక వివరాల్లోకి వెళితే... ముస్లీంలు పవిత్రంగా బావించే ఈ రంజాన్ మాసంలో ముస్లీంలు అందరు నెలంతా ఉపవాసాలు ఉంటూ మసీదుల్లో ప్రార్థనలు చేస్తూ తమ దైవాన్ని కొలవడం జరుగుతుంది. ఇక నెలాఖరుకు ఇఫ్తార్ విందు నిర్వహించి ఉపవాసాలు విరమించటం జరుగుతుంది. అలాగే హిందువుల ఆరాధ్య దైవమైన హనుమాన్ భక్తులు కూడా ఈ నెలలోనే అంజన్న మాల స్వీకరించటం జరుగుతుంది. కానీ ఇక్కడ చిత్రం ఏమిటంటే ఇఫ్తార్ విందులో భాగంగా ముస్లిం సోదరులు గ్రామంలోని అంజన్న స్వాములను ఆహ్వానించడంతో స్వాములు విందులో పాల్గొని మతసామరస్యానికి ప్రతీకగా నిలవటమే కాకుండా పలువురికి ఆదర్శంగా కూడా నిలిచారు. అనంతరం హిందూ ముస్లిం సోదరులు సహపంక్తి లో కూర్చుని ఉపవాస దీక్షను విరమించారు. ఈ సందర్భంగా అంజన్న మాల ధరించిన రమేష్ గౌడ్ మాట్లాడుతూ మన మతాలు వేరైనా, గ్రంథాలు వేరైనా అవి బోధించే సిద్ధాంతాలు మాత్రం ఒకటేనని, సమాజంలో ప్రతి ఒక్కరూ ఇతర మతస్తులను గౌరవిస్తూ కలిసి మెలిసి ఉంటూ సోదర భావంతో మెలగాలని అన్నారు. హిందూ ముస్లింలు కలిసి నిర్వహించుకున్న ఈ విందును



చూసిన మండల వాసులు ఐకమత్యానికి, మతసామారస్యానికి వేదికగా నిలుస్తుందని ప్రశంసిస్తున్నారు. అందరూ ఇలాగే భావిస్తే సమాజంలో మతకల్లోలకు, మత విద్వేషాలకు తావుండదని పలువురు చర్చించుకుంటున్నారు.

# రైతన్నల హరిగోస



లక్ష్మణ చందా మండలం మార్చ్ 22 తెలంగాణ పత్రికఅకాల వర్షం కారణంగా తడిసిన మొక్కజొన్నలు వాటిని మండుటెండలో ఎండబెడుతున్న రైతుల కష్టాలు ప్రభుత్వం కొనడం కొనడం లేదని వారి గోడును వెళ్ళబోసుకుంటున్నారు ఈరోజు వడ్యాల గ్రామానికి చెందిన కొంద్ర నర్సరెడ్డి మరియు అతని భార్య కనకాపూర్ రోడ్డు పైన మరియు కాళి స్థలంలో తొమ్మిది ట్రాక్టర్ల మొక్కజొన్నలను ఎండబెడుతూ కాళ్ళు కాలుతుండగా వాటిని ఆరబెడుతూ వారు కన్నీరు మున్నీరు గా వాపోయారు ప్రభుత్వం కొనడం లేదని మరియు దళారులు తమ ఇష్టం వచ్చిన రేటు అనగా మద్దతు ధర లేకుండా వారికి నచ్చిన విధంగా రేట్లు చెబితే ఇంతకాలం కష్టపడ్డ మాకు మిగిలింది శ్రమనే తప్ప ఫలితం లభించేలా లేదని వారి బాధను వ్యక్తం చేశారు కావున ఇక పైనా అయినా ప్రభుత్వాలు రాష్ట్ర లేదా కేంద్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పరిచి తగిన మద్దతు ధర ప్రకటించి రైతులను ఆదుకోవాలని వాపోయారు.

# అక్రమ అరెస్ట్ అప్రజాస్వామికం...

మందమర్రి టౌన్ మార్చి 22 (తెలంగాణ పత్రిక)బడ్జెట్లో విద్యా రంగానికి తీవ్రమైన అన్యాయం చేసిన రేవంత్ రెడ్డి సర్కార్పై ఆర్ ఎస్ వి మందమర్రి పట్టణ అధ్యక్షులు ఎండీ.ముస్తఫా ..కాంగ్రెస్ ప్రభుత్వం కచ్చితంగా విద్యా రంగానికి 15% బడ్జెట్ ను కేటాయించాలి.అసెంబ్లీ ముట్టడి నిరసన గా ఈ రోజు ఉదయం 6 గంటలకు బి అర్ ఎస్ వి పట్టణ అధ్యక్షులు ఎండీ ,ముస్తఫా తో పాటు టౌన్ వైస్ ప్రెసిడెంట్ దాసరి నవీన్ మరియు ఎండీ,తాజ్ గారిని అరెస్టు చేసి పోలీసు స్టేషన్ కు తరలించిన పోలీసులు.అక్రమ అరెస్ట్ అప్రజాస్వామికం...విద్యను పాతాళానికి తొక్కుతున్న రేవంత్ రెడ్డి సర్కార్ ఈ సందర్భంగా ముస్తఫా మాట్లాడుతూ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో కేవలం 7.53 శాతమే అనగా 23108 కోట్ల బడ్జెట్ ను విద్యా రంగానికి కేటాయించడం వల్ల విద్య పట్ల ఎంత నిర్లక్ష్యంగా ఉందో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మన ముందు కనబడుతుంది అని అన్నారు.ఇప్పటికే ఈ రాష్ట్రంలో దాదాపు 8,000 కోట్లు విద్యార్థులకు రావాల్సిన బకాయిలు అనగా స్కాలర్షిప్లు గాని ఫీజు రియంబర్స్మెంట్ గాని పెండింగ్లో ఉన్నాయి కానీ మొన్న అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 23,108 కోట్లు మాత్రమే కేటాయించారు.ఈ బడ్జెట్ ఫీజు రీయింబర్స్మెంట్ కూడా సరిపోని పరిస్థితి ఉన్నదని అని తెలిపారు.హామీలు మాత్రం గంపెడిచ్చి బడ్జెట్ మాత్రం అరకొర కేటాయించి విద్యా వ్యవస్థను అందా:పాతాళానికి తొక్కడం దుర్మార్గం అని కోరారు.ప్రతి విద్యార్థికీ 5 లక్షల విద్య భరోసా కార్డుకు బడ్జెట్ కేటాయింపు లో సున్నా అని కోరారు.ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఊసే లేదు.. ప్రతి మండలానికి ఒకటి అని చెప్పి నేడు నియోజకవర్గానికి ఒకటి ఇంటర్నేషనల్ స్కూల్ ఇస్తామని అనడం దానికి బడ్జెట్ కేటాయించకపోవడం దుర్మార్గం.ప్రతి మండలంలో నవోదయ విద్యాలయంతో పాటు సమానంగా బీసీలకు ఒక కొత్త గురుకులం అని చెప్పి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం కు సిగ్గు చేటు అని పేర్కొన్నారు.ప్రతి మండల కేంద్రంలో హైస్కూల్ ఇంటర్ కాలేజీ మరియు ప్రతి నియోజకవర్గంలో ఒక డిగ్రీ కాలేజీ అదేవిధంగా జిల్లా కేంద్రంలో పీజీ కాలేజీ లను నిర్మిస్తామని చెప్పినారు కానీ బడ్జెట్ మాత్రం సున్నా కేటాయించారు ఎలా



సాధ్యమవుతుందన్నారు.3 లక్షల వార్షికో ఆదాయం లోపు ఉన్నవారికి బీసీలకు మొత్తం ఫీజు రియంబర్స్మెంట్ ఇస్తామని చెప్పి మోసం చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని మండిపడ్డారు.ఉన్నత చదువులు చదివే వారికి పది లక్షల వరకు రుణాలు ఇస్తామని చెప్పి మోసం చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.ఉద్యమంలో చనిపోయిన విద్యార్థి అమరులకు 25వేల పింఛన్ హామీ పచ్చి మోసని తెలిపారు.18 ఏళ్ల పైబడి చదువుకునే విద్యార్థినిలకు ఎలక్ట్రిక్ స్కూటీస్ ఇస్తామని చెప్పి మోసం చేసిందన్నారు.అదేవిధంగా ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థులకు 10 పాస్ అయితే 10000, ఇంటర్ పాస్ అయితే 15000, డిగ్రీ పాసైతే 25000, పీజీ పాస్ అయితే ఒక లక్ష, పిహెచ్డి ఎంఫిల్ పాస్ అయితే ఐదు లక్షలు ఇస్తా అని చెప్పడం పచ్చి మోసం. అని పేర్కొన్నారు.

## శ్రీ సరస్వతి శిశు మందిరం వార్షికోత్సవంలో బలరాం జాదవ్




తెలంగాణ పత్రిక -(బోథ్)-ఇచ్చోడ - మార్చి 22:- అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిరం 44వ వార్షికోత్సవంలో రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిశు మందిర్ పాఠశాలలో చదువుకున్న ప్రతీ ఒక్క విద్యార్థిలో జాతీయ భావాలు,సేవా భావాలు కలిగి ఉంటాయని,చదువుతో పాటు సంస్కారం,దేశ భక్తి,హిందూ సాంప్రదాయం నేర్పే చదువుల గుడులు శిశుమందిరాలని,ఒకప్పుడు ఇప్పుడు ఎప్పుడు శిశుమందిరాలు జ్ఞానగ్రంథాలని,ఎందరోమంది మహానీయులను తీర్చిదిద్దాయని,వాటిని కాపాడే భాధ్యత అందరికి ఉందని అన్నారు.

# అర్హత ఉన్నా ఉద్యోగం రాకపాయె...!!

**- తనకంటే తక్కువ మార్కులు వచ్చిన అభ్యర్థుల ఎంపిక వెనుక మర్మం ఏంటో?**
**- తప్పు ఎవరిది? శిక్ష ఎవరికి ?**
**- తనకు న్యాయం చేయాలంటూ ప్రభుత్వాన్ని వేడుకుంటున్న ప్రవీణ్**



నిర్మల్ జిల్లా లోకేశ్వరం మార్చి 22 (తెలంగాణ పత్రిక): ఈరోజుల్లో ప్రభుత్వ ఉద్యోగం సాధించడం అంటే ఎంతో కష్టపడాలి ఇక మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారికైతే అది అందని ద్రాక్షే. అయినప్పటికీ ఒక మధ్య తరగతి కుటుంబానికి చెందిన ఒక నిరుద్యోగి ప్రభుత్వ ఉద్యోగం సాధించి తన కుటుంబానికి బాసటగా నిలవాలని కంకణం కట్టుకొని పగలు,రాత్రి కష్టపడి చదివాడు. అనుకున్నట్టుగానే ఉద్యోగానికి అర్హత సాధించే మార్కులు సాధించాడు. ఏం జరిగిందో తెలియదు కానీ తనకు కాకుండా తనకన్నా తక్కువ మార్కులు సాధించిన అభ్యర్థికి ఉద్యోగం వరించటంతో ఒక్కసారిగా నిరాశ నిస్పృలకు లోనయ్యాడు. ఇక ఏం జరిగిందో తెలుసుకుందామని శనివారం "తెలంగాణ పత్రిక" ప్రవీణ్ ను సంప్రదించడంతో తన గోడును ఇలా వెళ్లబోసుకున్నాడు... తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ( టీజీపీఎస్సీ ) రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సంక్షేమ వసతి గృహాల్లో మొత్తం 581 హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టులు నియామకం కోసం గతేడాది జూన్ 24 నుంచి 29వ తేదీ వరకు ఆన్లైన్ విధానంలో రాత పరీక్ష నిర్వహించడం జరిగింది. అనంతరం కమీషన్ పరీక్ష ఫలితాలను సైతం వెల్లడించింది. ఇక ఈ పరీక్షకు హాజరైన లోకేశ్వరం మండలం పిప్రి గ్రామానికి చెందిన రొడ్డ ప్రవీణ్ ఉత్తమ ప్రతిభ కనబరిచి 183.8 మార్కులు సైతం సాధించాడు. బాసర జోనల్ ఓపెన్ విభాగంలో 96 వ ర్యాంకు,ఎస్సీ విభాగంలో (మహిళను మినహాయించి) 12 వ ర్యాంకు మరియు రాష్ట్ర విభాగంలో 821వ ర్యాంకు సాధించడంతో అతను తప్పకుండా తనకు ఉద్యోగం వస్తుందనే గంపెడాశతో ఎదురు చూస్తున్న తరుణంలో టీజీపీఎస్సీ విడుదల చేసిన ప్రొవిజినల్ సెలక్షన్ లిస్టులో తన పేరు లేకపోవడంతో ఒక్కసారిగా నిరాశకు లోనయ్యాడు. ఇక ఇదంతా ఒకెత్తయితే ఇంకో ఆశ్చర్యకర విషయం ఏమిటంటే అదే పరీక్ష రాసి తనకన్నా తక్కువ మార్కులు వచ్చిన తన సహ అభ్యర్థులు ఇద్దరిని ఉద్యోగాలకు ఎంపిక చేయడంతో ప్రవీణ్ అవాక్కయ్యాడు. అసలు ఏం జరిగిందో తెలియక తనని కాదని తనకన్నా తక్కువ మార్కులు వచ్చిన వారిని ఎంపిక చేయడం వెనుక మర్మం ఏంటో



| | | |
|---|---|---|
| 94 | 2518137591 | 184.12171 |
| 95 | 2518139791 | 183.90506 |
| 96 | 2537100995 | 183.86788 |
| 97 | 2518112018 | 183.79291 |
| 98 | 2516105233 | 183.75159 |
| 99 | 2513107169 | 183.68941 |
| 100 | 2526100036 | 183.65517 |
| 101 | 2518113015 | 183.39242 |
| 102 | 2518103403 | 183.34652 |
| 103 | 2537100462 | 183.25819 |

కారణాలు తెలియక అయోమయ స్థితిలో ఉన్నాడు. దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించలేదన్నట్టు...ఇక ఇప్పుడు తన పరిస్థితి దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించలేదనే అనే చందంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశాడు. అసలు తప్పు ఎక్కడ జరిగిందో తెలియదు, ఎవరు చేశారో తెలియదు కానీ తాను శిక్ష అనుభవిస్తున్నానని ఎక్కడైనా పొరపాట్లు జరిగితే సరిచేసి తనకు న్యాయం చేయాలని బాధితుడు ప్రవీణ్ ప్రభుత్వాన్ని వేడుకున్నాడు. ప్రవీణ్ కు న్యాయం జరుగుతుందో లేదో ఇక చూడాలి మరి.

## పర్యావరణ పరిరక్షణ భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



తెలంగాణ పత్రిక -(బోథ్ )- అదిలాబాద్ :- పట్టణం కేంద్రంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కామర్స్ డిగ్రీ కళాశాలలో శనివారం రోజు కళాశాలలో ప్రిన్సిపల్ డా. అతిక్ బేగం అధ్యక్షత వహించారు. డా. ఎం నవీన్ కుమార్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రొఫెసర్ మాట్లాడుతూ పర్యావరణ సమస్యలు దాని నివారణ మార్గాలు గురించి విద్యార్థులకు తెలియజేశారు. డా. ఎస్. నారాయణ తెలంగాణ యూనివర్సిటీ ప్రొఫెసర్ క్యాన్సర్ సమస్యలు, మనం తాగే నీటి వనరులు, గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రఘు గణపతి, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఆర్.వెంకటేష్ కోటయ్య, అనిత, చంద్రకాంత్, గోపాల్, కునాల్ బోధన బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా నీటి సంరక్షణపై అవగాహన సదస్సు

చెన్నూర్/22మార్చి (తెలంగాణ పత్రిక): మందమర్రి మండలం లోని సండ్రోన్ పల్లి లో ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం రోజున రైతు వేదికలో రైతులతో ఏర్పాటు చేసిన అవగాహనసదస్సులో మండల పరిషత్ ఆభివృద్ధి అధికారి రాజేశ్వర్ మాట్లాడుతూ,సకల ప్రాణ కోటి మనుగడకు నీరే ప్రాణాధారం కావున ప్రతి ఒక్కరు నీటి సంరక్షణకై పాటు పడుతూ నీటిని దుర్వినియోగం చెయ్యకుండా పొదుపుగా వినియోగించాలని వివిధ నీటి పొదుపు మార్గాలపై అవగాహన కల్పించారు.మండల వ్యవసాయ అధికారి జి.కిరణ్మయి మాట్లాడు తూ ప్రపంచంలోనే అత్యధికంగా నీటిని పొదుపు పద్ధతులను పాటిస్తూ వ్యవసాయాన్ని కొనసాగిస్తున్న దేశంగా ఇజ్రాయిల్ ఉందని కావున మన రైతులందరు కూడా ఇజ్రాయిల్ ను




ఆదర్శంగా తీసుకుని సూక్ష్మ నీటి పారుదల పద్ధతులైనటువంటి డ్రిప్,తుంపర్ల సేద్య పరికరాలు విరివిగా వినియోగించాలని తెలిపారు వేసవి లో లోతు దుక్కులు దున్నుట, వాలుకి అడ్డంగా దున్నుట,పొలం గట్లపై లైవ్ ఫెన్సింగ్,ఆరు తడి పంటల సాగు తదితర పద్ధతుల ద్వారా నీటిని సంరక్షించుకొనే విదానాలపై అవగాహన పెంచుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి రైతులకు అవగాహన కల్పించారు.అధిక భూతాపం కారణంగా భూమి వేడెక్కి మంచు కొండలు, హిమనినాధాలు కరిగి సముద్ర మట్టం పెరుగుతుందని తద్వారా వరదలు సంభవిస్తాయి. కాబట్టి శ్రేష్టమైన,సరైన నీటి పొదుపు పద్ధతులను పాటించి భూమిని కాపాడుకోవాలని సహాయ భూగర్భ జల శాస్త్రవేత్త గణేష్ తెలిపారు.ఈకార్యక్రమంలో సహాయ భూగర్భ భౌతిక శాస్త్ర వేత్త దివ్య, వ్యవసాయవిస్తరణ అధికారి కనకరాజు,పంచాయతీ రాజ్ ఏ.ఈ.ఇసాక్, మాజీ సర్పంచ్ ఓడినల కొమురయ్య, సిద్దాం జనార్ధన్, పెరుమాండ్ల వెంకటేష్, డైనేని రాజకుమార్,మండల పరిదిలోని రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 1నుండి ప్రజలకు సన్న బియ్యాన్ని పంపిణీ చేయాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మార్చి 22:- రేషన్ దుకాణాలలో సన్నబియ్యం సరఫరా అంశంపై రేషన్ డీలర్లు, రెవెన్యూ అధికారులతో ఆయన శనివారం తన ఛాంబర్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏప్రిల్ 1వ తేదీ నుంచి అన్ని రేషన్ దుకాణాలలో సన్నబియ్యాన్ని పంపిణీ చేయాలన్నారు. ప్రజలెవరికి ఎట్టి పరిస్థితుల్లోనూ దొడ్డు బియ్యాన్ని ఇవ్వవద్దు అన్నారు. సన్న బియ్యం జారీ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా ఉండాలన్నారు. వేసవికాలం ఎండలు అధికంగా ఉన్నందున్న రేషన్ దుకాణాలకు వచ్చే ప్రజల దాహార్తి తీర్చేందుకు మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాట్లు చేయాలని, ప్రజలుకు ఎండ నుంచి రక్షణ కల్పించేలా తగిన ఏర్పాట్లను చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సివిల్ సప్లయిస్ డిఎం వేణుగోపాల్, డిఎస్ఓ




కిరణ్ కుమార్, రేషన్ డీలర్లు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రాములోరి తలంబ్రాలు మీ ఇంటివద్దకే నిర్మల్ బస్ మేనేజర్-కె.పండరి





నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మార్చి 22:- ఎప్రిల్ 6 తేదీ శ్రీరామ నవమి రోజు జరుగుతున్న శ్రీ సీతారామచంద్ర స్వామి కల్యాణ తలంబ్రాలు మీ ఇంటి వద్దకే కేవలం 151/- రూ. లు చెల్లింపుతో ఆర్టీసీ కార్గో ద్వారా అందుకొనే అరుదైన అవకాశాన్ని నిర్మల్ ఆర్టీసీ కలిపిస్తుందని డిపోమేనేజర్ కే.పండరి తెలిపారు. వీలు పడక, సమయం దొరకక భద్రాచలం వెళ్లలేని భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని ఆయన తెలిపారు. నిర్మల్ బస్టాండ్ లో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయబడిందని 151/- చెల్లించి రషీదు పొందాలని శ్రీ సీతారాములవారి కళ్యాణం అనంతరం మీ ఇంటి వద్దకే తలంబ్రాలు అందిస్తామని డిపోమేనేజర్ తెలిపారు. పలువురు ప్రయాణికులకు రషీదులు ఇప్పించారు. శ్రీ సీతారాముల కల్యాణ పోస్టర్ ను విడుదల చేశారు. కార్యక్రమములో అసిస్టెంట్ మేనేజర్ ఐ. రాజశేఖర్, స్టేషన్ మేనేజర్ ఎ. ఆర్.రెడ్డి కార్గో ఎగ్జిక్యూటివ్ కిషోర్ కుమార్, కంట్రోలర్లు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడపకూడదు

**-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**
**- జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలను నియంత్రించాలి**
**- ఇచ్చోడా, నేరడిగొండ, సిరికొండ పోలీస్ స్టేషన్లను సందర్శించిన జిల్లా ఎస్పీ**
**- దాబాలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకూడదు.**
**- గంజాయి, మత్తు పదార్థాలను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు పటిష్టమైన బందోబస్తు చర్యలు**

తెలంగాణ పత్రిక-( బోథ్) -మార్చి 22:- అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ, నేరడిగొండ, సిరికొండ మండలాల పోలీస్ స్టేషన్లను సందర్శించిన జిల్లా ఎస్పీ, మొదటగా సిబ్బంది ద్వారా సెల్యూట్ స్వీకరించి, పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్లో ఉన్న వాహనాల పై కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మండలాల పరిధిలో జాతీయ రహదారి ఉన్నందున ఎలాంటి రోడ్డు ప్రమాదాలు








జరగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపడుతూ ఎక్కువగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహిస్తూ, రోడ్డు ఇంజనీరింగ్ తప్పిదం ఉన్న ప్రదేశాలలో సైన్ బోర్డులు, రంబుల్ స్ట్రిప్స్, జిగ్జాగ్ పద్ధతిని ఆవలంబిస్తూ ప్రమదాలను అరికట్టాలని తెలిపారు. మండలాల పరిధిలో ఎలాంటి మత్తు పదార్థాలను, గంజాయి పండించడం సేవించడం లాంటివి జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఇచ్చోడ మండల కేంద్రంలో ఎలాంటి శాంతి భద్రతల సమస్యలు తదితకుండా ముందస్తు జాగ్రత్తలు చేపడుతూ అన్ని వర్గాల ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ముందస్తు మీటింగ్లు నిర్వహిస్తూ పర్యవేక్షిస్తుండాలని తెలిపారు. ముఖ్యంగా రహదారిలో దాబాలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు మద్యం సేవించడం లాంటి వాటిని ఉపేక్షించకుండా నిరంతరం ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ అప్రమత్తమై విధుల నిర్వర్తించాలని సూచించారు.ఆదివాసి ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పిస్తూ గంజాయి వల్ల ప్రభుత్వ పథకాలను నష్టపోతారు అనే విషయాన్ని తెలియజేస్తూ చైతన్య పరచాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో ఉన్న సైబర్ క్రైమ్, చైల్డ్ మ్యారేజ్, యువతకు చదువుతూ ఉన్న లబ్ధిపై అవగాహన కల్పించే చైతన్యపరచాలని సూచించారు. స్టేషన్ల పరిధిలో రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఎలాంటి పెండెన్సీ లేకుండా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్, ఇచ్చోడ సిఐ భీమేష్, ఎస్సైలు తిరుపతి, శ్రీకాంత్, శివరాం ప్రసాద్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా భూగర్భ జల శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మార్చి 22:- శనివారం కడెం మండల కేంద్రంలోని రైతు వేదికలో మార్చి 22అంతర్జాతీయ జల దినోత్సవం సందర్భంగా మండల రైతులకు, మహిళ సమాఖ్య సభ్యులకు నీటి పొదుపు, నిత్యజీవితంలో నీటి ప్రాముఖ్యత, ఇంకుడు గుంతలు, తదితర అంశాలపై భూగర్భ జల శాఖ అధికారులు అవల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా భూగర్భ జల శాఖ అధికారి పి. శ్రీనివాస బాబు మాట్లాడుతూ, నీరు లేకుంటే మానవ మనుగడ సాధ్యం కాదని, మనుషులకే కాకుండా జీవులన్నింటికీ నీరు చాలా అవసరమని తెలిపారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా నీటిని వృధా చేయకుండా పొదుపు చేయాలన్నారు. ఎన్నో దేశాలు నీరు దొరకక ఎన్నో ఇబ్బందులనుఎదుర్కొంటున్నాయని. నీటిని పొదుపు చేయడం ద్వారా భావితరాలకు నీటిని అందించిన వారమవుతామని తెలిపారు. అనంతరం డిఆర్డిఓ విజయలక్ష్మి మాట్లాడుతూ, ప్రతి ఇంటికి ఒక ఇంకుడు గుంతను ఏర్పాటు చేసుకోవడం ద్వారా వర్షపు నీరు, నిత్యవసరాలకు వినియోగించిన నీరు ఇంకుడు గుంతలలో ఇంకి భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయి అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఇంకుడు గుంటల నిర్మాణం చేపట్టాలన్నారు. ఆదర్శ రైతులు మల్లేష్, రాజమల్లు, బైరి గంగరాజు, లను అధికారులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ అరుణ, మండల వ్యవసాయ అధికారి



దినేష్, ఉద్యానవన అధికారి స్పందన, ఈజీఎస్ హెచ్ఆర్ సుధాకర్ , మిషన్ భగీరథ ఏఈఈ అభిలాష్, నీటిపారుదల ఏఈఈ విశాల్, మండల పంచాయతీ రాజ్ అధికారి కవిరాజ్, రైతులు, మహిళా సమాఖ్య సంఘ సభ్యులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులంతా పాఠశాల స్థాయి నుంచి సామాజిక అంశాలపై అవగాహనను కలిగి ఉండాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక- మార్చి 22:- శనివారం కలెక్టరేట్లోని తన చాంబర్లో బాలశక్తి కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ సందర్శనకు వచ్చిన నిర్మల్ కేజీబీవీ విద్యార్థినులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సామర్థ్యాలు పెంచేందుకు జిల్లాలో ప్రత్యేకంగా బాలశక్తి కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. విద్యార్థులకు కలెక్టర్ కార్యాలయ పనితీరు, రెవెన్యూ అంశాలు, తదితర విషయాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులంతా చరిత్ర, రాజ్యాంగం, జనరల్ నాలెడ్జ్ పై పట్టు సాధిస్తే ప్రభుత్వ ఉద్యోగాలను సులభంగా సాధించవచ్చును అన్నారు. పలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు సమీకృత జిల్లా కార్యాలయాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో అధికారులు సలోమి కరుణ, డాక్టర్ శ్రీనివాస్, కేజీబీవీ విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.





## ఎండల తీవ్రతకు ప్రజలు ఇబ్బందులకి గురికావద్దు- అందుకే టెలిఫోన్ లోనూ ప్రజావాణి

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మార్చి 22:- అధిక ఉష్ణోగ్రతల కారణంగా జిల్లాలోని మారుమూల ప్రాంతాల ప్రజల సహాయార్థం ప్రతి సోమవారం టెలిఫోన్ ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేసవి కాలం అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో 24.03.2025 నుండి ప్రతీ సోమవారం ప్రజలు ప్రజావాణి కార్యక్రమానికి తమ అర్జీలను సమర్పించేందుకు వీలుగా ఉదయం 10:30 నుంచి 11 గంటల వరకు టెలి ఫోన్ ప్రజావాణి నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగా ప్రజలు



తమ ఇంటి వద్ద నుంచే 91005 77132 ఫోన్ నంబర్ ను సంప్రదించడం ద్వారా నేరుగా తమ సమస్యలను తెలిపి, దరఖాస్తులను వాట్సప్ ద్వారా పంపవచ్చునన్నారు. టెలిఫోన్ ప్రజావాణి ద్వారా స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి, ఆన్ లైన్ లో నమోదు చేసి పరిష్కరిస్తామని తెలిపారు. అలాగే 11:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంట వరకు యధావిధిగా సాధారణ ప్రజావాణి కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని దూర ప్రాంత ప్రజలు టెలిఫోన్ ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బీసీలకు 42% రిజర్వేషన్ చారిత్రక నిర్ణయం బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్





**- బోథ్ నియోజకవర్గ (బీసీ) బిడ్డల తరపున సీఎం రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు**

తెలంగాణ పత్రిక -(బోథ్ )- నేరడిగొండ -మార్చి 22 :- అదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం బీసీ బిల్లుకు 42% రిజర్వేషన్ల బిల్లును ఆమోదిస్తూ మరియు రాజీవ్ యువ వికాసం నిరుద్యోగ పథకం ప్రకటించిన సందర్భంగా నేరడిగొండ మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి కార్యకర్తలతో కలిసి పాలాభిషేకం చేశారు. ఆడే గజేందర్ మాట్లాడుతూ బీసీ బాంధవుడు మన రేవంతన్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆడే వసంతరావు మైనార్టీ సెల్ చైర్మన్ వకీల్, యువజన అధ్యక్షులు బద్దం పోతారెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి నాయుడు రవి , బి రాములు, పాల శంకర్, నారాయణ సింగ్, కమల్ సింగ్, కేవల్ సింగ్, కైలాష్ సెట్, భీమ్ రాజు గౌడ్, రమేష్ ,కుంటశంకర్, రాథోడ్ మధుకర్, సుభాష్, గంధం నవీన్ ,సింగారపు స్వామి, ఇసాక్, రహిల్ ,నారాయణరెడ్డి, తీగల విలాస్, రమేష్ నారాయణ,యువ నాయకులు ఎండి సద్దాం కార్యకర్తలు, మండల నాయకులు తదితరులున్నారు.

## ప్రతీ పిల్లవాడు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సేవలను ను ఉపయోగించుకోవాలి

తెలంగాణ పత్రికబోథ్- మార్చి 22:- మండల కేంద్రంలో గల నాగభూషణం హై స్కూల్ లో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సతీష్ మాట్లాడుతూ... పిల్లలు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సేవలను వినియోగించుకోవాలని వారి హక్కులకు ఎటువంటి భంగం కలిగిన ఈ 1098 నెంబర్ కి కాల్ చేసి వాటి సేవలు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త జక్కుల వెంకటేష్ మాట్లాడుతూ ఈ పిల్లందరూ సామాజిక అంశాల పట్ల అవగాహన పెంచుకొని పిల్లలు జాగరూకతతో ఉండాలని ప్రతీ ఒక్కరూ బాగా చదివి మంచి పేరు తెచ్చుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల



ప్రధానోపాధ్యాయుడు కిషోర్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు...

నిజమాబాద్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మార్చి 22:- నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ను జిల్లా మరియు రాష్ట్ర నాయకులు కలిసి అభినందనలు తెలియజేసారు. జిల్లాలో తమరి సేవల వల్ల శాంతి భద్రతలతో పాటు ప్రజలకి చట్టపరమైన న్యాయాన్ని అందిస్తూ నిజామాబాదు జిల్లా ప్రజలకి మీ సేవలు మరింత చేరువై "జనం కోసం మనం" అనేల జిల్లా పోలీస్ సేవలు ఉండాలని కోరుకుంటున్నామని తెలిపారు. వీరిలో రాష్ట్ర కో-ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, కేశ వేణు నుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మాజీ కార్పొరేటర్ కొండపాక రాజేష్ , మరియు ఎన్ ఎస్.యు.ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేణురాజ్ లు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



# మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు బాలుడిని తరలింపు..





## - ఐటీడీఏ అంబులెన్స్ ఏర్పాటు చేసిన సామ రూపేష్ రెడ్డి

తెలంగాణ పత్రిక -(బోథ్ )-జైనాథ్-మార్చి 22 :- అదిలాబాద్ జిల్లా జైనాథ్ మండలం బెల్లూరి గ్రామానికి చెందిన కుమ్ర నారాయణ%ఎ%మూడు సంవత్సరాల బాలుడు అనారోగ్యంతో బాధపడుతూ రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.అయితే రిమ్స్ వైద్యులు పరీక్షించి బాలుడికి మెరుగైన వైద్యం అవసరమని సూచించారు.లంగ్స్ లో ప్రాబ్లం ఉండటంవల్ల బాలుడు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నాడని ఈయనను హైదరాబాదు తరలించాల్సిన అవసరం ఉందని రిమ్స్ వైద్యులు కుటుంబ సభ్యులకు సూచించారు. దీంతో కుటుంబ సభ్యులు అదిలాబాద్ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డినిలి సంప్రదించగా ఆయన మానవతా దృక్పథంతో స్పందించి ఐటిడిఏ అధికారులతో మాట్లాడి సదరు ఐటిడిఏ అంబులెన్స్ ను ఏర్పాటు చేసి బాలుడు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని నిలోఫర్ ఆసుపత్రికి శుక్రవారం రాత్రి తరలించారు. దీంతో కుటుంబ సభ్యులు సామ రూపేష్ రెడ్డి తో పాటు ఐటిడిఏ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఆయన వెంట వాగు సంతోష్ తదితరులు ఉన్నారు.

# సోనాల మండల క్రీడాకారుల స్ఫూర్తి అభినందనీయం

## - వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి



తెలంగాణ పత్రిక (బోథ్ ) సోనాల మార్చి 22:- సోనాల మండల కేంద్రంలో గత 15 రోజుల నుంచి నిర్వహిస్తున్న సోనాల ప్రీమియర్ లీగ్ (ఎస్ పి ఎల్) ఫైనల్ మ్యాచ్ సందర్భంగా గెలిచిన జట్లకు బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోనాల మండల పరిధిలోని యువకులు క్రీడాకారులు కలిసి అత్యున్నత ప్రమాణాలతో ఈ లీగ్ నిర్వహించడం అభినందనీయమని, క్రీడా స్ఫూర్తితో స్నేహపూర్వక వాతావరణంలో క్రీడాకారులందరినీ ఐక్యం చేయడానికి ఈ లీగ్ ఉపయోగపడిందని తెలిపారు ఈ మండల క్రీడాకారుల యొక్క అవసరాన్ని గుర్తించి మండల కేంద్రం చుట్టూ లేదా మండల పరిధిలో ఎక్కడైనా ప్రభుత్వ స్థలం ఉంటే క్రీడా మైదానం ఏర్పాటుకు కృషి చేస్తామని, రెవెన్యూ అధికారులు స్థల పరిశీలన చేయాలని తెలిపారు అనంతరం విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల తాహసిల్దార్ మల్లేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, నిర్వహణ మరియు దాతలు గాజుల పోతన్న, ప్రతాప్ ప్,విజయ్,బోరె రవీందర్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ బత్తుల రమేష్,పలు జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ అడ్వొకేట్స్ సొసైటీ ఎన్నికల అధికారుల నియామకం...



నిజామాబాద్ టౌన్ ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి ) మార్చ్ 22నిజామాబాద్ జిల్లా అడ్వొకేట్స్ మ్యుచువల్లి ఎయిడెడ్ కో-ఆపరేటీవ్ సొసైటీ లిమిటెడ్ 2025-26 వార్షిక ఎన్నికల నిర్వహణ కోసం ప్రధాన ఎన్నికల అధికారిగా ఎర్రం విఘ్నేశ్,అసిస్టెంట్ ఎన్నికల అధికారిగా బిట్ల రవిని నియమిస్తూ సొసైటీ అధ్యక్షుడు మాదస్తు రాజారెడ్డి, కార్యదర్శి కొండకొల్ల శ్రీనివాస్ ఉత్తర్వులు జారీచేశారు. జిల్లాకోర్టు ప్రాంగణంలోని సొసైటీ కార్యాలయంలో రాజారెడ్డి,శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాబోయే ఆర్థిక సంవత్సరానికిగాను నాలుగు డైరెక్టర్ పదవులకు ఎన్నికలు జరుగుతాయని తెలిపారు.ఎన్నికల విధివిధానాలు ఎన్నికల అధికారులు ప్రకటిస్తారని అన్నారు.కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు నిర్మల్కర్ సంతోష్,నారాయణ దాసు, గోవర్ధన్,శంకర్, న్యాయవాదులు నరేందర్ రెడ్డి, మాణిక్ రాజు,ఆశ నారాయణ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం ఆటలాడుకుంటుంది



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) మార్చ్ 22పదో తరగతి పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించలేక కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుంటుందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. ఈమేరకు ' ఎక్స్' వేదికగా కవిత స్పందించారు. 'పరీక్ష పూర్తి కాకముందే ప్రశ్నా పత్రం వాట్సాప్ లో ప్రత్యక్షమవడం, సంస్కృతం ప్రశ్నా పత్రానికి బదులు తెలుగు ప్రశ్నా పత్రం ఇవ్వడం సర్కార్ పేలవమైన పనితీరుకు నిదర్శనం. విద్యాశాఖను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన వద్ద అట్టిపెట్టుకోవడం వల్లే రాష్ట్రంలో విద్యారంగం విస్మరణకు గురవుతున్నది. ప్రభుత్వ తప్పిదాలను ఎత్తిచూపుతున్న వారి పై బూతులు తిట్టడం మానేసి పాలన పై దృష్టి పెట్టి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నా' అని కవిత ట్వీట్ చేశారు.

# రోడ్ నిర్మాణం చేపట్టాలని వినతిపత్రం అందజేత

## - బిజెపి మండల అధ్యక్షుడు నవీన్ ఆధ్వర్యంలో....



కోటగిరి తెలంగాణ పత్రిక మార్చ్ 22.కోటగిరి మండల కేంద్రంలోని ప్రభుత్వ సెకండరీ ఉన్నత పాఠశాల నుండి ప్రభుత్వ హాస్పిటల్ వెళ్లే రోడ్డు వరకు 33 ఫీట్ల సీసీ రోడ్ నిర్మాణ పనులు చేపట్టాలని తహసీల్దార్ పంచాయతీ రాజ్ జీపీ అధికారులకు మండల బీజేపీ అధ్యక్షులు ఏముల నవీన్ ఆధ్వర్యంలో నాయకులతో కలసి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాల జూనియర్ కళాశాల మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు గ్రామ ప్రజలు పోతంగల్ ప్రధాన దారి పక్కన ఉన్న హాస్పిటల్ వరకు వెళ్లే వారని గుర్తు చేశారు. కోటగిరి గ్రామ ప్రజల సమస్యను దృష్టిలో ఉంచుకొని ఇబ్బందులు కలగకుండా 33 సీట్ల సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని అధికారులకు కోరారు.మండల కేంద్రంలోని సిసి రోడ్ సిసి రోడ్డు నిర్మాణాలను ఎన్ ఆర్ జి ఎస్ నిధులతో చేపట్టడం జరుగుతుందని గుర్తు చేశారు. గ్రామాలలోని సిసి రోడ్ల నిర్మాణంలోని భాగంగా ప్రభుత్వ గవర్నమెంటు హాస్పిటల్ వెళ్లే 33 ఫీట్ల సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలన్నారు.రోడ్డు నిర్మాణం చేపట్టని ఎడల బిజెపి ఆధ్వర్యంలో ఉద్యమాలను విధృతం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డాన్ రాజు, మామిడి సాయి ప్రసాద్, మామిడి శ్రీనివాస్, కమ్మరి శ్యామ్, కాశి,పత్తి సతీష్, విఠల్, గంగాధర్, మేత్రి చింటు, నరేష్ తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు వినతి...



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) మార్చ్ 22నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం భవానిపేటలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి అగ్రవర్ణ వర్గాలు అడ్డంకులు కలిగిస్తున్నాయని, దళిత నాయకుడు బంగారు సాయిలు, ఎంపీజే జిల్లా అధ్యక్షుడు శేఖ్ హుస్సేన్, సక్కి విజయ్ ఆరోపించారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు వారు జిల్లా సబ్ కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.విగ్రహ స్థాపనకు తక్షణ అనుమతులు ఇచ్చి ఎటువంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. అలాగే, విగ్రహ ప్రతిష్ఠాపనకు అడ్డంకులు సృష్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కేశ్ పల్లి రవి, ప్రభంజన్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎడపల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన పోలీస్ కమీషనర్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్:-22నిజామాబాద్ పోలీస్ కమీషనర్ సాయి చైతన్య శుక్రవారం సాయంత్రం ఎడపల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ పోలీస్ స్టేషన్ పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. గంజాయినిర్మూలనకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎవరయిన గంజాయికి బానిస అయితే వారికి కౌన్సిలింగ్ ఇవ్వాలని తెలిపారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయటం జరిగిందని తెలియజేశారు. సైబర్ నేరాల నుండి ప్రజలు అప్రమత్తం వుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఎసిపి శ్రీనివాస్, బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు, ఎడ పల్లి ఎస్.ఐ వంశీ కృష్ణ పాల్గొన్నారు.

# నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కి విశ్వహిందూ పరిషత్ వినతిపత్రం




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్:-22 విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 12న హనుమాన్ జయంతి సందర్భంగా చేపట్టే వీర హనుమాన్ విజయాత్ర ర్యాలీ ఆర్మూర్, బోధన్, నిజామాబాద్ లో నిర్వహించడానికి అనుమతి కోరుతూ నిజామాబాద్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సాయి చైతన్యకు విశ్వహిందూ పరిషత్ నాయకులు శుక్రవారం మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ స్థాపించి 60 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అజరామర పదంలో 60 ఏళు అనే పుస్తకాన్ని సీపీకీ అందించారు. సభ్యులు పాల్గొన్నారు.


# నిజామాబాద్ జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ మాతృమూర్తి దశ దిన కర్మ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్:-22 కార్యక్రమం లో పాల్గొన్న బోధన్ గౌడ సంఘం అధ్యక్షుడు, సభ్యులు నిజామాబాద్ జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి మాతృమూర్తి దిన కర్మ కార్యక్రమం సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం నర్సాయి పల్లి గ్రామంలో జరిగింది. సూపరింటెండెంట్ మాతృమూర్తి చిత్ర పటానికి పుష్ప గుచ్ఛం ఉంచి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోధన్ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు పి గంగాధర్ గౌడ్,వి. రామా గౌడ్ ,రాజేందర్ గౌడ్, హరి గౌడ్, ఎడపల్లి మండల గౌడ సంఘం అధ్యక్షుడు నట్ రాజ్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# నేడు జిల్లాకు సీఎం రాక..





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్:-22ఇందూరు తిరుమలలో జరిగే స్వామివారి కల్యాణానికి హాజరునిజామాబాద్ జిల్లాలోని మోపాల్మండలం నర్సింగ్ పల్లిలో గల ఇందూరు తిరుమల వార్షిక బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఆదివారం జరిగే స్వామివారి కల్యాణానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరుకానున్నారని ఆలయ ప్రతినిధులు తెలిపారు. ఈవిషయమై భద్రతా ఏర్పాట్ల గురించి అధికారులు, పోలీసులు చర్చిస్తున్నట్లు సమాచారం.

# ఫోక్సో కేసులో యువకుడి అరెస్ట్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్:-22 ఫోక్సో కేసులో జక్రాన్‌పల్లి మండలానికి చెందిన యువకుడిని ఏలూరు పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. ఏలూరు జిల్లా ద్వారక తిరుమలకు చెందిన బాలికకు జక్రాన్‌పల్లికి చెందిన ఓ యువకుడు ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం అయ్యాడు. అనంతరం ఆ యువకుడు మూడు నెలల క్రితం ఆమెను జక్రాన్‌పల్లి తీసుకువచ్చాడు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఏలూరు పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. నిందితుడిని అప్పుడే అరెస్ట్ చేశారు. అయితే నిందితుడికి జక్రాన్‌పల్లి మండలం కలిగోట్‌కు చెందిన సురేశ్ అనే వ్యక్తి సహకరించాడు. ఆయనను విచారణకు రావాలని సూచించినా.. ఏలూరు వెళ్లకపోవడంతో శనివారం అక్కడి నుంచి పోలీసులు వచ్చి అరెస్ట్ చేసి తీసుకెళ్లారు.




## బీఆర్ఎస్ మళ్ళీ అధికారంలోకి వస్తుంది.!

### - పార్టీ అధినేత, గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్

సిద్ధిపేట జిల్లా ప్రతినిధి, మార్చి 22 (తెలంగాణ పత్రిక): రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో మళ్ళీ అధికారంలోకి వస్తుందని.. ఆ పార్టీ అధినేత, గజ్వేల్ ఎమ్మెల్యే కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కేసీఆర్) పునరుద్ఘాటించారు. ఈ నేపథ్యంలోనే గోదావరిఖని నుంచి మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చేపట్టిన పాదయాత్ర శనివారం కేసీఆర్ ఫాంహౌజ్ కు చేరుకుంది. ఈ సందర్భంగా పాదయాత్ర నిర్వహించినవారితో సమావేశమైన కేసీఆర్ మళ్ళీ అధికారం తమదేనని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారని, తమ పదేళ్ల పాలనలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేవన్నారు. కానీ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం సమస్యల సుడిగుండంలో చిక్కుకుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎండగట్టాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ కేడర్ ఒక్కొక్కరు.. ఒక్క కేసీఆర్ లా తయారు కావాలని ఆకాంక్షించారు. ఈసారి సింగిల్ గానే అధికారంలోకి వస్తామన్నారు. ఎవరితోనూ పొత్తులు ఉండవని కేసీఆర్ వ్యాఖ్యానించారు. ఇటీవలి కాలంలో తన ఫాం హౌజ్ కు వచ్చి కలుస్తున్న వేర్వేరు నియోజకవర్గాల నాయకులతో కేసీఆర్ తరచూ మళ్ళీ అధికారంలోకి వస్తామని ధీమాను వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే.!

## మే 12న నాగార్జునసాగర్ బుద్ధవనంకు

# 140 దేశాల నుంచి 140 మంది ప్రపంచ సుందరిలు రాక

### - తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను చాటి చెప్పే విధంగా ఏర్పాటు-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవార్



తెలంగాణ పత్రిక,నల్లగొండ మార్చి 22: ఈ సంవత్సరం మే నెల లో హైదరాబాదులో నిర్వహించనున్న ప్రపంచ సుందరి పోటీలలో పాల్గొనే పోటీదారులు బుద్ధవనాన్ని సందర్శించే అవకాశాలు ఉన్నాయని రాష్ట్ర పర్యటక శాఖ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి తెలిపారు. ఇందుకుగాను బుద్ధవనంలో అవసరమైన ఏర్పాట్ల నిమిత్తం శనివారం ఆయన నాగార్జునసాగర్ సమీపంలోని బుద్ధవనం లో నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,ఎస్పీ శరత్ చంద్ర పవార్ లతో కలిసి సమీక్ష నిర్వహించారు.సమీక్ష అనంతరం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మేలో నిర్వహించనున్న ప్రపంచ సుందరి పోటీల సందర్భంగా పోటీలలో పాల్గొనే వివిధ దేశాలకు చెందిన పోటీదారులు ధ్యానం నిమిత్తం బుద్ధ వనాన్ని సందర్శించే అవకాశాలు ఉన్నాయని, అందువల్ల ఇక్కడ ఏర్పాట్ల నిమిత్తం సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. వారు బుద్ధవనం తోపాటు,విజయ విహార్, నాగార్జునసాగర్ డ్యాం ను సందర్శించే అవకాశం ఉందని అన్నారు.వివిధ దేశాల నుండి వచ్చిన వారందరికీ బుద్ధవనాన్ని ఒక పర్యాటక ప్రాంతంగా,ధ్యాన కేంద్రంగా చూపించడంతోపాటు, ప్రపంచవ్యాప్తంగా బుద్ధవనం పేరు, ప్రతిష్టలు చాటి చెప్పే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ప్రపంచ సుందరి పోటీలలో పాల్గొని ఇక్కడికి సందర్శనకు వచ్చే వారికి గద్వాల, పోచంపల్లి వంటి చీరల ప్రాముఖ్యత, తెలంగాణ టూరిజం ,చేతివృత్తులు, కలంకారీలు, తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను చాటి చెప్పే విధంగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు . అంతకుముందు ఎమ్ డి జిల్లా కలెక్టర్ ,ఎస్పీ,పర్యాటక శాఖ అధికారులు,ఇతర సంబంధిత శాఖ ల అధికారులతో బుద్ధవనం సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. మే 7 నుండి 31 వరకు హైదరాబాదులో మిస్ వరల్డ్ పోటీలు జరగనున్నాయని, మే 12న బుద్ధపూర్ణిమ సందర్భంగా నాగార్జునసాగర్ వద్ద ఉన్న బుద్ధవనం లో నిర్వహించే కార్యక్రమాలతో పాటు ధ్యానం లో పాల్గొనేందుకు ప్రపంచ సుందరి పోటీలలో పాల్గొన్న వారు రానున్నట్లు తెలిపారు. సుమారు 140 దేశాల నుంచి 140 మంది ప్రపంచ సుందరి పోటీలలో పోటీదారులు పాల్గొంటున్నారని, ఆసియా ఖండం నుంచి సుమారు 30 మంది పాల్గొంటున్నట్లు ఆయన వెల్లడించారు .మే 12 న బుద్ధపూర్ణిమ సందర్భంగా వీరు ధ్యానంలో పాల్గొనే నిమిత్తం 140 మంది లేదా ఆసియా ఖండానికి చెందిన 30 మంది ఇక్కడికి వచ్చే అవకాశం ఉందని, అందుకు తగ్గ ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులతో కోరారు. మే 12 న వీరు హైదరాబాద్ నుండి బయలుదేరి విజయ విహార్ చేరుకొని బుద్ధవనాన్ని సందర్శిస్తారని, బుద్ధ వనంలో బుద్ధ చరితవనం సందర్శన తర్వాత బుద్ధ స్తూపాన్ని సందర్శించి అక్కడ ధ్యానం చేస్తారని చెప్పారు. ఈ సందర్భంగా వారికి ఘన స్వాగతం పలికేందుకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయాలని, కళాకారులతో స్వాగత కార్యక్రమం, డ్రోన్ షో వంటివి ఏర్పాటు చేయాలని, ఆరోజు అటవీ శాఖ ద్వారా బుద్ధ వనంలో మరింత పచ్చదనాన్ని పెంపొందించేలా మొక్కలు ఏర్పాటు చేయాలని చెప్పారు.బుద్ధ వనం సందర్శించే ప్రపంచ సుందరి పోటీలలో పాల్గొన్న వారందరికీ అవసరమైన రాత్రి భోజనం, వసతి సౌకర్యాలు అన్నిటిని ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయాలని, ఇందుకు సమగ్రంగా ప్రణాళిక రూపొందించాలని కోరారు. బుద్ధవనం మినీ కాన్ఫరెన్స్ హాల్లో జనరేటర్, ఏసీలు ఏర్పాటు చేయాలని, తెలంగాణ పర్యాటకాన్ని



తెలిపే విధంగా వీడియో షో ఏర్పాటు చేయాలని, డ్రోన్ షో ఏర్పాటు చేయాలని చెప్పారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొని ఇక్కడికి వచ్చే వారందరికీ అవసరమైన ఏర్పాట్లను రెవెన్యూ యంత్రాంగం తరఫున చేస్తామని, వారికి అవసరమైన వసతి, సౌకర్యాలు కల్పిస్తామని, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఇంచార్జ్ గా ఉ ంటారని తెలిపారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ బుద్ధ వనం సందర్శించే ప్రపంచ సుందరి పోటీదారులందరికి పూర్తిస్థాయిలో భద్రత కల్పిస్తామని, ఆరోజు బుద్ధ వనం వచ్చే వారికి పాసులను జారీ చేయడంతో పాటు, పోలీస్ సెక్యూరిటీని, అంబులెన్స్ సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.అనంతరం ఎండి, జిల్లా కలెక్టర్, ఎస్పీలు బుద్ధ చరిత వనం, బోటింగ్ పాయింట్, నాగార్జునసాగర్ డ్యాం, తదితరాలను సందర్శించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, దేవరకొండ ఏ ఎస్ పి మౌనిక, బుద్ధ వనం ఓఎస్డి సుబాన్ రెడ్డి,పురావస్తు శాఖ కన్సల్టెంట్ శివ నాగిరెడ్డి ,పర్యాటకశాఖ జనరల్ మేనేజర్లు సూర్యప్రకాష్,ఇబ్రహీం,పర్యాటక శాఖ ఇంజనీరింగ్ అధికారులు, అటవీశాఖ అధికారి సంగీత ఇతర శాఖల అధికారులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# కంటి ఆరోగ్యం జాగ్రత్త



అత్యంత ప్రధానమైనవే అయినప్పటికీ రోజువారీ పనుల్లో పడిపోయి కండ్ల ఆరోగ్యం గురించి మనం అంతగా పట్టించుకోం. అయితే, గంటల తరబడి డిజిటల్ తెరలకు అతుక్కుపోవడం, బల్బుల కాంతిలో గడపడం, ఆధునిక జీవనశైలి మన కండ్ల ఆరోగ్యానికి హాని చేస్తున్నాయి. మొదట్లో ఏమంత ఇబ్బందిగా అనిపించకపోయినా ఈ అలవాట్లు దీర్ఘకాలంలో కంటి సమస్యలకు అంటుకడతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కంటి సమస్యలకు కారణమయ్యే కొన్ని అలవాట్ల పట్ల శ్రద్ధ చూపాలని సలహా ఇస్తున్నారు.

**డిజిటల్ తెరల దెబ్బ:** స్మార్ట్‌ఫోన్లు, టీవీలు, కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌ల తెరలను గంటల తరబడి చూస్తుండటంతో కండ్లు ఒత్తిడికి గురవుతాయి. దీంతో పొడిబారడం, మంట, చూపులో సమస్యలు మొదలైనవి తలెత్తుతాయి. ఇవన్నీ అలా ఉంచితే తెరల నుంచి సోకే బ్లూ లైట్ మన నిద్రా చక్రం మీద దుష్ప్రభావం చూపుతుంది. డిజిటల్ పరికరాల వాడకం తప్పనిసరి కాబట్టి, 20 20 20 నియమాన్ని పాటించాలి. ప్రతి ఇరవై నిమిషాలకోసారి ఇరవై సెకండ్లు విరామం తీసుకోవాలి. ఓ ఇరవై అడుగుల దూరంలో ఉన్న వస్తువును చూడటమే ఈ విధానం. చిన్నపిల్లలు అదేపనిగా డిజిటల్ తెరలకు అతుక్కుపోతే హ్రస్వదృష్టి సమస్య తలెత్తుతుంది. కాబట్టి, ఆరుబయట ఆటలకు ప్రాధాన్యం ఇవ్వాలి.

**సమస్య నిర్లక్ష్యం:** తలనొప్పి, ఎక్కువ రోజులు కండ్లు పొడిబారడం, అలసిపోయినట్టు ఉండటం మొదలైనవి తీవ్రమైన కంటి సమస్యలకు తొలి సంకేతాలు. వీటిని నిర్లక్ష్యం చేస్తే మరిన్ని సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి కండ్లలో అసౌకర్యంగా ఉన్నా, చూపులో ఇబ్బందిగా అనిపించినా కండ్ల డాక్టర్‌ను సంప్రదించడం మంచిది. నిర్లక్ష్యం చేయకూడదు.

**రక్తంలో చక్కెర.. రక్తపోటు:** ఆరోగ్యకరమైన శరీరంతోనే ఆరోగ్యకరమైన కండ్లు సాధ్యమవుతాయి. ఒకవేళ మధుమేహం, అధిక రక్తపోటు ఉంటే కండ్ల మీద దుష్ప్రభావం పడుతుంది. మధుమేహ రోగుల్లో కంటి శుక్లాలు, గ్లకోమా, డయాబెటిక్ రెటినోపతీ, కంటి ఇన్ఫెక్షన్లు తలెత్తే ముప్పు ఎక్కువ. కాబట్టి రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయిలు, కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో పెట్టుకోవడం అత్యవసరం.

**సొంతవైద్యం వద్దు:** కండ్లకు ఏదైనా ఇబ్బంది వస్తే డాక్టర్ దగ్గరికి వెళ్లకుండా మనకు తెలిసిన వైద్యమో, తెలిసినవాళ్లు చెప్పిందో చేసేసుకుంటూ ఉంటాం. ఇక స్థానిక మందుల దుకాణానికి వెళ్తే కంటిమంట, అసౌకర్యానికి మామూలు డ్రాప్స్ ఇస్తాడు. అయితే, వీటిలో స్టెరాయిడ్స్ ఉండే అవకాశం ఉంటుంది. దీర్ఘకాలంలో ఇవి కండ్లకు హానిచేస్తాయి. కాబట్టి, కంటి డాక్టర్ సూచించిన డ్రాప్స్ మాత్రమే వాడాలి.

**అల్ట్రావయొలెట్ కిరణాలు:** సూర్యుడి కాంతిలో అల్ట్రావయొలెట్ (యూవీ) కిరణాలు కూడా ఉంటాయి. తగిన జాగ్రత్తలు తీసుకోకుండా ఎండలో తిరిగితే కాలం గడిచేకొద్దీ కండ్లలో శుక్లాలు, మాక్యులర్ డిజనరేషన్ (వయసు పెరిగే కొద్దీ తలెత్తే దృష్టిలోపం) లాంటి సమస్యలు తలెత్తుతాయి. సన్ గ్లాసెస్ వాడటం వల్ల అల్ట్రావయొలెట్ కిరణాల నుంచి కండ్లను రక్షించుకోవచ్చు. మనం వాడే సన్‌గ్లాసెస్ కూడా యూవీ ఏ, యూవీ బీ రేడియేషన్ నుంచి కూడా రక్షణను ఇచ్చేవై ఉండాలి.

**సిఫారసు చేయని అద్దాలు:** కంటి చూపు బాగుండాలన్నా, కంటి సమస్యల తొలి సంకేతాలను గుర్తించాలన్నా క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలి. అయితే, చాలామంది వీటి గురించి అంతగా పట్టించుకోరు. తమ చూపు బాగానే ఉందనుకుని కంటి అనారోగ్య లక్షణాలను నిర్లక్ష్యం చేస్తారు.

మరో విషయం డాక్టర్లు సూచించిన కళ్లద్దాలు వాడకపోతే సమస్య ముదిరిపోతుంది. కాబట్టి, కంటి ఆరోగ్యం కాపాడుకోవడానికి నలభై లోపువాళ్లయితే రెండేండ్లకోసారి, నలభై దాటితే ఏడాదికోసారి పరీక్షలు చేయించుకోవడం తప్పనిసరి.

# వృద్ధుల ఫిర్యాదులపై విచారణలు!

## ఆర్డీవో కు ఫిర్యాదు చేసిన వివిధ గ్రామస్తులు



తెలంగాణ పత్రిక జగిత్యాల మార్చి 22: తమను నిరాదరిస్తున్న కుమారులపై వయోవృద్ధుల సంరక్షణ చట్టం కింద చర్యలు తీసుకోవాలని జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ కు వివిధ గ్రామాల వృద్ధులు ఫిర్యాదులు చేశారు. ఈ మేరకు ఆర్డీవో అదేశాల మేరకు శనివారం ఆర్డీవో కార్యాలయంలో ఏ.ఓ.తఫజుల్ హుస్సేన్ విచారణలు నిర్వహించారు. జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామానికి చెందిన గుగ్గిల్ల నర్సవ్వ,జగిత్యాల పట్టణానికి చెందిన కొప్పు భారతి, ధర్మపురి మండలం జైన గ్రామానికి చెందిన దుర్గం బాలమ్మ,సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామానికి చెందిన సిరికొండ బుచ్చవ్వ,మల్యాల మండలం పోతారం గ్రామానికి చెందిన కస్తూరి రాజం, తదితర ,వివిధ గ్రామాల ఫిర్యాదు దారుల కుమారులను, కూతుర్లను,కోడళ్లను,అల్లుళ్ళను మనుమలను,మనుమ రాళ్లను విచారించారు. విచారణలకు ముందుగా వృద్ధులైన తల్లిదండ్రులను పోషించకుండా నిర్లక్ష్యం చేస్తున్న వారి కుమారులకు,కోడళ్లకు,కూతు ర్లకు,అల్లుళ్ళకు 2007 సంరక్షణ చట్టం,నియమావళి 2011 , సెక్షన్ 24 పై సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ కౌన్సిలింగ్ చేశారు.జగిత్యాల మండలం ధర్మారం గ్రామానికి చెందిన దండిగే లక్ష్మీ అనే వృద్ధ తల్లిని,తండ్రి బాలమల్లు ను పోషించకుండా కొడుతూ,చంపుతనని బెదిరింపులకి గురిచేస్తున్న వారి పెద్ద కొడుకు పై జగిత్యాల రూరల్ పోలీసు స్టేషన్లో సెక్షన్ 24 ప్రకారము ఎఫ్.ఐ.ఆర్.నెంబర్.340/2024 తేదీ.29-7-2024 ద్వారా క్రిమినల్ కేసు నమోదు అయిందని,అలాగే కోరుట్ల డివిజన్ లో ఒక కుమారునికి 6 మాసాల జైలు శిక్షతో పాటు జరిమాన అక్కడి ఆర్డీవో విధించిన విషయాన్ని వివరిస్తూ కౌన్సి లింగ్ నిర్వహించారు. విచారణకు హాజరు కాని వారిపై చట్టపర చర్యలు ఉంటాయని ఏ.ఓ.తఫజుల్ హుస్సేన్ హెచ్చరించారు. .ఈ విచారణలో సీనియర్ సిటిజెన్స్ కమిటీ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఎఫ్.ఆర్.ఓ.కొండయ్య ,వృద్ధుల సంరక్షణ విభాగం సహాయకురాలు పద్మజ ,తదితరులున్నారు.

# కొలోస్ట్రమ్.. గొప్ప ఫుడ్ సప్లిమెంట్!



కొలోస్ట్రమ్ పేరు మనకు అంతగా పరిచయం లేకపోవచ్చు. కానీ, ఆవు ముర్రుపాలు లేదా జున్నుపాలనే ఇంగ్లిష్‌లో కొలోస్ట్రమ్ అంటారు. దూడకు జన్మనిచ్చిన తర్వాత ఆవు పొదుగు నుంచి కొన్ని రోజులపాటు విడుదలయ్యే ముర్రుపాలను 'ద్రవరూప బంగారం' (లిక్విడ్ గోల్డ్)గా భావిస్తారు. ప్రొటీన్లు, విటమిన్లు, మినరల్స్, యాంటిబాడీస్ పుష్కలంగా ఉండే ఆవు ముర్రుపాలు మన శరీర కణాల మరమ్మతు, గాయాలు మాన్పడం, రోగ నిరోధక వ్యవస్థ, పొట్ట ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తాయని వివిధ అధ్యయనాల్లో వెల్లడైంది. ఇంతటి ప్రాధాన్యం ఉన్న ముర్రుపాలను భారతదేశంలో వేల సంవత్సరాల కిందటే ఆయుర్వేద వైద్యంలో ఉపయోగించారు. వీటిపై శాస్త్రీయ అధ్యయనం 1799లో క్రిస్టఫ్ విల్‌హెల్మ్ హూఫ్‌లాండ్ నిర్వహించాడు. మన ఆరోగ్యానికి అండగా నిలిచే ఆవు ముర్రుపాలు ఇప్పుడు పొడి, ట్యాబ్లెట్ల రూపంలో సప్లిమెంట్లుగా దొరుకుతున్నాయి. వీటి మేలు గురించి తెలుసుకుందాం.

అథ్లెట్ల ప్రదర్శన మెరుగుపడటానికి, వాళ్లు గాయాల నుంచి త్వరగా కోలుకోవడానికి కొలోస్ట్రమ్ సాయపడుతుంది. కొలోస్ట్రమ్‌లో ఇమ్యునోగ్లోబ్యులిన్‌లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి మన రోగ నిరోధక వ్యవస్థకు గొప్పశక్తినిస్తాయి. దీంతో మనం ఇన్ఫెక్షన్ల బారినపడే ముప్పు తగ్గుతుంది. రోజుకు ఒకటి చొప్పున కొలోస్ట్రమ్ సప్లిమెంట్ తీసుకునే 79 శాతం మంది లాలాజలంలో యాంటి బాడీస్ మోతాదు పెరిగినట్టు పరిశోధకులు గుర్తించారు. అలా ఈ సప్లిమెంట్లు మన శ్వాసనాళాన్ని ఇన్ఫెక్షన్ల బారినపడకుండా నివారిస్తాయట. అంతేకాదు.. కొలోస్ట్రమ్‌లో లాక్టోఫెరిన్, లైసోజైమ్ అనే యాంటిమైక్రోబియల్ (సూక్ష్మజీవి నిరోధక) ప్రొటీన్లు ఉంటాయి. ఇవి ఎన్నో ఇతర ఇన్ఫెక్షన్ల నుంచి మనకు రక్షణను ఇస్తాయి.

# కోలీవుడ్‌లో మహిళల రక్షణకు ఓ కమిషన్!

మలయాళ చిత్రపరిశ్రమలో నటీమణులపై వేధింపులకు సంబంధించి జస్టిస్ హేమ కమిటీ ఇచ్చిన నివేదిక దేశ్యాప్తంగా అలజడి రేగింది. దీంతో తమిళ చిత్ర పరిశ్రమ ముందస్తు చర్యలు చేపట్టింది. కోలీవుడ్‌లో మహిళల రక్షణకు ఓ కమిషన్ ఏర్పాటు చేసింది సౌత్ ఇండియన్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ నడిగర్ సంఘం. ఈ కమిటీకి నటి రోహిణిని అధ్యక్షురాలిగా నియమించింది. నడిగర్ సంఘం 68వ జనరల్ కౌన్సిల్ సమావేశం ఆదివారం చెన్నైలోని కామరాజర్ అరంగంలో జరిగింది. ఈ సమావేశంలో యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పలు అంశాలపై చర్చించారు. జనరల్ కౌన్సిల్ సమావేశంలో నడిగర్ సంఘం అధ్యక్షు డు విశాల్, కోశాధికారి నాసర్, కార్తీతోపాటు పలువురు పాల్గొన్నారు. తమిళ చిత్ర పరిశ్రమలో మహిళలపై వేధింపులకు సంబంధించి ఫిర్యాదు అందిన వెంటనే కఠిన చర్యలు తీసుకుంటామని నడిగర్ సంఘం ప్రధాన కార్యదర్శి, నటుడు విశాల్ తెలిపారు. రోహిణి అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేశామన్నారు. రోహిణీతోపాటు మరో నటి సుహాసిని ఈ కమిటీలో కీలకంగా వ్యవహరిస్తారని చెప్పారు. నడిగర్ సంఘంలో సభ్యత్వం లేని వారైనా సరే... ఎలాంటి సమస్య ఎదుర్కొన్నా ఫిర్యాదు చేయొచ్చని అన్నారు. సీనియర్ యాక్టర్, కొత్త నటుడు, దర్శకుడు, నిర్మాత, డిస్ట్రిబ్యూటర్.. ఇలా ఎవరిపై ఫిర్యాదు వచ్చినా... తక్షణమే చర్యలు తీసుకుంటామన్నారు. ఇండస్ట్రీలో మహిళలపై లైంగిక వేధింపుల సమస్యను చాలా సీరియస్‌గా తీసుకు న్నామని అన్నారు నడిగర్ సంఘం ప్రెసిడెంట్, నటుడు నాజర్. అందుకే కమిటీని ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ కమిటీలో న్యాయ వాదులు కూడా ఉ ంటారన్నారు. ఇది తమ తొలి అడుగు అని చెప్పారు నాజర్. ఇండస్ట్రీలో పనిచేసే మహిళలకు ఒక నమ్మకాన్ని కలిగిస్తున్నా మన్నారు. జస్టిస్ హేమ కమిటీ రిపోర్ట్. దేశవ్యాప్తంగా చర్చనీయాం శంగా మారింది. ఈ క్రమంలో తమకు ఎదురైన వేధింపుల గురించి నటీమణులు ధైర్యంగా బయటకు వచ్చి మాట్లాడుతున్నారు. ఈ అంశంపై నటి రోహిణి కీలక వ్యాఖ్యలు చేశారు. లైంగిక వేధింపుల గురించి మీడియా ముందు మాట్లాడొద్దని చెప్పారు.

# హాలీవుడ్ రేంజ్ లో పాస్టర్.. ఎట్టకేలకు అరెస్ట్...!

న్యూఢిల్లీ, : స్వయం ప్రకటిత దేవుళ్లుగా చలామణి అయ్యేవారిని మనం చాలా మందిని చూస్తూనే ఉంటాం. బాబాలు, పాస్టర్ల పేర్లతో తాము దేవుళ్లు పంపిన దూతలు అని.. తామే దేవుళ్లమని.. ప్రజలను నమ్మించి అడ్డంగా దోచుకునే దొంగల లోగుట్టు ఇప్పటికి ఎంతోమందిది బయటపడింది. అమాయక ప్రజలను మోసం చేస్తూ.. వారి నుంచి డబ్బులు దండుకుని.. ఒక సామ్రాజ్యమే ఏర్పాటు చేసుకున్న వారు చాలా మంది ఉన్నారు. భక్తి, దేవుడి ముసుగులో అక్రమ కార్యకలాపాలు సాగిస్తూనే ఉంటారు. డబ్బు, డ్రగ్స్, అమ్మాయిలు, ఆయుధాలు, ఉగ్రవాదులు.. ఇలా చట్టవ్యతిరేక పనుల్లో భారీగా డబ్బులు దండుకుంటూ ఉంటారు. ఇలాగే ఓ పాస్టర్ చేస్తున్న అరాచకాలను తట్టుకోలేని ప్రభుత్వం అతడ్ని అరెస్ట్ చేయాలని ఆదేశించింది. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు 2వారాలపాటు అనేక రకాల ప్రయత్నాలు చేసి ఎట్టకేలకు అరెస్ట్ చేశారు. ఈ సంఘటన ఫిలిప్పీన్స్‌లో చోటు చేసుకుంది.ఫిలిప్పీన్స్‌లోని దావోవ్ నగరంలో తన సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసుకుని అనేక అరాచకాలకు పాల్పడుతున్న పాస్టర్ అపోలో క్విబోలాయ్‌ని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ విశ్వం మొత్తానికి తాను యజమానిని అని.. అంతేకాకుండా దేవుడు ఎంపిక చేసిన బిడ్డను అని ప్రకటించుకున్న అపోలో.. ఏకంగా ఒక సామ్రాజ్యాన్నే ఏర్పాటు చేసుకున్నాడు. ది కింగ్‌డమ్ ఆఫ్ జీసెస్ క్రైస్ట్ పేరుతో 75 ఎకరాల్లో ఒక పెద్ద సామ్రాజ్యాన్ని స్థాపించుకున్నాడు. ఇందులో 75వేల సీట్ల కెపాసిటీ ఉన్న ఒక భారీ స్టేడియంతోపాటు ఓ ప్రార్థనా మందిరం, మరో 40 బిల్డింగ్‌లు ఉన్నాయి.